LGTV

RNI NO. APBIL/2013/50718

LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

# లోకల్ గైడ్

ఎడిటర్: చిలకమర్రి రంరెడ్డి

ద్విభాషా దినపత్రిక

www.localguidenews.com

లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

విలేకరులు కావలెను

సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను. ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి

8977761499/9110308094

ప్రచురణ :, తెలంగాణ | సంపుటి 13, | సంచిక ,252 | పేజీలు -12 | బుధవారం - 07 - అక్టోంబర్ - 2026 | వెల రూ.2/-

## శ్రీశైలం దేవీ శరన్నవరాత్రులకు సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్‌లకు ఆహ్వానం



శ్రీశైలంలో దసరా ఉత్సవాలు

అక్టోబర్ 11 నుంచి 20 వరకు పది రోజుల పాటు వేడుకలు

తొమ్మిది రోజుల పాటు నవదుర్గ రూపాల్లో దర్శనమివ్వనున్న భ్రమరాంబిక

ప్రతిరోజూ చండీయాగం, రుద్రయాగం, ప్రత్యేక వాహన సేవలు

ఢిల్లి : ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీశైలం శ్రీభ్రమరాంబ మల్లికార్జున స్వామి వారి దేవాలయంలో జరగనున్న దేవీ శరన్నవరాత్రి మహోత్సవాలకు హాజరు కావాల్సిందిగా ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్‌లకు దేవస్థానం ఆహ్వానం పలికింది. ఈ మేరకు దేవస్థాన ధర్మకర్తల మండలి సభ్యులు, అధికారులు ఇవాళ ఉండవల్లిలో వారిని కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ నెల అక్టోబర్ 11వ తేదీ నుంచి మిగతా..2లో

## తెలంగాణలో కరవు పరిస్థితులు.. 320 మండలాల్లో తీవ్ర దుర్భిక్షం



తెలంగాణలో 320 మండలాల్లో తీవ్ర కరవు పరిస్థితులు

ఎల్ నినో ప్రభావంతోనే ఈ పరిస్థితి అని ప్రాథమిక అంచనా

సమగ్ర నివేదిక సిద్ధం చేయాలని అధికారులకు సీఎస్ ఆదేశం

కరవుపై అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయనున్న ప్రభుత్వం

హైదరాబాద్: ఎల్ నినో ప్రభావంతో తెలంగాణలో కరవు తీవ్రత ఆందోళనకరంగా మారింది. ప్రాథమిక అంచనాల ప్రకారం, రాష్ట్రంలోని 18 జిల్లాల్లో గల 320 మండలాల్లో తీవ్ర దుర్భిక్ష పరిస్థితులు నెలకొన్నట్లు అధికారులు మంగళవారం వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల్లో మొత్తం 621 మరలాలు ఉండగా, అందులో సగానికి పైగా మండలాలు కరవు కోరల్లో చిక్కుకున్నట్లు స్పష్టమవుతోంది. మిగతా..2లో

## డిపెండెంట్‌లకు ఆర్డర్లు అందజేయాలి



- సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారానికి కీలక నిర్ణయాలు
- సింగరేణి ప్రాంత ప్రజాప్రతినిధులతో డిప్యూటీ సీఎం భట్టి సమావేశం

హైదరాబాద్,అక్టోబర్ 6 : సింగరేణి బొగ్గు గని కార్మికులు, వారి కుటుంబాలు ఎదుర్కొంటున్న సుదీర్ఘకాల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కీలక నిర్ణయాలు తీసుకున్నారు. సింగరేణి ప్రాంత మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, గడ్డం వివేక్ వెంకట స్వామి, ఎమ్మెల్యేలు ప్రేమ్ సాగర్ రావు, డాక్టర్ మట్టా రాగమయి, కోరం కనకయ్య, మాలోతు రాందాస్ నాయక్, పాయం వెంకటేశ్వర్లు, కూనంనేని సాంబశివరావు, గండ్ర సత్యనారాయణ రావు, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, గడ్డం వినోద్ వెంకటస్వామి, రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ జనక్ ప్రసాద్ సంస్థ ఉన్నతాధికారులతో ఉప ముఖ్యమంత్రి ప్రజాభవన్‌లో

# మాజీ మావోయిస్టులను తమ పార్టీలోకి ఆహ్వానించిన కవిత

- ప్రజాసేవ చేసేందుకు మాజీ మావోలు తమ పార్టీలో చేరాలన్న కవిత
- వేములవాడ ఆలయంలో మేత, నీరు లేక గోవులు మరణిస్తున్నాయని ఆవేదన
- కాంగ్రెస్ ప్రభుత్వం దిశానిర్దేశం కోల్పోయిందని వ్యాఖ్య




తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఈరోజు వేములవాడలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, జనజీవన స్రవంతిలో కలిసిన మాజీ మావోయిస్టులు ప్రజాసేవ చేసేందుకు తమ పార్టీలో చేరాలని ఆహ్వానించారు. వారి రాకతో తమ పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. పర్యటనలో భాగంగా, వేములవాడ రాజన్న ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి పనులను కవిత పరిశీలించారు. ఆలయ పునర్నిర్మాణంలో కాంక్రీట్ వాడటాన్ని ఆమె తీవ్రంగా వ్యతిరేకించారు. ఆగమశాస్త్రం ప్రకారం కృష్ణశిలలతో నిర్మిస్తేనే ఆలయం వందల ఏళ్లపాటు నిలుస్తుందని, చారిత్రక వారసత్వాన్ని కాపాడాలని డిమాండ్ చేశారు. భక్తులు సమర్పించిన గోవులు సరైన మేత, మిగతా..2లో

## బతుకమ్మపై కిషన్ రెడ్డి పిలుపు.. మహిళలకు బిగ్ మెసేజ్.!



- ప్రకృతిని పూజిస్తూ అందరూ కలిసికట్టుగా ఆడుకునే ఈ పండుగ మన పూర్వీకుల సంస్కృతికి, మహిళా శక్తికి నిలువెత్తు ప్రతీక అని కొనియాడారు.
- తెలంగాణ కోడలు నిర్మలా సీతారామన్ కేంద్ర ఆర్థిక మంత్రిగా దేశ రక్షణ, ఆర్థిక వ్యవస్థలను నడిపించడం మనందరికీ గర్వకారణమని చెప్పారు.

హైదరాబాద్‌లోని అంబర్‌పేటలో నిర్వహించిన మహిళా సదస్సులో కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ నెల 17వ తేదీ శనివారం సాయంత్రం 5 గంటలకు అంబర్‌పేట ప్రాంత ప్రజలంతా కులమతాలకు అతీతంగా బతుకమ్మ పండుగను ఘనంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ప్రకృతిని పూజిస్తూ అందరూ కలిసికట్టుగా ఆడుకునే మిగతా..2లో

## ప్రకృతితో ప్రజలకు మంచి ఆరోగ్యం - రూ.13 కోట్లతో 6 నగరవనాలు అభివృద్ధి



- 6 నూతన నగరవనాలను మంగళగిరి క్యాంపు కార్యాలయం నుంచి డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వర్చువల్‌గా ప్రారంభించారు.
- ప్రజలు ప్రకృతికి దగ్గరైతే ఆరోగ్యం కూడా దగ్గరవుతుందని ఆయన తెలిపారు.
- రాష్ట్రంలో 6 నూతన నగర వనాలు ప్రారంభించిన డిప్యూటీ సీఎం పవన్

అమరావతి : ప్రకృతి మనకు ఇచ్చిన అటవి సంపదను కాపాడుకునేలా, రాష్ట్రంలో బాధ్యతాయుతమైన ఎకో టూరిజంను అభివృద్ధి చేస్తున్నట్లు ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు చేసిన 6 నూతన నగరవనాలను మంగళగిరి క్యాంపు కార్యాలయం నుంచి

# 100 కోట్ల ప్రయాణాలతో 'స్త్రీ శక్తి' చారిత్రాత్మక ఘనత..

- స్త్రీశక్తి పథకం కింద 100 కోట్లకు పైగా ఉచిత ప్రయాణాలు పూర్తి
- రోజుకు సగటున 24 లక్షల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం
- ఈ పథకం ద్వారా మహిళలకు రూ.3,550 కోట్ల ఆదా జరిగిందన్న సీఎం
- మహిళలతో పాటు ఆర్టీసీ సిబ్బందికి ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందనలు



అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో మహిళల కోసం ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న 'స్త్రీశక్తి' పథకం చారిత్రాత్మక మైలురాయిని చేరుకుంది. ఈ పథకం కింద రాష్ట్రవ్యాప్తంగా మహిళలు 100 కోట్లకు పైగా ఉచిత బస్సు ప్రయాణాలు పూర్తి చేసుకున్నారు. ఈ ఘనత పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని ఆడబిడ్డల ఆదరణ, మాతృమూర్తుల ఆమోదంతోనే ఈ విజయం సాధ్యమైందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, "గత ఏడాది ఆగస్టు 15న ప్రారంభమైన స్త్రీశక్తి పథకం, 100 కోట్లకు పైగా ఉచిత ప్రయాణాలను పూర్తి చేసుకోవడం మిగతా..2లో

## స్థానిక సంస్థల్లో 34 శాతం బీసీ కోటా.. సుప్రీంకోర్టులో గెలుస్తాం: రామ్మోహన్ నాయుడు

- ఢిల్లీలో న్యాయ నిపుణులతో చర్చలు జరిపిన టీడీపీ నేతలు
- బీసీలంటే వైసీపీకి ఎందుకంత వ్యతిరేకత అని రామ్మోహన్ నాయుడు ప్రశ్న
- బీసీలకు రిజర్వేషన్లను అడ్డుకునే ప్రయత్నం చేస్తోందని మండిపాటు



అమరావతి :ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికల్లో వెనుకబడిన తరగతులకు (బీసీ) 34 శాతం రిజర్వేషన్లు సాధించేందుకు సుప్రీంకోర్టులోనూ పూర్తి అవకాశం ఉందని కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ధీమా వ్యక్తం చేశారు. ఈ లక్ష్యంతోనే ఏపీ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించిందని తెలిపారు. ఢిల్లీలో ఈరోజు న్యాయనిపుణులతో అచ్చెన్నాయుడు, అనగాని సత్య ప్రసాద్, పార్థసారథి, రామ్మోహన్ నాయుడు చర్చలు జరిపారు. అనంతరం మీడియాతో రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ వైసీపీపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. బీసీలంటే వైసీపీకి ఎందుకంత వ్యతిరేకత అని ప్రశ్నించారు. వారికి రిజర్వేషన్లు దక్కకుండా అడ్డుకునే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. 34 శాతం కోటాను పునరుద్ధరిస్తే బీసీలకు సుమారు 16,800 పదవులు దక్కుతాయని... ఇది రాజకీయ అంశం కాదని, సామాజిక న్యాయానికి సంబంధించిన విషయమని స్పష్టం చేశారు. కొన్ని రాష్ట్రాలు బీసీ రిజర్వేషన్లను తొమ్మిదో షెడ్యూల్‌లో చేర్చే మార్గాలను అన్వేషిస్తున్నాయని, ప్రభుత్వం కూడా సమస్యను

## భారత వాయుసేన నూతన చీఫ్‌గా ఎయిర్ మార్షల్ అశుతోష్ దీక్షిత్



- భారత వైమానికదళం కొత్త అధిపతిగా అశుతోష్ దీక్షిత్
- వైమానికదళంలో 4 దశాబ్దాలుగా అశుతోష్ దీక్షిత్ సేవలు- అక్టోబర్ 31 బాధ్యతలు స్వీకరణ

ఢిల్లి : భారత వాయుసేనకు తదుపరి అధిపతిగా ఎయిర్ మార్షల్ ఆశుతోష్ దీక్షిత్ నియమితులయ్యారు. ప్రస్తుతం వైస్ చీఫ్ ఆఫ్ ఎయిర్ స్టాఫ్ గా సేవలందిస్తున్న ఆయన, వాయుసేన 29వ చీఫ్‌గా బాధ్యతలు చేపట్టనున్నారు.

## మోదీ, షా, సీఈసీ ప్రజాస్వామ్యాన్ని హైజాక్ చేశారు వారు చేసింది దేశద్రోహమే

- మోదీ, షా, భగవత్, సీఈసీపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శలు
- వీరు ప్రజాస్వామ్యాన్ని నాశనం చేశారని మండిపాటు
- లోక్‌సభ, రాజ్యసభ ఎంపీలతో మాట్లాడటానికి ఈసీకి ఉన్న అభ్యంతరం ఏంటని ప్రశ్నించిన రాహుల్



ఢిల్లి : ప్రధాని మోదీ, అమిత్ షా, ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్, సీఈసీ జ్ఞానేశ్ కుమార్ ప్రజాస్వామ్యాన్ని హైజాక్ చేశారని కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఈ నలుగురూ కలిసి దేశానికి వ్యతిరేకంగా 'ఓటు చోరీ' కుట్రకు పాల్పడ్డారని, ఇది ఖమ్మాటికీ 'దేశద్రోహం' అని స్పష్టం చేశారు. భవిష్యత్తులో వీరిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం తథ్యమని హెచ్చరించారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో ఎన్నికల సంఘం తీరుకు నిరసనగా మంగళవారం ఇండీ కూటమి ఆధ్వర్యంలో మిగతా..2లో

# ప్రభుత్వాధినేతగా 25 ఏళ్లు.. అతి కొద్దిమంది నేతల్లో మోదీ ఒకరు!

- ప్రభుత్వాధినేతగా నిరంతరాయంగా 25 ఏళ్లు పూర్తి చేసుకున్న మోదీ
- సిక్కిం మాజీ సీఎం పవన్ చామ్లింగ్ రికార్డును అధిగమించిన ప్రధాని
- ఒడిశాలో నవీన్ పట్నాయక్, బెంగాల్‌లో జ్యోతిబసు పేరిట సుదీర్ఘ పాలన రికార్డులు
- ప్రపంచంలో లీ క్వాన్ యూ, హున్ సేన్ వంటి నేతల సరసన చేరిన మోదీ
- ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యంలో ఈ ఘనత సాధించడం విశేషం



ఢల్లి : ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రాజకీయ ప్రస్థానంలో ఒక అరుదైన మైలురాయిని చేరుకున్నారు. గుజరాత్ ముఖ్యమంత్రిగా 2001 అక్టోబర్ 7న బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి నేటి వరకు, ప్రధానమంత్రిగా కొనసాగుతూ.. ప్రభుత్వ అధినేతగా నిరంతరాయంగా 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్నారు. పాతికేళ్లు లేదా అంతకంటే ఎక్కువ కాలం నిరంతరాయంగా అధికారంలో కొనసాగిన అతికొద్ది మంది మిగతా..2లో

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ఎడిటర్: చిలకమర్రి రంగారెడ్డి ద్విభాషా దినపత్రిక
www.localguidenews.com



## 100 కోట్ల ప్రయాణాలతో 'స్త్రీ శక్తి' చారిత్రాత్మక ఘనత.. చంద్రబాబు హర్షం

ఎంతో గర్వకారణం. రోజుకు సగటున 24 లక్షల మంది మహిళలు ఈ సదుపాయాన్ని వినియోగించుకుంటున్నారంటే ఈ పథకం వారి జీవితాల్లో ఎంతగా భాగమైపోయిందో అర్థమవుతోంది" అని తెలిపారు. చదువుకునే విద్యార్థినులు, ఉద్యోగాలకు వెళ్లే మహిళలు, రోజువారీ ఉపాధి కోసం ప్రయాణించే వారికి ఉచిత బస్సు ప్రయాణం ఎంతో శక్తినిచ్చిందని చంద్రబాబు పేర్కొన్నారు. ప్రయాణ ఖర్చుల భారాన్ని తగ్గించి, తమ అవసరాల కోసం స్వేచ్ఛగా ప్రయాణించే భరోసాను ఈ పథకం అందిస్తోందన్నారు. ఇప్పటివరకు ఈ పథకం ద్వారా మహిళలు రూ.3,550 కోట్ల మేర ఆదా చేసుకున్నారని, ఇలా ఆదా అయిన ప్రతి రూపాయి వారి పిల్లల చదువుకు, కుటుంబ అవసరాలకు ఉపయోగపడాలన్నదే తమ ప్రభుత్వ ఆకాంక్ష అని ముఖ్యమంత్రి వివరించారు. ఈ చారిత్రాత్మక విజయాన్ని సాధ్యం చేసినందుకు రాష్ట్రంలోని మహిళలందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా, పథకం విజయవంతం కావడంలో అహర్నిశలు కృషి చేసిన ఆర్టీసీ యాజమాన్యానికి, సిబ్బందికి చంద్రబాబు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. 2024 ఎన్నికల వేళ కూటమి ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల్లో స్త్రీ శక్తి పథకం ముఖ్యమైనది. ఈ పథకాన్ని 2025 ఆగస్టు 15 నుంచి అమల్లోకి తెచ్చారు.

## స్థానిక సంస్థల్లో 34 శాతం బీసీ కోటా. సుప్రీంకోర్టులో గెలుస్తాం: రామ్మోహన్ నాయుడు

జఠిలం చేయకుండా పరిష్కారం కోసం చూస్తోందని వివరించారు. మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ, గత వైసీపీ ప్రభుత్వం చట్టాన్ని సవరించకుండానే రిజర్వేషన్లను 34 శాతం నుంచి 24 శాతానికి ఎందుకు తగ్గించిందని నిలదీశారు. దీనివల్ల వేలాది మంది బీసీ నేతలు పదవులు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. 1987లో టీడీపీనే బీసీలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పించిందని, ఆ తర్వాత చంద్రబాబు హయాంలో దాన్ని 34 శాతానికి పెంచారని గుర్తుచేశారు.

## మాజీ మావోయిస్టులను తమ పార్టీలోకి ఆహ్వానించిన కవిత

నీరు లేక మరణిస్తున్నాయని, వాటికి కనీసం హిందూ సంప్రదాయం ప్రకారం అంత్యక్రియలు కూడా జరపడం లేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. "అడవిని వదిలేసి వచ్చిన మాజీ మావోయిస్టులు ప్రజా జీవితంలోకి రండి.. మా పార్టీ మీకు మంచి ప్లాట్‌ఫామ్" అని కవిత పిలుపునిచ్చారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు అనుసంధానంగా సిరిసిల్ల-వేములవాడ ప్రాంతంలో సాగునీటి పనులు చేపట్టాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం దిశానిర్దేశం కోల్పోయిందని, అందుకే ప్రజలు తమలాంటి కొత్త పార్టీల వైపు చూస్తున్నారని విమర్శించారు. అంతకుముందు, ఆమె శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## శ్రీశైలం దేవీ శరన్నవరాత్రులకు సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్‌లకు ఆహ్వానం

20వ తేదీ వరకు పది రోజుల పాటు ఈ ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ వర్గాలు తెలిపాయి. ఉత్సవాల సందర్భంగా శ్రీ భ్రమరాంబికా దేవి అమ్మవారు తొమ్మిది రోజుల పాటు నవదుర్గ అలంకారాల్లో భక్తులకు దర్శనమిస్తారు. అంతేకాకుండా, ప్రతిరోజూ నవావరణ పూజలు, చండీయాగం, రుద్రయాగం, కుంకుమార్చనలు, చతుర్వేద పారాయణలు, సువాసిని-కుమారీ పూజలు వంటి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారు. ప్రతిరోజూ రాత్రి వేళల్లో స్వామి అమ్మవార్లకు వివిధ వాహనాలపై గ్రామోత్సవం కన్నుల పండువగా జరుపుతారు.

## తెలంగాణలో కరవు పరిస్థితులు.. 320 మండలాల్లో తీవ్ర దుర్భిక్షం

ఈ నేపథ్యంలో, రాష్ట్రంలో నెలకొన్న కరవు పరిస్థితులపై తక్షణమే సమగ్ర నివేదిక సిద్ధం చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) సంజయ్ జజూ అధికారులను ఆదేశించారు. డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో రాష్ట్ర విపత్తు నిర్వహణ శాఖపై ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రణాళిక, రెవెన్యూ, భూగర్భ జల, వ్యవసాయం, పంచాయతీ రాజ్ వంటి వివిధ శాఖల నుంచి పూర్తి సమాచారాన్ని సేకరించి, నిబంధనల ప్రకారం కరవు మండలాలను గుర్తించాలని సూచించారు. నైరుతి రుతుపవనాల (జూన్-సెప్టెంబర్) వర్షపాతంతో పాటు 12 ప్రామాణికాంశాలను పరిగణనలోకి తీసుకుని అక్టోబర్ చివరి నాటికి నివేదికను పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఎల్ నినో ప్రభావంపై రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని నిర్ణయించినందున, దీనికి అవసరమైన సమగ్ర సమాచారంతో మరో నివేదికను సిద్ధం చేయాలని సీఎస్ ఆదేశించారు. కరవు పరిస్థితులపై అధ్యయనం చేసేందుకు ప్రభుత్వం ఇప్పటికే కేబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. త్వరలో మంత్రుల బృందం ఢిల్లీకి వెళ్లి కేంద్ర మంత్రులను కలిసి, ప్రభావిత మండలాలను కరవు ప్రాంతాలుగా ప్రకటించి, రాష్ట్రానికి తగిన ఆర్థిక సాయం అందించాలని కోరనుంది. ఈ ఏడాది నైరుతి రుతుపవనాల కాలంలో తెలంగాణలో 17 శాతం వర్షపాతం లోటు నమోదైంది. గతంలో సుమారు 235 మండలాల్లో కరవు పరిస్థితులు ఉండవచ్చని అంచనా వేయగా, తాజా అంచనాల్లో ప్రకారం ఆ సంఖ్య 320కి పెరిగింది.

## డిపెండెంట్‌లకు ఆర్డర్లు అందజేయాలి

సింగరేణి వ్యాప్తంగా కార్మికుల సమస్యలను, ప్రాంతీయ అభివృద్ధికి సంబంధించిన పలు విజ్ఞప్తులను ప్రజాప్రతినిధులు ఉప ముఖ్యమంత్రి



దృష్టికి తీసుకురాగా ఆయన వాటన్నింటినీ సానుకూలంగా విని తక్షణ చర్యలకు ఆదేశాలు జారీ చేశారు. పెండింగ్‌లో ఉన్న సుమారు 250 నుండి 300 వరకు ఉన్న డిపెండెంట్ ఆర్డర్లను, ఇతర లీగల్ ప్రాసెస్‌లను రాబోయే 15 రోజుల్లో పూర్తి చేసి అభ్యర్థులకు అందజేయాలని ఆదేశించారు. డిపెండెంట్ ఉద్యోగుల పేర్ల మార్పులకు సంబంధించి సుమారు 136 మంది(గరిష్ఠంగా 170 మంది) సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయని, అధికారులు మానవీయ కోణంలో ఆలోచించి ఇందుకు ఏర్పాటు చేసిన సింగరేణి ఆఫీసర్స్ కమిటీ సిఫారసుల ఆధారంగా తగిన నిర్ణయం తీసుకోవాలని సూచించారు. మెడికల్ ఇన్వాలిడేషన్ కోసం కార్మికులు కొత్తగూడెం వరకు రావాల్సిన అవసరం లేకుండా సింగరేణి పరిధిలోని అన్ని ఏరియా హాస్పిటల్స్‌లో ప్రతి నెలా ఒక నిర్ణీత బోర్డు మీటింగ్ నిర్వహించాలన్నారు. అక్కడే వీలైనంతమందికి పరీక్షలు నిర్వహించి మెడికల్ ఇన్వాలిడేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. కరోనా సమయంలో లేదా ఇతర స్థానిక కారణాల వల్ల విధులకు హాజరుకాక ఉద్యోగాల నుండి తొలగింపునకు గురైన కార్మికుల విషయంలో వన్ టైం ఆప్షన్ కింద తిరిగి విధుల్లోకి తీసుకోవాలని ఆదేశించారు. విధులు నిర్వర్తించకుండా సమ్మెకు పిలుపునిచ్చిన లేదా సమ్మెలో పాల్గొన్న అధికారులపై, దానికి నాయకత్వం వహించిన వారిపై 'నాన్ మెయింటెనెన్స్ ఆఫ్ డ్యూటీస' కింద ఒక చిన్న హెచ్చరిక జారీ చేయాలని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సింగరేణికి కేటాయించిన భూముల్లో 5774 ఎకరాలు తిరిగి రెవెన్యూ శాఖకు సింగరేణి సంస్థ అప్పగించగా అందులో 4,500 ఎకరాల్లో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి పేదలకు పట్టాలు పంపిణీ చేశారని, మిగతా 1250 ఎకరాల్లో జీవో 76 ప్రకారం అర్హులకు ఇళ్ల స్థలాల పట్టాలు ఇచ్చే కార్యక్రమాన్ని వేగవంతం చేయాలన్నారు. సింగరేణి అధికారులు, జిల్లా కలెక్టర్‌తో కూడిన కమిటీ ఆక్రమణలో ఉన్న నివాసితుల ప్రాథమిక జాబితాను సిద్ధం చేసి స్థానిక శాసనసభ్యులతో సంప్రదింపులు జరిపి వారి అభిప్రాయాలు పరిగణనలోకి తీసుకొని అర్హులైన లబ్ధిదారుల సమగ్ర జాబితాను తయారు చేసి ఈ ప్రక్రియ మొత్తాన్ని నెల రోజుల లోపు పూర్తి చేయాలని ఆదేశించారు. సింగరేణి భూముల్లో మైనింగ్ చేయని ప్రదేశాలను గుర్తించి ఉద్యోగులు, కార్మికుల ఇండ్ల నిర్మాణం కోసం లేఅవుట్ చేసి నెహ్రూ హౌజింగ్ కాలనీ తీసుకురావడానికి కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని కూడా భట్టి ఆదేశించారు. సింగరేణి సంస్థ ఏరియా హాస్పిటల్స్‌ను కార్పొరేట్ హాస్పిటల్స్‌గా తీర్చిదిద్దాలన్నారు. అవసరమైతే వైద్యులకు వేతనాలు, పరిహారం పెంచి నిపుణులైన డాక్టర్లను నియమించాలని, అత్యవసర వైద్యం కోసం కార్డియాక్, క్యాథ్‌లాబ్ సేవలను అందుబాటులోకి తేవాలని సూచించారు. బొగ్గు గనులు, ఓవర్ బర్డెన్ డంప్‌ల దుమ్ము వల్ల ప్రాంతీయ ప్రజలలో క్యాన్సర్ ముప్పు పెరుగుతోందని పలు అధ్యయనాలు తెలుపుతున్నందున సింగరేణి పరిధిలోని పాత జిల్లాల్లో ప్రతి గ్రామంలో ఉచితంగా క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించాలని నిర్ణయించారు. సింగరేణి పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, హాస్టళ్లు, ప్రభుత్వ హాస్పిటల్స్, ప్రభుత్వ భవనాలపై సోలార్ ప్యానెళ్లను ఏర్పాటు చేసి సోలరైజ్ చేయాలని సూచించారు. ఖరీదైన వ్యాపార, పట్టణ భూములను కమర్షియల్ వినియోగానికి, ఊరి బయట ఉన్న ఉపయోగపడని భూములు, ఓవర్ బర్డెన్ గుట్టలను సోలార్ ప్లాంట్లకు ఉపయోగించాలని స్పష్టం చేశారు. సింగరేణి పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఆర్వో వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేయాలన్నారు. భూపాలపల్లి నియోజకవర్గంలో అగ్రికల్చర్ రీసెర్చ్ స్టేషన్ (వ్యవసాయ పరిశోధనా కేంద్రం) ఏర్పాటుకు సింగరేణి సంస్థ నుంచి స్థలం కేటాయించాలని, ఆ స్థలానికి బదులుగా రెవెన్యూ భూములలో ఉపయోగపడని గుట్టల భూమికి సంబంధించి నివేదికను సమర్పించాలని సూచించారు. సింగరేణి కార్మికులకు ఆరు నెలలకొకసారి ఖచ్చితంగా సెఫ్టీ కిట్స్ పంపిణీ చేయాలన్నారు. రామగుండంలో సింగరేణి ఆధ-ర్యంలో థర్మల్ కేంద్రం ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. సింగరేణి సంస్థలోని ఉద్యోగులకు చెల్లిస్తున్నట్టుగానే కార్మికులందరికీ సంస్థ నుంచే ప్రభుత్వానికి ఆదాయ పన్ను చెల్లించాలని ఆదేశించారు. సత్తుపల్లి భూపాలపల్లి ఎమ్మెల్యేలు చేసిన విజ్ఞప్తి మేరకు వారి నియోజకవర్గాల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనాల నిర్మాణానికి సీఎస్ఆర్ నిధులు కేటాయించాలన్నారు. శిథిలమైన డి టైప్ క్వార్టర్స్‌ను తొలగించి వాటి స్థానంలో కార్మికుల జీవన ప్రమాణాలు పెంచే విధంగా అన్ని వసతులతో నూతన క్వార్టర్స్ నిర్మించి నెహ్రూ పేరిట సింగరేణి కాలనీలు ఏర్పాటు చేయాలన్నారు. సింగరేణివ్యాప్తంగా అన్ని కాలనీలను ఆధునీకీకరించాలని, అత్యాధునిక డ్రైనేజి వ్యవస్థ, విద్యుదీకరణ, మెరుగైన పారిశుధ్య నిర్వహణ, మంచినీటి సదుపాయం కల్పించాలని, సింగరేణివ్యాప్తంగా మురుగు శుద్ధి కేంద్రాల నిర్వహణ చేపట్టాలని డిప్యూటీ సీఎం భట్టి సూచించారు.

## ప్రభుత్వాధినేతగా 25 ఏళ్లు.. అతి కొద్దిమంది నేతల్లో మోదీ ఒకరు!

మొదటి పేజి తరువాయి



ప్రపంచ నేతల జాబితాలో ఆయన స్థానం సంపాదించారు. భారతదేశంలో, ఎన్నికైన ప్రభుత్వానికి అధిపతిగా సుదీర్ఘకాలం పనిచేసిన రికార్డును మోదీ ఇప్పటికే అధిగమించారు. గతంలో ఈ రికార్డు సిక్కిం మాజీ ముఖ్యమంత్రి పవన్ కుమార్ చామ్లింగ్ పేరిట ఉండేది. సిక్కిం డెమోక్రటిక్ ఫ్రంట్ నేత అయిన చామ్లింగ్ డిసెంబర్ 1994 నుంచి మే 2019 వరకు మొత్తం 24 సంవత్సరాల 165 రోజుల పాటు సీఎంగా పనిచేశారు. దేశంలో సుదీర్ఘకాలం ముఖ్యమంత్రులుగా పనిచేసిన వారిలో ఒడిశాకు చెందిన నవీన్ పట్నాయక్, పశ్చిమ బెంగాల్‌కు చెందిన జ్యోతిబసు కూడా ఉన్నారు. బిజూ జనతాదళ్ నాయకుడు నవీన్ పట్నాయక్ మార్చి 2000 నుంచి జూన్ 2024 వరకు 24 సంవత్సరాల 99 రోజుల పాటు సీఎంగా సేవలందించారు. ఆయన తన స్వచ్ఛమైన ఇమేజ్, విపత్తు నిర్వహణ సామర్థ్యం, మహిళా సాధికారత కార్యక్రమాలతో ప్రజల్లో మంచి పేరు తెచ్చుకున్నారు. ఇక, సీపీఎం నేత జ్యోతిబసు జూన్ 1977 నుంచి నవంబర్ 2000 వరకు 23 సంవత్సరాల 137 రోజుల పాటు పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రిగా పనిచేశారు. ఆయన హయాంలో అమలు చేసిన భూ సంస్కరణలు, గ్రామీణాభివృద్ధికి ప్రాధాన్యం ఇచ్చారు. అంతర్జాతీయంగా చూస్తే, సింగపూర్ తొలి ప్రధాని లీ క్వాన్ యూ 1959 నుంచి 1990 వరకు ఏకంగా 31 ఏళ్లు నిరంతరాయంగా అధికారంలో ఉన్నారు. ప్రజాస్వామ్య దేశాల్లో సుదీర్ఘ పాలనకు ఆయనను ఒక ఆధునిక కొలమానంగా పరిగణిస్తారు. ఆయన నాయకత్వంలో సింగపూర్ పేదరికం నుంచి ప్రపంచంలోని అత్యంత సంపన్న దేశాల్లో ఒకటిగా ఎదిగింది. కంబోడియాలో హున్ సేన్ 1985 నుంచి 2023 వరకు ప్రధానిగా పనిచేసి, ఆధునిక ప్రపంచంలో ఎక్కువ కాలం పనిచేసిన నేతల్లో ఒకరిగా నిలిచారు. మలేషియాలో మహతీర్ మొహమ్మద్ రెండు పర్యాయాల్లో కలిపి 24 ఏళ్లకు పైగా ప్రధానిగా పనిచేశారు. ప్రపంచంలోనే అతిపెద్ద, అత్యంత పోటీతత్వ ప్రజాస్వామ్యంలో వరుస ఎన్నికల విజయాలతో ఈ 25 ఏళ్ల మైలురాయిని చేరుకోవడం మోదీ విషయంలో ఒక ప్రత్యేకతగా నిలుస్తోంది. "వికసిత భారత్" లక్ష్యంతో ఆయన ప్రస్థానం ఇంకా కొనసాగుతోంది. ప్రపంచవ్యాప్తంగా దశాబ్దాల పాటు అధికారంలో ఉన్న అనేక మంది నేతలు వివాదాస్పద పాలకులుగా ముద్రపడగా, ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికవుతూ మోదీ ఈ ఘనత సాధించడం

## బతుకమ్మపై కిషన్ రెడ్డి పిలుపు.. మహిళలకు బిగ్ మెసేజ్.!

మొదటి పేజి తరువాయి

ఈ పండుగ మన పూర్వీకుల సంస్కృతికి, మహిళా శక్తికి నిలువెత్తు ప్రతీక అని కొనియాడారు. నిజాం దారుణ పాలనకు, రజాకార్ల అణచివేతకు వ్యతిరేకంగా చాకలి ఐలమ్మ లాంటి వీరవనితలు బతుకమ్మను సాక్షిగా చేసుకునే పోరాటాలు చేశారని చారిత్రక అంశాలను గుర్తుచేశారు. నిజాం ప్రైవేట్ సైన్యం తెలంగాణ ఆడబిడ్డలపై చేసిన దౌర్జన్యాల రోజులను వివరిస్తూ, మన సంస్కృతే మన బలంగా నిలిచిందని పేర్కొన్నారు.

### అన్ని రంగాల్లోనూ ముందంజలో భారత నారీమణులు

నేటి భారతదేశంలో మహిళలు అన్ని రంగాల్లోనూ అద్భుతమైన ప్రతిభను కనబరుస్తూ దేశ కీర్తిని నలుదిశలా చాటుతున్నారని కిషన్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. సాధారణ గిరిజన కుటుంబం నుంచి వచ్చిన ద్రౌపది ముర్ము దేశ అత్యున్నత రాష్ట్రపతి పదవిని అలంకరించడం, తెలంగాణ కోడలు నిర్మలా సీతారామన్ కేంద్ర ఆర్థిక మంత్రిగా దేశ రక్షణ, ఆర్థిక వ్యవస్థలను నడిపించడం మనందరికీ గర్వకారణమని చెప్పారు. విమానాలు, అంతరిక్ష నౌకలు, యుద్ధ విమానాలు నడపడంతో పాటు సరిహద్దుల్లో సైనిక బలగాల్లోనూ, బహుళజాతి కంపెనీల సారథ్యంలోనూ మహిళలే ముందంజలో ఉన్నారన్నారు. ఇటీవల జరిగిన ఆసియా క్రీడల్లో భారత్ సాధించిన మెజారిటీ పతకాలు మన ఆడబిడ్డలే సాధించి త్రివర్ణ పతాకాన్ని రెపరెపలాడించారని అభినందించారు.

### మహిళా సంఘాలకు కేంద్ర ప్రోత్సాహం.. డ్రగ్స్ రహిత తెలంగాణకై పిలుపు

హైదరాబాద్ ఐటీ రంగాభివృద్ధిలోనూ మన ఆడబిడ్డలు కీలక పాత్ర పోషిస్తున్నారని, స్వయం సహాయక మహిళా సంఘాలకు (పొదుపు సంఘాలు) ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం రూ.20 లక్షల వరకు బ్యాంక్ రుణాలను అందిస్తూ స్వయం ఉపాధిని ప్రోత్సహిస్తోందని కిషన్ రెడ్డి వివరించారు. తల్లిదండ్రులు తమ పిల్లలను బాగా చదివించి, ఉన్నత లక్ష్యాలను సాధించేలా ప్రోత్సహించాలని సూచించారు. ఇదే సమయంలో రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్ మహమ్మారి విస్తరిస్తుండటంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. పంజాబ్ తరహా పరిస్థితులు తెలంగాణకు రాకుండా ఉండాలంటే తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనపై ప్రత్యేక నిఘా



పెట్టాలని కోరారు. 2029 నాటికి భారతదేశాన్ని 'నషా ముక్త భారత్'గా మార్చాలనే ప్రధాని మోదీ సంకల్పంలో భాగంగా, నవంబర్ నెలలో హైదరాబాద్‌లో రాజకీయాలకు అతీతంగా భారీ పాదయాత్ర చేపట్టనున్నట్లు మంత్రి వెల్లడించారు. ఈ మాదకద్రవ్యాల వ్యతిరేక పాదయాత్రలో తెలంగాణ ఆడబిడ్డలందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కిషన్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

## మోదీ, షా, సీఈసీ ప్రజాస్వామ్యాన్ని హైజాక్ చేశారు- వారు చేసింది దేశద్రోహమే

మొదటి పేజి తరువాయి

విపక్ష ఎంపీలు కదం తొక్కారు. పార్లమెంట్ భవనం నుంచి ఎన్నికల సంఘం ప్రధాన కార్యాలయం వరకు భారీ ప్రదర్శన చేపట్టారు. సీఈసీ జ్ఞానేశ్ కుమార్ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ దాదాపు 300 మంది ర్యాలీగా వెళ్లారు. అయితే ఆకాశ్ వాణి భవన్, నీతి ఆయోగ్ కార్యాలయాల సమీపంలో భద్రతా సిబ్బంది రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీతో పాటు ఇతర ఎంపీలను అడ్డుకోవడంతో అక్కడ తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. దీంతో ఆకాశ్ వాణి భవన్ కాంప్లెక్స్ లోపల బైఠాయించిన విపక్ష నేతలు అక్కడి నుంచే తమ నిరసన తెలిపారు. నరేంద్ర మోదీ, అమిత్ షా, మోహన్ భాగవత్, సీఈసీ జ్ఞానేశ్ కుమార్ దేశంలో ప్రజాస్వామ్యాన్ని నాశనం చేశారు. ఈ విషయం దేశంమొత్తానికి తెలుసు. కానీ మేం రాజ్యాంగాన్ని కాపాడాలని ప్రయత్నిస్తున్నాం. కొద్దిసేపటి క్రితం దాదాపు 300 మంది లోక్‌సభ, రాజ్యసభ ఎంపీలతో సీఈసీ జ్ఞానేశ్ కుమార్, ఇతర కమిషనర్లను కలవడానికి నిర్వచన్ సదన్(ఎన్నికల ప్రధాన కార్యాలయం) వైపు వెళ్లాం. అయితే, ఈసీ కార్యాలయానికి కేవలం 50 గజాల దూరంలో పోలీసులు మమ్మల్ని అడ్డుకున్నారు. నాకు అర్థం కాని విషయం ఏంటంటే, కోట్లాది మంది ప్రజలు ఓట్లేసి గెలిపించిన లోక్‌సభ, రాజ్యసభ ఎంపీలతో మాట్లాడటానికి ఈసీకి ఉన్న అభ్యంతరం ఏంటి? ఎన్నికల కమిషనర్లు మమ్మల్ని ఎందుకు కలవడం లేదు? పోలీసులు మమ్మల్ని ఎందుకు అడ్డుకుంటున్నారు? ప్రజల



గొంతుకగా వచ్చిన ఎంపీలను కలవడానికే సీఈసీ నిరాకరిస్తే దేశంలో ప్రజాస్వామ్య పరిస్థితి ఏంటి?"- రాహుల్ గాంధీ, కాంగ్రెస్ అగ్రనేత

### సీఈసీ రాజీనామా చేయాల్సిందే!

భారీ భద్రత నడుమ ప్రతిపక్ష ఎంపీలను ముందుకు వెళ్లకుండా అడ్డుకున్నారని సీపీఐ ఎంపీ పి సందోశ్ కుమార్ పేర్కొన్నారు. సీఆర్‌పీఎఫ్ , ఆర్ ఏఎఫ్ , ఇతర బలగాలతో భద్రతా సిబ్బందిని భారీగా మోహరించి సీఈసీ ప్రధాన కార్యాలయం వైపు వెళ్లకుండా నిలువరించారని చెప్పారు. మరోవైపు, విపక్షాల పాదయాత్రను అడ్డుకున్న తర్వాత, సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్, తృణమూల్ కాంగ్రెస్ ఎంపీలు అభిషేక్ బెనర్జీ, డెరెక్ ఓ బ్రియన్‌తో సహా పలువురు ప్రతిపక్ష నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అయితే అరెస్టులు తమ సమస్యకు పరిష్కారం కాదని, సీఈసీ రాజీనామా చేయాల్సిందేనని విపక్ష నేతలు స్పష్టం చేశారు. అంతవరకు తమ ఉద్యమం ఆగదని స్పష్టం చేశారు. కాగా, ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(ఎస్ఐఆర్) ప్రక్రియ సమయంలో ఇద్దరు ఎన్నికల కమిషనర్లు, సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషి 14 సార్లు అభ్యంతరాలు లేవనెత్తారని వార్త కథనాలు వెలువడడంతో రాజకీయంగా తీవ్ర దుమారం తలెత్తింది. దీంతో ప్రతిపక్షాలు తీవ్ర స్థాయిలో ప్రభుత్వంపై విరుచుకుపడ్డాయి. అలాగే, ఎస్ ఐఆర్ ప్రక్రియలో భాగంగా కొత్త ఓటర్ల నమోదు కోసం ఉపయోగించే ఫారం- 6లో చేసిన మార్పుపై కూడా ప్రతిపక్ష నాయకులు ప్రశ్నలు లేవనెత్తారు. మరోవైపు, కాక్రోచ్ జనతా పార్టీ(సీజేపీ) కూడా ఈ అంశంపై అభ్యంతరం వ్యక్తం చేసింది. సీఈసీ రాజీనామా చేసి, క్రిమినల్ చర్యలను ఎదుర్కోవాలని పేర్కొంది.

### పోలీసుల అదుపులో రాహుల్

ఢిల్లీ ఆకాశవాణి భవన్ వద్ద కొనసాగుతున్న విపక్షాల నిరసన తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. ఈ నేపథ్యంలో రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఆయనతో పాటు కేసీ వేణుగోపాల్, పవన్ ఖేరా, అమరీందర్‌సింగ్‌తో పాటు ఇండీ కూటమి నేతలు, కార్యకర్తలను కూడా అదుపులోకి తీసుకున్నారు.

## ప్రకృతితో ప్రజలకు మంచి ఆరోగ్యం - రూ.13 కోట్లతో 6 నగరవనాలు అభివృద్ధి

మొదటి పేజి తరువాయి

ఆయన వర్చువల్ గా ప్రారంభించారు. ఇప్పటివరకు 25 నగర వనాలు రాష్ట్రంలో ఏర్పాటు చేశామన్నారు. ప్రజలకు ప్రకృతిని మరింత చేరువ చేసి, మంచి ఆరోగ్యాన్ని అందించడంలో నగర వనాలు ఉపకరిస్తాయన్నారు. గిరిజనులకు ఉపాధి: ఎకో టూరిజం ద్వారా గిరిజనులకు ఉపాధి అవకాశాలు కల్పించేలా ప్రభుత్వం పని చేస్తోందని పవన్ అన్నారు. నల్లమల నుంచి మారేడుమిల్లి వరకు, బాపట్ల తీర ప్రాంతం నుంచి కోటప్పకొండ వరకు అన్ని ప్రాంతాలను పర్యాటకంగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. వెలిగోడు జంగిల్ సఫారీ, మారేడుమిల్లి ట్రెక్కింగ్, ఆరోమా కెనోపీ వాక్ వంటి కార్యక్రమాలను ప్రోత్సహిస్తున్నట్లు చెప్పారు. అదేవిధంగా గిరిజనుల జీవన విధానంలో మార్పులు వస్తాయనే సత్సంకల్పంతో పని చేస్తున్నట్లు చెప్పారు. "ప్రకృతి మనకు ఇచ్చిన అటవీ సంపదను కాపాడుకోవాలి. రాష్ట్రంలో 25 నగర వనాలు ఇప్పటి వరకూ ఏర్పాటు చేశాం. ప్రజలకు ప్రకృతిని మరింత చేరువ చేసి మంచి ఆరోగ్యాన్ని అందిస్తాం. 6 నగర వనాలను రూ.13 కోట్లతో అభివృద్ధి చేశాం" - పవన్ కల్యాణ్, డిప్యూటీ సీఎం ప్రజలను ప్రకృతికి మరింత చేరువ చేయడంతోపాటు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించడంలో నగరవనాలు కీలకంగా నిలుస్తాయని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. నగరవనాల్లో వాకింగ్, సైక్లింగ్ ట్రాక్‌లు, పిల్లల ఆట స్థలాలు, జిమ్ పరికరాలు వంటి సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు ప్రకృతికి దగ్గరయితే ఆరోగ్యం కూడా దగ్గరవుతుందన్నారు. వెలిగోడు జంగిల్ సఫారీ, మారేడుమిల్లి ట్రెక్కింగ్, ఆరోమా కనోపీ వాక్ గురించి వివరించారు. దీనివల్ల గిరిజనుల జీవన విధానంలో మంచి మార్పులు వస్తాయనే సత్సంకల్పంతో పని చేస్తున్నట్లు చెప్పారు. ప్రకృతితో అనుసంధానం ద్వారా ప్రజలకు అనుభూతి, గిరిజన యువతకు ఉపాధి c- -ఎకో టూరిజం ప్రాజెక్టులతో కొత్త అనుభూతి c- -నగర వనాల్లో స్వచ్ఛమైన, ఆహ్లాదకర వాతావరణం c- -అన్ని ప్రాంతాలను కలిపేలా పర్యాటక అభివృద్ధి c- -నగర వన యోజన పథకంలో భాగంగా రాష్ట్రంలోని 6 నగరవనాలను వర్చువల్ గా ప్రారంభించిన ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ ఏఘుఝుఅఖుశ్రీఝుఅ గారు రాష్ట్ర ప్రజలను ప్రకృతిలో మమేకం చేసి, వారికి మరిచిపోని మధురానుభూతులను ఇవ్వడంతోపాటు, గిరిజనులకు ఎకో టూరిజం జీవనోపాధులు మెరుగుపర్చడం ప్రభుత్వం ముందున్న లక్ష్యమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు చెప్పారు. నల్లమల నుంచి మారేడుమిల్లి వరకు, బాపట్ల తీర ప్రాంత అందాల నుంచి కోటప్పకొండ ఆధ్యాత్మిక ప్రయాణం వరకు రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు పర్యాటక కళను తీసుకొచ్చేలా పని చేస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో నూతనంగా నిర్మితమైన 6 నగరవనాలను ఉప ముఖ్యమంత్రివర్యులు మంగళవారం వర్చువల్ గా ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ "నగర వన యోజన కార్యక్రమంలో భాగంగా ఇప్పటి వరకు రాష్ట్రంలో 19 నగరవనాలుంటే, ఇప్పుడు ప్రారంభించిన ఆరు నగరవనాలతో కలిపి 25 నగరవనాలు రాష్ట్రంలో ఏర్పడతాయి. 305 హెక్టార్లలో, రూ.13 కోట్లతో అభివృద్ధి చేసిన ఈ నగరవనాలు కేవలం మొక్కలు నాటే ప్రాంతాలుగా కాకుండా, ప్రజలను ప్రకృతి ఒడిలోకి తీసుకెళ్లే మార్గంగా ఉంటాయి. నగరవనాల్లో సైక్లింగ్, వాకింగ్ ట్రాక్ లు, పిల్లలు ఆడుకునే ప్రాంతాలు, జిమ్ పరికరాలు వంటివి అందుబాటులో ఉంటాయి. ఆహ్లాదకరమైన వాతావరణంలో, స్వచ్ఛమైన అందాలతో నగరవనాలు ఆరోగ్యం, ఆహ్లాదం, ప్రకృతి అవగాహన కేంద్రాలుగా తీర్చిదిద్దుతున్నాం. బాపట్ల, చీరాల తీర ప్రాంత పర్యాటక వనాలుగా ఉంటే, కోటప్పకొండ ఆధ్యాత్మిక సువాసనలతో విరాజిల్లుతుంది. వినుకొండ, దేవరంపాడు, మాచర్లలో ఏర్పాటు చేసే నగరవనాలు ఆకర్షణీయంగా ఉంటాయి. ప్రకృతికి దగ్గరయితే, ఆరోగ్యం దగ్గరవుతుంది. ప్రకృతి అర్థమైతే, పరిరక్షణ బాధ్యత పెరుగుతుంది. ఇది ప్రకృతి నియమం. సత్సంకల్పంతో ముందడుగు వేస్తున్నాం రాష్ట్రంలో ఎకో టూరిజం పెరగడం వల్ల గిరిజన యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయి. వెలిగోడు జంగిల్ సఫారీతో సరికొత్త అనుభూతులు లభిస్తాయి. మారేడుమిల్లి ట్రెక్కింగ్, ఆరోమా కనోపీ వాక్ ద్వారా తూర్పు కనుమల అటవీ అందాలను, ప్రకృతి పరిమళలను ప్రజలకు చేరువ చేస్తాం. గిరిజన సంస్కృతిని ప్రజలకు తెలియజేసేందుకు ప్రయత్నిస్తాం. దీనివల్ల గిరిజనుల జీవన విధానంలో మంచి మార్పులు వస్తాయని సత్సంకల్పంతో పని చేస్తున్నాం. ప్రకృతిని ప్రేమించాలి.. భావితరాలకు బహుమతిగా ఇవ్వాలనేది మా సంకల్పం. దీనికి కట్టుబడి పనిచేస్తాం. దీనికి ప్రజలు తమవంతుగా సహకరించాలి" అన్నారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ అటవీశాఖ రూపొందించిన వైల్డ్ ఆర్నమెంటల్ ప్లాంట్స్ ఆఫ్ ద నల్లమల ఫారెస్ట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్, ట్రీ టాన్స్ లోకేషన్ మాన్యువల్ పుస్తకాలను ఉప ముఖ్యమంత్రివర్యులు ఆవిష్కరించారు. దీంతో పాటు ఆంధ్రప్రదేశ్ అటవీ అభివృద్ధి కార్పొరేషన్ దేశంతోనే మొదటిసారి "ఈకోలిప్టస్ పల్ప్ ఉడ్ ప్లాంటేషన్" విభాగంలో అనుసరిస్తున్న సుస్థిర నిర్వహణ పద్ధతులకు గుర్తింపుగా సాధించిన ప్రమాణ్ సర్టిఫికేట్ ను డిప్యూటీ సీఎం గారి చేతుల మీదుగా అటవీశాఖ అధికారులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ మంత్రి శ్రీ గొట్టిపాటి రవికుమార్, ఏపీ గ్రీన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ ఛైర్మన్ శ్రీ కొణిదల నాగేంద్రబాబు, వినుకొండ ఎమ్మెల్యే శ్రీ జీవీ ఆంజనేయులు, రంపచోడవరం ఎమ్మెల్యే శ్రీమతి మిరియాల శిరీష, చీరాల ఎమ్మెల్యే శ్రీ మద్దులూరి మాలకొండయ్య, అటవీ, పర్యావరణ శాఖ చీఫ్ సెక్రటరీ శ్రీ కాంతిలాల్ దండే, ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్, హెడ్ ఆఫ్ ఫారెస్ట్ ఫోర్స్ డాక్టర్ చలపతిరావు, అడిషనల్ పీసీసీఎఫ్ శ్రీ రాహుల్ పాండే, చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్, సీఈవో ఏపీ గ్రీన్ శ్రీ బీఎన్ఎన్ మూర్తి, అటవీశాఖ సలహాదారు శ్రీ మల్లికార్జునరావు, ఎకో టూరిజం ఈడీ శ్రీమతి నందిని సలారియా, అటవీశాఖ ఐటీ సలహాదారుల శ్రీ పి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. (1/2) పుస్తకాలు ఆవిష్కరణ: అటవీశాఖ రూపొందించిన 'వైల్డ్ ఆర్నమెంటల్ ప్లాంట్స్ ఆఫ్ ద నల్లమల ఫారెస్ట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్', 'ట్రీ ట్రాన్స్‌లోకేషన్ మాన్యువల్' పుస్తకాలను పవన్ ఆవిష్కరించారు.

## భారత వాయుసేన నూతన చీఫ్‌గా ఎయిర్ మార్షల్ అశుతోష్ దీక్షిత్

మొదటి పేజి తరువాయి

అక్టోబర్ 31 ప్రస్తుత ఎయిర్ చీఫ్ మార్షల్ అమర్ ప్రీత్ సింగ్ పదవీ విరమణ చేయనున్నారు. అదే రోజున నూతన ఎయిర్ చీఫ్ గా అశుతోష్ దీక్షిత్ బాధ్యతలు చేపట్టనున్నారు. దాదాపు 40 ఏళ్ల సేవ ఎయిర్ మార్షల్ అశుతోష్ దీక్షిత్ వాయుసేనలో దాదాపు నాలుగు దశాబ్దాల అనుభవం కలిగిన సీనియర్ ఫైటర్ పైలట్. 1966 డిసెంబర్ 9న జన్మించిన దీక్షిత్ 1986 డిసెంబర్ 6న భారత వాయుసేన ఫైటర్ స్ట్రీమ్‌లో చేరారు. అప్పటి నుంచి వివిధ కీలక హోదాల్లో సేవలందించిన ఆయనకు ఆపరేషనల్, శిక్షణ, విధాన రూపకల్పన, విమాన పరీక్షలు, వ్యూహాత్మక ప్రణాళిక వంటి విభాగాల్లో విస్తృత అనుభవం ఉంది. ఆయన ప్రయాణంలో ఫైటర్ పైలట్‌గా మాత్రమే కాకుండా ప్రయోగాత్మక టెస్ట్ పైలట్, ఫ్లయింగ్ ఇన్‌స్ట్రక్టర్‌గా కూడా కీలక బాధ్యతలు నిర్వర్తించారు. ఎయిర్ మార్షల్ దీక్షిత్ కు 3,500 గంటలకు పైగా విమాన ప్రయాణ చేశారు. అలాగే భారత వాయుసేనలోని పలు కీలక యుద్ధ, శిక్షణ విమానాలను నడిపిన అనుభవం కూడా ఉంది. మిరాజ్-2000, వివిధ మిగ్ సిరీస్ విమానాలు, కిరణ్, జాగ్వార్, ఐఎల్-78, హాక్‌తో పాటు స్వదేశీ తేజస్‌లోనూ ఆయన ప్రయాణించారు. ప్రయోగాత్మక టెస్ట్ పైలట్‌గా పనిచేసిన అనుభవం, భవిష్యత్ విమాన సాంకేతికత, యుద్ధ సామర్థ్యాలపై ఆయనకు ప్రత్యేక అవగాహనను కల్పించింది.

### కీలక ఆపరేషన్లలో అనుభవం

అశుతోష్ దీక్షిత్ కెరీర్ లో పలు ముఖ్యమైన సైనిక ఆపరేషన్లలో కూడా పాల్గొన్నారు. కార్గిల్ యుద్ధ సమయంలో చేపట్టిన ఆపరేషన్ సఫేద్ సాగర్, దేశంలోని అంతర్గత భద్రతకు సంబంధించిన ఆపరేషన్ రక్షక్, ఇటీవల నిర్వహించిన ఆపరేషన్ సిందూర్ లో కూడా కీలక పాత్ర పోషించారు. ఫైటర్ స్క్వాడ్రన్‌కు నాయకత్వం వహించడంతో పాటు పశ్చిమ రంగంలోని కీలక ఫైటర్ ఎయిర్‌బేస్‌కు కమాండర్‌గా వ్యవహరించారు. దక్షిణ ప్రాంతంలోని ఫైటర్ ట్రైనింగ్ బేస్‌కు కూడా నాయకత్వం వహించారు.

### పలు కీలక హోదాల్లో సేవలు

వైస్ చీఫ్ ఆఫ్ ఎయిర్ స్టాఫ్‌గా బాధ్యతలు చేపట్టకముందు

RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చిలకమర్రి రెంరెడ్డి



# దళిత మహిళపై మాజీ సర్పంచ్ కొప్పోలు అమర్నాథ్ గౌడ్ దాడి.. వెంటనే అరెస్ట్ చేసి రిమాండ్ చేయాలి .

దళిత యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు పుల్లెంల సందీప్.



**నల్లగొండ ఉమ్మడి జిల్లా బ్యూరో లోకల్ గైడ్ :** గ్రామపంచాయతీ ఆవరణంలో జరిగిన నిండు గ్రామసభలో దారుణ ఘటన చోటుచేసుకుంది. మాజీ సర్పంచ్ కొప్పోలు అమర్నాథ్ గౌడ్ అదే గ్రామానికి చెందిన దళిత మహిళ గనిపల్లి మాధవిపై అసభ్య పదజాలంతో దూషిస్తూ, నిండు సభలో చేయి చేసుకున్నాడు. గ్రామ అభివృద్ధి కోసం జరగాల్సిన గ్రామసభలో ఇలా దాడికి పాల్పడటంపై గ్రామస్తులు మండిపడుతున్నారు. ఘటన అనంతరం అమర్నాథ్ గౌడ్ పరారీలో ఉన్నట్లు తెలుస్తోంది. ఈ ఘటనపై అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు పుల్లెంల సందీప్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. "రాజ్యాంగం అమలులో ఉన్నా దళిత మహిళపై ఇలాంటి దాడులు జరగడం సిగ్గుచేటు. ఇది ఎస్సీ / ఎస్టి అట్రాసిటీ చట్టం కింద శిక్షార్హమైన నేరం. పరారీలో ఉన్న కొప్పోలు అమర్నాథ్ గౌడ్ ను ఎక్కడున్నా పట్టుకొచ్చి తక్షణమే రిమాండ్ చేయాలి. బాధితురాలికి న్యాయం చేయాలి. లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళన చేపడతాం" అని డిమాండ్ చేశారు.

# నిబద్ధత గల ఉపాధ్యాయులను ప్రోత్సహించడమే 'లీడ్ బెస్ట్ టీచర్ అవార్డ్స్' లక్ష్యం



**నర్సంపేట, అక్టోబర్ 06(లోకల్ గైడ్):** ఒక మంచి ఉపాధ్యాయుడు తరగతి గదిలో వంద మంది డాక్టర్లను, ఇంజనీర్లను, కలెక్టర్లను తయారు చేయగలడని, అలాంటి నిబద్ధత గల ఉపాధ్యాయులను గుర్తించి గౌరవించడమే లీడ్ ఫౌండేషన్ ప్రధాన లక్ష్యమని వ్యవస్థాపకులు కాసుల రవికుమార్, శోభారాణిలు తెలిపారు. నర్సంపేటలో సోమవారం లీడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 'లీడ్ బెస్ట్ టీచర్ అవార్డ్స్-2026' ప్రదానోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. సీనియర్ ఉపాధ్యాయులు సత్యనారాయణ, నర్సయ్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి కేవలం పాఠ్యాంశాల బోధనకే పరిమితం కాదని, విద్యార్థుల్లో విలువలు, ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, సామాజిక బాధ్యతలను పెంపొందించి జీవితాలకు దిశానిర్దేశం చేయడమే ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు. కాసుల రవికుమార్ మాట్లాడుతూ తరగతి గదిలో ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటూ, తక్కువ వనరులతో విద్యార్థుల కోసం శ్రమిస్తున్న ఉపాధ్యాయులను సమాజం గౌరవించాలన్నారు. ఈ అవార్డులు ఉపాధ్యాయుల్లో స్ఫూర్తిని నింపి, ఇతరులకు ఆదర్శంగా నిలుస్తాయని ఆకాంక్షించారు. అవార్డు గ్రహీతలు: సత్యనారాయణ, నర్సయ్య, రాజేంద్ర ప్రసాద్, స్రవంతి, నర్సింహాచారి, సుదర్శనం, సుధాకర్, స్వాతి, ప్రతిభ, సమత, స్వప్న, కిరణ్, స్వామి, శంకర్ బాబు. కార్యక్రమంలో లీడ్ సభ్యులు శ్రీరామ్ కిరణ్, శ్రీధర్, రాజ్ కుమార్, అవార్డు గ్రహీతల కుటుంబ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# తూము వివాదం - చెరువు కట్టపై ఉద్రిక్తత

మాదన్నపేట, నాగుర్లపల్లి గ్రామస్తుల అడ్డగింపు - పంట పొలాలకు నీటి తరలింపునకు వ్యతిరేకంగా ఆందోళన



**నర్సంపేట అక్టోబర్ 07( లోకల్ గైడ్) :** చెరువులోని నీటిని పంట పొలాలకు తరలించేందుకు తూము తీసేందుకు వచ్చిన రైతులను మాదన్నపేట, నాగులపల్లి గ్రామస్తులు అడ్డుకోవడంతో చెరువు కట్టపై ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. అసలు ఏం జరిగింది మంగళవారం ఉదయం కొంతమంది రైతులు చెరువులోని నీటిని తమ పంట పొలాలకు తరలించేందుకు తూము తీసేందుకు చెరువు వద్దకు వచ్చారు. విషయం తెలుసుకున్న మాదన్నపేట, నాగులపల్లి గ్రామస్తులు వెంటనే పెద్ద సంఖ్యలో చెరువు కట్టపైకి చేరుకున్నారు. చెరువులో ప్రస్తుతం నాలుగు అడుగుల నీరు మాత్రమే ఉంది. ఈ నీరే రెండు గ్రామాల ప్రజలకు తాగునీటికి ఆధారం. పంటలకు తరలిస్తే మేము తాగునీటికి ఇబ్బంది పడతాం" అని గ్రామస్తులు రైతులకు నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. నీటిని తరలించవద్దని కోరినా రైతులు వినకపోవడంతో ఇరువర్గాల మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. గ్రామస్తుల ఆందోళన:తాగునీటి సమస్య తలెత్తుతుందనే ఆందోళనతో మహిళలు, యువకులు సహా గ్రామస్తులు చెరువు కట్టపైనే బైఠాయించి నీటి తరలింపును అడ్డుకున్నారు. తమకు తాగునీరే ముఖ్యమని, పంటలకు నీటిని ఇచ్చేది లేదని స్పష్టం చేశారు. ఈ వివాదంపై సమాచారం అందుకున్న అధికారులు స్పందించి, ఇరువర్గాలతో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు. తాగునీటికి ఇబ్బంది లేకుండా చూడాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

# హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి.

అక్టోబర్ 26న చలో హైదరాబాద్ ధర్నా. :

ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంగూరి రాములు




**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్. :** కోట్లు సంఘటిత అసంఘటిత రంగాలలో పనిచేస్తున్న హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కోరుతూ అక్టోబర్ 26న జరుగు చలో హైదరాబాద్ జయప్రదం చేయాలని తెలంగాణ ఆల్ హమాలీ వర్కర్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంగూరి రాములు పిలుపునిచ్చారు.మంగళవారం నల్లగొండ బస్ డిపోలో పనిచేస్తున్న ఆర్టీసీ పోర్టర్స్ హమాలీలను కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో హమాలీలకు భవన నిర్మాణ కార్మికుల తరహాలో సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని, ఇండ్లు లేని హమాలీలందరికీ నిర్మించి అమాలి కాలనీలు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు కావస్తున్న ఎలాంటి కార్యాచరణ చేయకపోవడం సరికాదని ఉన్నారు తక్షణమే హమాలీలకు పిఎఫ్ ఈఎస్ఐ ప్రమాద బీమా సౌకర్యం కల్పిస్తూ 50 సంవత్సరాల నుండి మౌలీలకు నెలకు 9000 పెన్షన్ తో సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు అందుకోసం అక్టోబర్ 26న ఇందిరాపార్క్ దగ్గర మహా ధర్నా నిర్వహిస్తున్నామని ఈ ధర్నాకు హమాలీలు పెద్ద ఎత్తున కదిలి రావాలని పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు దండెంపల్లి సత్తయ్య, ఆర్టీసీ పోర్టర్స్ హమాలి యూనియన్ అధ్యక్షులు కట్టా శంకరయ్య సభ్యులు యాదయ్య గురుమూర్తి శివమూర్తి హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం విద్యారంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తుంది.

విద్యార్థుల భవిష్యత్తు కోసం అనేక కార్యక్రమాలు అమలు చేస్తుంది.

ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం.



**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్ :** తెలంగాణ సామాజిక-ఆర్థిక పరిస్థితులు, రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం, విద్యారంగంపై చర్చించేందుకు హైదరాబాద్‌లోని నిజాం కాలేజీలో "వన్-డే సింపోజియం ఆన్ తెలంగాణ సోషియో-ఎకనామిక్ అనాలిసిస్" సదస్సు నిర్వహించారు.ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని నిజాం కాలేజీ ఎకనామిక్స్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో నిజాం కాలేజీ ఆడిటోరియంలో జరిగిన ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా నిజాం కాలేజీ యాజమాన్యం, ఎకనామిక్స్ విభాగం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే వేముల వీరేశం కి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన సదస్సును ఉద్దేశించి ప్రారంభ..ఉపన్యాసం చేశారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం అనంతరం రాష్ట్రానికి మిగులు బడ్జెట్‌తో కూడిన ఆర్థిక పరిస్థితులు అందుబాటులోకి వచ్చినప్పటికీ, నాటి ప్రభుత్వం వాటిని సద్వినియోగం చేయలేకపోయిందని ఎమ్మెల్యే గారు పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ ప్రజలకు ఫలాలు అందించే దిశగా చర్యలు చేపడుతోందని తెలిపారు.ప్రస్తుత ప్రభుత్వం విద్యారంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందని, విద్యార్థుల భవిష్యత్తు కోసం అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందని వివరించారు.తెలంగాణ సామాజిక-ఆర్థిక పరిస్థితులపై విద్యార్థులు అధ్యయనం చేయడం, వాస్తవ పరిస్థితులను విశ్లేషించడం అభినందనీయమని అన్నారు. సమాజం, ఆర్థిక వ్యవస్థ, విద్య, అభివృద్ధి వంటి అంశాలపై విద్యార్థులు లోతైన అవగాహన పెంపొందించుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. తెలంగాణ అభివృద్ధి ప్రస్థానాన్ని శాస్త్రీయంగా విశ్లేషించే ఇటువంటి సదస్సులు విద్యార్థుల్లో పరిశోధనా దృక్పథాన్ని పెంపొందించేందుకు దోహదపడతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నిజాం కాలేజీ ప్రిన్సిపాల్ గారు , ఎకనామిక్స్ డిపార్ట్మెంట్ హెడ్, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జీడిమెట్ల డిపో కార్మికులకు అండగా జేఏసీ

సభలో జేఏసీ గౌరవ అధ్యక్షుడు జాలిగం రాకేష్ మాట్లాడుతూ. కార్మికుల సమస్యల పరిష్కారానికి జేఏసీ అండగా ఉంటుందని అన్నారు




**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 6 (లోకల్ గైడ్ (ప్రతినిధి) :** అక్టోబర్ 9న జరగనున్న ఎన్నికల నేపథ్యంలో జీడిమెట్ల ఆర్టీసీ డిపోలో నిర్వహించిన సన్నాహక సభలో జేఏసీ గౌరవ అధ్యక్షుడు జాలిగం రాకేష్ మాట్లాడారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి జేఏసీ అండగా ఉంటుందని, ప్రభుత్వంలో విలీనం చేయాలన్న కార్మికుల దీర్ఘకాలిక డిమాండ్ సాధనకు జేఏసీ నాయకులతో కలిసి కృషి చేస్తామని తెలిపారు. కార్మికులకు ఎలాంటి సమస్య ఎదురైనా అధికారులతో మాట్లాడి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో జోనల్ ప్రెసిడెంట్ రాపోల్ గోవర్ధన్, జీడిమెట్ల డిపో జేఏసీ చైర్మన్ రాజేందర్ రెడ్డి, ఈయూ అధ్యక్ష కార్యదర్శులు పాషా, దయానియాల్, టీఎంయూ అధ్యక్ష కార్యదర్శులు జ్ఞానేశ్వర్, కోలరాజు, ఎన్ఎంయూ అధ్యక్ష కార్యదర్శులు సైదులు, ఎల్ఎస్ రావుతో పాటు డిపో కార్మికులు పాల్గొన్నారు.

## ఏడు సన్న ధాన్యం రకాల గుర్తింపు, ధృవీకరణకు ప్రత్యేక చర్యలు...

# జిల్లా వ్యవసాయ అధికారి ధనసరి పుల్లయ్య

**ఖమ్మం, అక్టోబర్ -6: లోకల్ గైడ్ :** వానాకాలం 2026-27 ధాన్యం కొనుగోలు సీజన్ అక్టోబర్ 2026 నుండి ప్రారంభం కానున్న నేపథ్యంలో, రాష్ట్ర ప్రభుత్వం ఏడు గుర్తింపు పొందిన సన్న ధాన్యం రకాలను ప్రోత్సహిస్తూ, ఆయా రకాలను సాగు చేసిన రైతులకు క్వింటాలుకు రూ. 500 బోనస్ అందించనున్నట్లు జిల్లా వ్యవసాయ శాఖాధికారి ధనసరి పుల్లయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతులకు ప్రభుత్వం ప్రకటించిన బోనస్ సక్రమంగా అందేలా ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద గుర్తింపు పొందిన సన్న ధాన్యం రకాల గుర్తింపు, ధృవీకరణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు. కొనుగోలు సమయంలో ధాన్యం రకాన్ని సక్రమంగా గుర్తించి, అర్హులైన రైతులకు మాత్రమే బోనస్ ప్రయోజనం అందేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఈ మేరకు జిల్లాలోని ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద ధాన్యం రకాలను గుర్తించడంలో నైపుణ్యం కలిగిన కనీసం ఒక సిబ్బందిని నియమించేందుకు చర్యలు చేపట్టాలని వ్యవసాయ శాఖ ఆదేశించిందని, నియమితులయ్యే సిబ్బందికి వ్యవసాయంలో బి.ఎస్సీ లేదా డిప్లొమా విద్యార్హతతో ఉండేలా చూడనున్నామన్నారు. ఈ ప్రక్రియలో భాగంగా ఈ విధుల్లో పాల్గొనే అర్హత కలిగిన సిబ్బందికి ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం పారితోషికం అందిస్తామన్నారు. అర్హత కలిగిన వ్యక్తులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని సంబంధిత మండల వ్యవసాయ అధికారి లేదా వ్యవసాయ విస్తరణ అధికారి లను సంప్రదించవచ్చన్నారు. నియమిత సిబ్బంది ధాన్యం కొనుగోలు సంస్థలకు సహకరిస్తూ, ప్రభుత్వం గుర్తించిన సన్న ధాన్యం రకాల గుర్తింపు, ధృవీకరణ ప్రక్రియలో భాగస్వాములవుతారని జిల్లా వ్యవసాయ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు..

# మధిరనియోజకవర్గంలో మొదలైన సస్పెన్షన్ ల పర్వం

నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే అధికారులపై వేటు పడాల్సిందే...

మధిర ఆర్డబ్ల్యూఎస్ డీఈ శ్రీనివాసరావు సస్పెండ్ చేసిన జిల్లా కలెక్టర్ దివాకర్

**మధిర, అక్టోబర్,6: లోకల్ గైడ్ :** మధిర ఆర్డబ్ల్యూఎస్ డీ శ్రీనివాసరావును సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ దివాకర ఉత్తర్వులు జారీ చేశారు. ఎర్రుపాలెంలో ఎన్టీఆర్ కాలనీ ప్రజలకి అనేక రోజులుగా తాగునీరు అందించకపోవడంతో ఆ ప్రాంత ప్రజలు ఆదివారం ఎర్రుపాలెం మండలానికి వచ్చిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకి ఫిర్యాదు చేశారు. దీనికి స్పందించిన ఆయన వెంటనే అధికారులు పిలిచి విచారణ చేయించారు. అనంతరం కలెక్టర్ సంబంధిత డిఈ ని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

# పతకాలు సాధించిన కేరళ మోడల్ హై స్కూల్ విద్యార్థులు

నేషనల్ ఇంటర్ డిస్ట్రిక్ట్ జూనియర్,సబ్ జూనియర్ అథ్లెటిక్స్ మీట్

అభినందిన ప్రిన్సిపాల్ సీజ్జు ఎస్ నాయర్




**పెద్దపల్లి జిల్లా అక్టోబర్ 06 (లోకల్ గైడ్) :** సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఆదివారం నేషనల్ ఇంటర్ డిస్ట్రిక్ట్ జూనియర్,సబ్ జూనియర్ అథ్లెటిక్స్ ఎంపిక పోటీలు నిర్వహించారు అందులో కేరళ మోడల్ హై స్కూల్ విద్యార్థులు అండర్ -16 బాలబాలికల విభాగంలో వి. అశ్వద్ బంగారు,రజతం పతకాలు, ఎ వైశాలి బంగారు,రెండు రజతాలు,కాంస్యం , పి. అభిరామ్ రజతం, ఎ.గాయత్రి రజతం, రిషివర్ధన్ కాంస్యం, అండర్ -14 విభాగంలో ట్రైథలాన్ - ఎ లో కె. శ్రీచరన్ బంగారు, వి.అవంతిక కాంస్య పతకం,ట్రైథలాన్- సి లో జి.చరిత బంగారు పతకం, అండర్ -12 విభాగంలో ఆదిల్ కృష్ణ ఎస్ నాయర్ బంగారు పతకం, వి. నిహాస్ గౌడ్ రెండు బంగారు పతకాలు,అండర్ -10 విభాగంలో యు. హార్దిక్ బంగారు మరియు రజతం, ఏం. వేదాన్షీ కాంస్య పతకాలు సాధించారు. సబ్ జూనియర్ లో గెలిచినవారు ఈ నెల 11 న ఆసిఫాబాదు లో తెలంగాణ రాష్ట్ర స్థాయిలో , అండర్ 14,16 గెలిచినవారు నవంబర్ 13,14,15 ,16 హైదరాబాదు లో జరిగే నేషనల్ ఇంటర్ డ్రిస్టిక్ అథ్లెటిక్స్ మీట్ లో పాల్గొంటారని.పెద్దపల్లి అథ్లెటిక్స్ డిస్ట్రిక్ట్ సెక్రెటరీ కె. గట్టయ్య తెలిపారు.వీరిని కేరళ మోడల్ హై స్కూల్ ప్రిన్సిపాల్ సీజ్జు ఎస్ నాయర్, వైస్ ప్రిన్సిపాల్ స్మిత ఎస్ నాయర్ పిటీలు ఏ. అజయ్, డి. రాజు, ఉపాధ్యాయులు అభినందించారు. ?

# ఉస్మానియా యూనివర్సిటీలో జరిగే మాదిగ విద్యార్థుల జాతీయ ప్రతినిధుల సదస్సును విజయవంతం చేయండి.

నల్లగొండ జిల్లా నుంచి వందలాదిగా తరలివెళ్లిన మాదిగ విద్యార్థులు.



**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ . :** మహాజననేత పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీలో మంగళవారం నిర్వహించనున్న మాదిగ విద్యార్థుల జాతీయ ప్రతినిధుల సదస్సును విజయవంతం చేయాలని మాదిగ ఉద్యోగుల సమాఖ్య జాతీయ ఉపాధ్యక్షులు మల్లెపాక వెంకన్న మాదిగ, ఎం. ఎస్. పి. నల్గొండ జిల్లా అధ్యక్షులు బకరం శ్రీనివాస్ మాదిగ లు జెండా ఊపి చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సదస్సుకు జిల్లా నుండి విద్యార్థులు వందలాదిగా హైదరాబాద్‌కు తరలివెళ్లారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సమాజంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో మరో కీలక పోరాటానికి విద్యార్థులను సిద్ధం చేస్తున్నామని తెలిపారు. విద్య, ఉద్యోగం తదితర అన్ని రంగాల్లో విద్యార్థులకు వారి వాటా, హక్కులు దక్కేలా కార్యాచరణ రూపొందించేందుకు ఈ జాతీయ ప్రతినిధుల సదస్సు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.మాదిగ విద్యార్థుల భవిష్యత్తు, వారి సమస్యలు, విద్యా--ఉద్యోగ అవకాశాలు, సామాజిక న్యాయం వంటి అంశాలపై సదస్సులో విస్తృతంగా చర్చించి భవిష్యత్ కార్యాచరణను రూపొందించనున్నట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థుల భవిష్యత్తును బంగారు భవిష్యత్తుగా తీర్చిదిద్దేందుకు మాదిగ విద్యార్థి సమైక్య--ఎంఆర్పీఎస్ ఉద్యమం శ్రీకారం చుట్టనుందని వారు అన్నారు.విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని జాతీయ ప్రతినిధుల సదస్సును విజయవంతం చేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి తరి ఏడుకొండలు మాదిగ నల్లగొండ, పెద్దవూర మండలాల అధ్యక్షులు దున్న శివ మాదిగ తలపాటి నాగరాజులు బీపంగి సందీప్, చాట్ల శ్రీను, బొజ్జ సందీప్, విస్రం గణేష్, పెండం మహేష్, బకరం భరత్, ఏర్పుల శరత్, చిలుముల విశాక్, బుడిగపాక మహేష్, దండు వెంకటేష్, మారుపాక సైదులు, బకరం వంశీ, దున్నతేజ, కొత్తపల్లి జస్వంత్, రావుల అంజి, బకరం లవకుమార్, ఏర్పుల శరత్ తదితరులు పాల్గొన్నారు.

# నిరంకుశ నిజాం పేరు మార్చండి....

బతకమ్మ చెరువుగా నామకరణం చేయండి...

ఎల్ది మల్లయ్య గౌడ్ పట్టణ బీజేపీ ఇంచార్జ్..



**లోకల్ గైడ్ అక్టోబర్ 6 :** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో మానుకోట పట్టణంలోని నిజాం చెరువు పేరు మార్చి బతకమ్మ చెరువుగా నామకరణం చేయాలని బీజేపీ పట్టణ ఇంచార్జ్ ఎల్ది మల్లయ్య గౌడ్ డిమాండ్ చేశారు.మంగళవారం స్థానిక మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడ పాలకులు నిరంకుశ నిజాం పేరు తీసివేయకుండా ఆడబిడ్డల ఆత్మగౌరవాన్ని కించపరిచేలా వ్యవహరిస్తున్నారని అన్నారు.నాడు బిఆర్ఎస్ ప్రభుత్వం,నేడు రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాజకీయ పబ్బం కోసం ,హైద్రాబాద్ లోని వారు దోచుకున్న సంపాదన కొల్లగొట్ట డానికి నిజాం నవాబ్ జపం చేస్తున్నారని మండిపడ్డారు.మహిళల్ని బలవంతంగా బట్టలూడదీసి బతకమ్మ ఆటలు ఆడించడం,అడ్డు వచ్చిన వారిని రాక్షసంగా చంపడం , మాన ప్రాణాలు దోచుకోవడం,కౄరంగ హింసించడం నిజాంల ఆచారంగా వచ్చిందని అన్నారు.నిజాం ఏర్పాటు చేసిన కాశిం రఝ్వి నాయకత్వంలోని రజాకార్ల వ్యవస్థని ఎదుర్కొని ఎందరో ప్రాణాలు కోల్పోయారన్నారు.అటువంటి నిజాం పేరు వెంటనే తొలగించి బతకమ్మ చెరువుగా నామకరణం చేయాలని తద్వారా మానుకోట మహిళల ఆత్మగౌరవాన్ని కాపాడాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ముల్లంగి ప్రతాప్ రెడ్డి,జిల్లా కార్యదర్శి దార ఇందుభారతి,పట్టణ ఉపాధ్యక్షుడు రవియాదవ్, పట్టణ ప్రధానకార్యదర్శులు రవినాయక్,నరేష్ నాయక్,28వార్డ్ ఇంచార్జ్ చుక్కల నరేష్,దగ్గుల సుజాత,సురేష్,అనిల్ కుమార్,దార మమత,దీపక్ పటేల్,ప్రేమ్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# వికారాబాద్ ఆర్టీసీ బస్టాండ్ లో హెచ్ఐవి అవగాహన కార్యక్రమం




**లోకల్ గైడ్,వికారాబాద్ జిల్లా బ్యూరో ప్రతినిధి :** జాతీయ ఎయిడ్స్ సెంట్రల్ సొసైటీ వారి సౌజన్యంతో తెలంగాణ ప్రభుత్వం ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ అనుమతితో దివ్య దిశా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో హెచ్ఐవి ఎయిడ్స్ పై లింగయ్య పల్లెసుద్దుల కళాబృందంచే అవగాహన కార్యక్రమం ద్వారా ప్రజల్లో ప్రాణాంతక వ్యాధుల పట్ల చైతన్యం తెచ్చేందుకు హెచ్ఐవి కళాజత బృందం ద్వారా వికారాబాద్ బస్టాండ్ లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు, ఇందులో భాగంగా దివ్య దిశ స్వచ్ఛంద సంస్థ ప్రజలకు పూర్తిగా అవగాహన కల్పిస్తున్నారు, ఈ వ్యాధికి నివారణ ఒకటే మార్గం అన్న ఈ వైరస్‌కు శాశ్వత విరుగుడు లేదని తెలియజేశారు,పూర్తిగా నయం చేసే మందు ఇంకా అందుబాటులో లేదు. కాబట్టి జాగ్రత్తలు పాటించకపోతే ఈ వైరస్ ఎవరికైనా సోకే ప్రమాదం ఉంది..ముందస్తు పరీక్షల ప్రాముఖ్యత: మనలో చాలామందికి ఈ వ్యాధి లక్షణాలు లేదా వ్యాప్తి గురించి సరైన అవగాహన ఉండదు. సకాలంలో పరీక్షలు చేయించుకోవడం ద్వారా వైరస్ ఉన్నదో లేదో స్పష్టంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన క్యూఆర్ కోడ్ ద్వారా తెలుసుకోవచ్చని అన్నారు, ఆరోగ్యకరమైన మరియు సుదీర్ఘమైన జీవితం: ఒకవేళ వైరస్ సోకినట్లు తేలినా, భయపడాల్సిన అవసరం లేదు. ప్రభుత్వం అందించే యాంటీ రెట్రోవైరల్ చికిత్స (ప్రతిరోధక ఔషధ నియమం) మందులను క్రమం తప్పకుండా వాడటం ద్వారా సాధారణ వ్యక్తుల్లాగే ఆరోగ్యంగా, ఎక్కువ కాలం జీవించవచ్చు. సురక్షితమైన మార్గాలు: ఈ వ్యాధి బారిన పడకుండా ఉండటానికి సురక్షిత లైంగిక ప్రవర్తన, పరీక్షించిన రక్తాన్ని మాత్రమే తీసుకోవడం, ఇటువంటి జాగ్రత్తలు తప్పనిసరి. ప్రభుత్వ ఆసుపత్రుల్లో మరియు సమగ్ర పరీక్షా సరఫరా కేంద్రాల్లో ఉచితంగా, పూర్తి గోప్యతతో పరీక్షలు మరియు మందులు లభిస్తాయి. కళాబృందం ద్వారా తెలియజేశారు, ఈ కార్యక్రమంలో.... ప్రాజెక్టు మేనేజర్ రామేశ్వర్, ఐసిటిసి కౌన్సిలర్ రత్నాకర్,రవేందర్,ఔట్రీస్ వర్కర్లు లలిత,అనిత కవిత దీపిక రాజేశ్వరి కళాబృందం లీడర్ లింగయ్య, కే ఉప్పలయ్య, కె నగేష్, జ్యోతి, ఇటికాల నరసింహ,ఆర్టీసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సత్తుపల్లి డివిజన్ లో కల్లూరు మండలం కల్లూరు లో గల టి.జి.ట్రాన్స్ కో 220 /132/33 సబ్ స్టేషన్ మరియు తల్లాడ మండలం,అన్నారుగూడెం 132/33 కేవీ సబ్‌స్టేషన్‌లో విద్యుత్ సరఫరా పరిస్థితిపై సమీక్ష...



**కల్లూరు, అక్టోబర్,6: లోకల్ గైడ్ :** విద్యుత్ సరఫరా వ్యవస్థను నిరంతరం పర్యవేక్షిస్తూ వినియోగదారులు, రైతులకు నాణ్యమైన, విశ్వసనీయ విద్యుత్ అందేలా చర్యలు చేపట్టాలని ఖమ్మం సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ ఇనుగుర్తి శ్రీనివాసా చారి సూచించారు. కల్లూరు మండలం కల్లూరు లో గల 220 / 132/33 కెవి సబ్ స్టేషన్ తల్లాడ మండలం పరిధిలోని లిఅన్నారుగూడెం 132/33 కేవీ ట్రాన్స్కో సబ్ స్టేషన్ల ను మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా సబ్‌స్టేషన్‌లోని ప్రస్తుత విద్యుత్ సరఫరా పరిస్థితిని సమీక్షించి, లోడ్ల స్థితిగతులు, పరికరాల పనితీరు, సరఫరా విశ్వసనీయత తదితర అంశాలను పరిశీలించారు. ప్రస్తుతం వ్యవసాయ సీజన్ కొనసాగుతున్న నేపథ్యంలో వ్యవసాయానికి అందుతున్న విద్యుత్ సరఫరాను నిరంతరం పర్యవేక్షించాలని, రైతులకు ఎలాంటి అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్ అందించాలని సూచించారు. సబ్‌స్టేషన్‌లోని విద్యుత్ పరికరాల పనితీరును క్రమం తప్పకుండా పరిశీలిస్తూ ఏవైనా సాంకేతిక లోపాలు తలెత్తితే వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా సబ్‌స్టేషన్, పవర్ ట్రాన్స్‌ఫార్మర్లు, ఫీడర్ల లోడ్ పరిస్థితిని రోజువారీగా పర్యవేక్షించాలని, అధిక లోడ్ నఎ ాదయ్యే ప్రాంతాలను ముందుగానే గుర్తించి అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు... విద్యుత్ సరఫరా లో అంతరాయాలు లేకుండా నాణ్యమైన విద్యుత్ ని అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి డివిజన్ ఇంజనీర్ శ్రీ రాములు గారు, అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ ,కల్లూరు శ్రీ రామారావు గారు, కిషోర్ గారు, అసిస్టెంట్ ఇంజనీర్లు., శ్రీమతి ప్రసన్న గారు, తదితర సిబ్బంది పాల్గొన్నారు. వినియోగదారులు రైతులు విద్యుత్ సమస్యలు ఉంటే స్థానిక సిబ్బందికి గాని లేదా 24/7 అందుబాటులో ఉండే టోల్ ఫ్రీ నెంబర్ 1912 గాని లేదా ఖమ్మం జిల్లా కంట్రోల్ రూమ్ 87124 83490 కు సంప్రదించాలని కోరారు.

RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చిలకమర్రి రాంరెడ్డి


# కారేపల్లి కస్తూర్బా విద్యాలయంలో కలెక్టర్ దివాకర్.టి.ఎస్ ఆకస్మిక పరిశీలన

నిర్మాణ పనులపై ఆరా.. విద్యార్థులతో స్వయంగా మాట్లాడిన కలెక్టర్



**కారేపల్లి, అక్టోబర్ 6 (లోకల్ గైడ్ న్యూస్):** కారేపల్లి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర్.టి.ఎస్ మంగళవారం సందర్శించి పాఠశాలలోని పరిస్థితులను పరిశీలించారు. నూతన భవన నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన ఆయన పనుల పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ నిర్ణీత గడువులో నిర్మాణ పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం తరగతి గదుల్లోకి వెళ్లిన కలెక్టర్ విద్యార్థులతో నేరుగా మాట్లాడారు. చదువు, వసతి, భోజనం, పాఠశాలలో అందుతున్న సౌకర్యాలపై వివరాలు తెలుసుకోవడంతో పాటు వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల ప్రత్యేక అధికారి జి.ఝాన్సీ సౌజన్య పాఠశాలకు అవసరమైన మౌలిక వసతులు, సమస్యలను కలెక్టర్‌కు వివరించారు. సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారు.ఇందులో "కలెక్టర్ దివాకర్.టి.ఎస్ ఆకస్మిక పరిశీలన" అనే అంశం పాఠకుడి దృష్టిని మొదట ఆకర్షించేలా ఉంచాను.

# కారేపల్లి మండల కార్యాలయంలో పోషకాహార ప్రదర్శనలో కలెక్టర్ దివాకర టి.ఎస్

ప్రతి స్టాల్‌ను పరిశీలించి.. పోషక పదార్థాల వినియోగం, విలువలపై ఆరా



**కారేపల్లి, అక్టోబర్ 6 (లోకల్ గైడ్ న్యూస్):** తొమ్మిదవ జాతీయ పోషణ మాసోత్సవాల్లో భాగంగా కామేపల్లి ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో కారేపల్లి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోషకాహార పదార్థాల ప్రదర్శనను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మంగళవారం సందర్శించారు. ప్రదర్శనలో ఏర్పాటు చేసిన వివిధ రకాల పోషకాహార పదార్థాలను కలెక్టర్ స్వయంగా పరిశీలించి, వాటి తయారీ విధానం, వినియోగం, పోషక విలువలు, ఆరోగ్య ప్రయోజనాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. చిరుధాన్యాలు, ఆకుకూరలు, పప్పులు, కూరగాయలు, పండ్లు తదితర స్థానికంగా లభించే ఆహార పదార్థాలతో తయారు చేసిన వంటకాలను పరిశీలించిన కలెక్టర్.. చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు సమతుల్య ఆహారం అందించడం, పోషకాహార లోపాన్ని నివారించడంపై అధికారులతో చర్చించారు. ప్రజలకు అందుబాటులో ఉండే పదార్థాలతోనే ఆరోగ్యకరమైన ఆహారాన్ని తయారు చేసుకునే విధానాలను విస్తృతంగా తెలియజేయాలని సూచించారు. జాతీయ పోషణ మాసోత్సవాల సందర్భంగా ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమాలను కూడా కలెక్టర్ పరిశీలించారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పోషకాహారం ప్రాధాన్యతను ప్రజలకు వివరించడంతో పాటు చిన్నారులు, గర్భిణులు, బాలింతల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. కలెక్టర్ వెంట ఐసీడీఎస్ పీడీ ఆలేటి ప్రమీల, కామేపల్లి ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారి కె.ఉమా, ఐసీడీఎస్ సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ టీచర్ల సేవలు అభినందనీయం

బీజేపీ రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి

సేవా సంకల్ప్ అభియాన్‌లో భాగంగా 'అంగన్ మిలన్ సేవ' కార్యక్రమం



**గండిపేట, అక్టోబర్ 06 (లోకల్ గైడ్):** అంగన్వాడీ టీచర్లు చిన్నారుల ఆరోగ్యం, పోషణ, ప్రాథమిక విద్య, సమగ్ర అభివృద్ధికి అందిస్తున్న సేవలు అభినందనీయమని బీజేపీ రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 25 ఏళ్ల ప్రజాసేవా ప్రస్థానాన్ని పురస్కరించుకుని నిర్వహిస్తున్న సేవా సంకల్ప్ అభియాన్లో భాగంగా బీజేపీ రాష్ట్ర మహిళా మోర్చా ఆధ్వర్యంలో మంగళవారం రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని బండ్లగూడ జాగీర్‌లో పీరంచెరువు, హైదర్‌షాకోట్, బైరాగిగూడ ప్రాంతాల్లో 'అంగన్ మిలన్ సేవ' కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రాల్లో పనిచేస్తున్న టీచర్లను ఘనంగా సన్మానించారు. చిన్నారుల సంరక్షణ, విద్య, పోషణతో పాటు వారి సమగ్ర అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తున్న అంగన్వాడీ సిబ్బంది సేవలను నాయకులు కొనియాడారు.తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. చిన్నారుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో అంగన్వాడీ టీచర్ల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. చిన్నారుల ఆరోగ్యం, పోషణ, ప్రాథమిక విద్యపై అవగాహన కల్పించడంతో పాటు అవసరమైన సేవలను అందిస్తున్న అంగన్వాడీ సిబ్బంది కృషి అభినందనీయమని పేర్కొన్నారు.సేవా సంకల్ప్ అభియాన్ ద్వారా సమాజంలోని వివిధ వర్గాలకు సేవలు అందించడంతో పాటు ప్రజల కోసం నిస్వార్థంగా పనిచేస్తున్న సేవా కార్యకర్తలు, సిబ్బందిని గౌరవించడమే కార్యక్రమాల ప్రధాన ఉద్దేశమని తెలిపారు.అంగన్వాడీ కేంద్రాలు ముఖ్యంగా పేద, మధ్యతరగతి కుటుంబాల చిన్నారులకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని, చిన్నారుల ఆరోగ్యం, పోషణ, ప్రాథమిక విద్య, వ్యక్తిత్వ వికాసంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. అంగన్వాడీ టీచర్ల సేవలను గుర్తించి వారిని ప్రోత్సహించడం సమాజ బాధ్యత అని పేర్కొన్నారు.కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా బీజేపీ కార్యవర్గ సభ్యులు నిరుడు శేఖర్ ముదిరాజ్, అసెంబ్లీ కన్వీనర్ మల్లేష్ యాదవ్, బీజేఎంసీ అధ్యక్షుడు కొండె మహేష్ యాదవ్, ఉపాధ్యక్షుడు నరేష్ యాదవ్, బీజేపీ మహిళా మోర్చా నాయకులు స్వర్ణలతా రెడ్డి, పవన్ సాయి, మల్లారెడ్డి, మహిలింగం, గోపాల్, భగవంత్ రెడ్డి, మహిళా మోర్చా కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు, సిబ్బంది, మహిళలు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# షాద్ నగర్ తాలూకా రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం ఎన్నికలు..

రేషన్ డీలర్ల సమస్యల పరిష్కారం కొరకు సమిష్టి కృషి.

తాలూకాలో పూర్తి కోరంతో కమిటి నియామకాలు ఏర్పాటు....



**లోకల్ గైడ్ న్యూస్ 06 కొందుర్గ్ :** షాద్ నగర్ నియోజక వర్గంలోని రేషన్ డీలర్ల సంఘం ఎన్నికలు నిర్వహించి నియోజక వర్గంలో నేడు మొత్తం 15 మంది సభ్యులతో నియోజక వర్గం పూర్తి కమిటీనీ ఏర్పాటు చేశారు జిల్లా కమిటీ ఉపాధ్యక్షు పులగమోని వెంకటేష్ ,కోశాధికారి ఎస్ శివకుమార్,ఆధ్వర్యంలో తాలూకా కమిటీ నీ నియమించామన్నారు ఈసందర్భంగా వారు మాట్లాడుతూ త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా అధ్యక్షుల సహకారంతో పూర్తి కమిటీలు ఏర్పాటు చేసి,రేషన్ డీలర్ల సమస్యలకోసం కృషి చేస్తామని,ప్రతి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళి డీలర్ల సంక్షేమం కోసం నిరంతరం పోరాడతామని తెలిపారు..

కమిటీ పూర్తి వివరాలు..

తాలూకా అధ్యక్షుడు: యాదగిరి , వైస్ ప్రెసిడెంట్: మధుసూధన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి:అందోల్ గూడెం రవిపట్నం రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్: జీ రవికుమార్ ,జనరల్ సెక్రటరీ: సింధు, కోశాధికారి: విఘ్నేశ్వర్ రెడ్డి ,ప్రచార కార్యదర్శి:తాండూర్ రమేష్ ,సలహాదారులు కమిటీ సభ్యులు: నర్సింహులు, నందిగామ మండల అధ్యక్షులు,శ్రీనివాస్, ఈటా పండు,ఫరూక్ నగర్ మండల కోశాధికారి, ఆనంద్, యాదయ్య:,రాంబాబు పాండు: శ్రీనివాస్:,లక్ష్మయ్య, రాజు,.లను ఎన్నుకున్నామని మీడియాకు తెలిపారు..

# ఎన్నికల కమిషన్ బిజెపి మోడీ అమిత్ షా లకు తొత్తుగా పనిచేస్తు 13 కోట్ల పేదల ఓట్లు తొలగించారు.

ఇది నియంత్రత రాజరిక పో కలను సూచిస్తుంది.

సుప్రీంకోర్టు కూడా జ్ఞానేష్ కుమార్ ఏకపక్షం నిర్ణయాలను తప్పు పట్టిందని వెంటనే అతని తొలగించి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి.

ప్రజాస్వామ్య పరిరక్షణకై ఓటు బచావో దేశ్ బచావో.

జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఉన్న కైలాసం నేత.

**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్ :** ప్రజా సామ్య పరిరక్షణకై ఓటు బచావో దేశ్ బచావో నినాదంతో మంగళవారం "ఇండియా" కూటమి తరుపున నల్గొండ పట్టణంలోని డైట్ ఐటిఐ నుండి జిల్లా కలెక్టరేట్ వరకు "లాంగ్ మార్చ్" నిర్వహించాము. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పున్న కైలాష్ నేత ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి టీజేఎస్ జిల్లా అధ్యక్షులు పన్నాల గోపాల్ రెడ్డి, సిపిఐ ఎంఎల్ (న్యూ డెమోక్రసీ)జిల్లా కార్యదర్శి ఇందూరు సాగర్ హాజరైనారు. అనంతరం సిఇసి ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ దిష్టిబొమ్మ దహనం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ఎన్నికల కమిషన్ బిజెపి మోడీ అమిత్ షా లకు తొత్తుగా పనిచేస్తూ 13 కోట్ల పేదల ఓట్లను తొలగించారని ఇది నియంతత్వ రాచరిక పోకడలను సూచిస్తుందని వారు ఆవేదన వ్యక్తం



చేశారు.సుప్రీం కోర్టు కూడా జ్ఞానేష్ కుమార్ ఏకపక్ష నిర్ణయాలను తప్పు పట్టిందని వెంటనే అతనిని తొలగించి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని డిమాండ్ చేశారు. పేదల ఓట్లను తొలగించే హక్కు వారికి ఎవరు ఇచ్చారని వెంటనే తిరిగి చేర్చాలని డిమాండ్ చేశారు.రాజ్యాంగ విలువలను తుంగలో తొక్కి అధికారమే పరమావదిగా బిజెపి కుట్ర చేస్తుందని ఈ అనైతిక చర్యలను నిరోధిస్తామని అందుకు ప్రజా ఆందోళనను చేసి మోడీ, అమిత్ షా లను గద్దె దించుతామని అన్నారు. భారత ఎన్నికల సంఘం స్వతంత్ర ప్రతి పతి నీ నిర్వీర్యం చేసిన బిజెపి దేశాన్ని పాలించే హక్కు లేదని వెంటనే గద్దె దించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు జిల్లాపల్లి పరమేష్, ఎస్సీ సెల్ చైర్మన్ బోడ స్వామి,జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గోపగాని మాధవి, రాష్ట్ర నాయకురాలు సుకన్య, టీజేఎస్ నాయకులు గుండెబోయిన నాగేశ్వర్ రావు,పులి పాపయ్య, జగన్నాథం, శ్రీనివాస్ రెడ్డి, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు గజ్జి రవి,బొమ్మిడి నాగేష్,బొంగరాల నరసింహ, బి ఎన్ చారి,వెంకన్న,అక్కెనపల్లి అంజి,బొమ్మపాల అశోక్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎడ్ల ప్రవీణ్,గథగోని కొండయ్య,లింగాల వెంకన్న,గాయం శామ్ సుందర్ రెడ్డి,నంద్యాల వెంకటరెడ్డి,ఎండి ముంతాజ్ అలీ,మేకల రాజేందర్ రెడ్డి, పోసిరెడ్డి సంతోష్ రెడ్డి, పగిళ్ల రాజు,చర్లపల్లి గౌతమ్,చింతమల్ల వెంకటయ్య, ఈద శేఖర్,ఇటుకలపాటి మధు ప్రసాద్, కాటం వెంకన్న, బాలం మహేష్, దగ్గే వెంకన్న, చంద్ర శేఖర్, రామావత్ రమేష్, వనం అబ్బయ్య, సాయి కుమార్, గంజి కార్తీక్, ఎండి అజీజ్, ఎండి రఫీ, అనుముల ఆంజనేయులు, భయ్య గణేష్, భయ్య శివ, అంతటి సందీప్, ఆకటి సైదులు,కోరే శివ, వవిల్ల దేవదాస్,ఈద భాస్కర్, గన్నపురం మహేష్, అనంత సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన పట్టభద్రులు ఓటరుగా నమోదు చేసుకోవాలి..

జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

2026 నవంబర్ 1ను అర్హత తేదీగా

పరిగణిస్తూ ఓటర్ల జాబితా తయారీ

ఫారం-18 దరఖాస్తులకు నవంబర్ 6 చివరి గడువు

అర్హులైన ప్రతి పట్టభద్రుడికి సమాచారం

అందేలా విస్తృత ప్రచారం



**ఖమ్మం, అక్టోబర్-06: లోకల్ గైడ్:** వరంగల్--ఖమ్మం--నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గానికి సంబంధించి ఓటర్ల జాబితాను కొత్తగా తయారు చేస్తున్నందున, అర్హత కలిగిన పట్టభద్రులు తప్పనిసరిగా తమ పేర్లను ఓటర్ల జాబితాలో నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.2023 అక్టోబర్ 31 నాటికి పట్టభద్రులైన వారు అర్హులుగా, 2026 నవంబర్ 1ను అర్హత తేదీగా పరిగణిస్తూ భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటర్ల జాబితాను కొత్తగా తయారు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. 2027 మార్చిలో శాసనమండలిలో ఏర్పడ నున్న ఖాళీ నేపథ్యంలో ఈ ప్రక్రియ చేపడుతున్నట్లు పేర్కొన్నారు.

**ఫారం-18 సమర్పించాలి :**

వరంగల్--ఖమ్మం--నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గంలో ఓటరుగా నమోదుకు అర్హత ఉన్న పట్టభద్రులు ఫారం-18లో దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవడంతో పాటు సంబంధిత ఏఈఆర్ఓ/అధికారికి ఫారం-18ను నేరుగా కూడా అందజేయవచ్చని తెలిఎరు. అవసరమైన ఆధార పత్రాలను దరఖాస్తుతో పాటు సమర్పించాలని సూచించారు. ఫారం-18 దరఖాస్తులు సమర్పించేందుకు నవంబర్ 6 చివరి తేదీ అని కలెక్టర్ స్పష్టం చేశారు. చివరి తేదీ వరకు వేచి ఉండకుండా అర్హులైన పట్టభద్రులు ముందుగానే దరఖాస్తు చేసుకోవాలని కోరారు. నవంబర్ 20 నాటికి ముసాయిదా ఓటర్ల జాబితాను సిద్ధం చేసి, నవంబర్ 25న ప్రచురిస్తారని, నవంబర్ 25 నుంచి డిసెంబర్ 10 వరకు ఓటర్ల జాబితాపై అభ్యంతరాలు, సవరణలకు దరఖాస్తులు స్వీకరిస్తారని, తుది ఓటర్ల జాబితాను డిసెంబర్ 30న ప్రచురించనున్నట్లు కలెక్టర్ తెలిపారు.

**విద్యాసంస్థలు, బ్యాంకుల్లో ప్రచారం చేయాలి :**

జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, బ్యాంకులు, సర్వీస్ అసోసియేషన్లు, ఇతర సంస్థల అధికారులు తమ పరిధిలోని అర్హత కలిగిన పట్టభద్రులకు ఈ విషయాన్ని తెలియజేయాలని కలెక్టర్ ఆదేశించారు. డిగ్రీ, పీజీ కళాశాలలు, ఇతర విద్యాసంస్థలకు సమాచారం పంపించి అర్హులైన పట్టభద్రులకు అవగాహన కల్పించాలని సూచించారు. లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ అన్ని బ్యాంకులకు సమాచారం అందించి అర్హులైన ఉద్యోగులు, పట్టభద్ర ఖాతాదారులకు విషయం తెలియజేయాలని తెలిపారు. తహసీల్దార్లు, ఏఈఆర్ఓలు తమ పరిధిలోని మండలాలు, గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. మండల కేంద్రాలు, గ్రామాల్లో టామ్‌టామ్, పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ ద్వారా ప్రతిరోజూ ప్రచారం నిర్వహించాలని తెలిపారు. అర్హులైన పట్టభద్రులకు ఫారం-18 ఎలా సమర్పించాలి, చివరి తేదీ నవంబర్ 6 అనే విషయాలను స్పష్టంగా తెలియజేయాలని సూచించారు. స్థానిక సిబ్బంది ద్వారా కూడా సమాచారాన్ని ప్రతి అర్హుడికి చేరేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అర్హత కలిగిన ప్రతి పట్టభద్రుడు ఓటర్ల జాబితాలో తన పేరు నమోదు చేసుకునేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, ఈ ప్రక్రియకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# నాగం శ్రీదేవి పై దాడి అమానుషం

ఇది రాజకీయ కక్ష సాధింపు కుట్ర .

పార్టీ ఎదుగుదలను చూసి ఓర్వలేకనే దాడి .

బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి చీకోటి ప్రవీణ్ కుమార్ ఫైర్.

**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్. :** బీజేపీ నల్గొండ జిల్లా అధ్యక్షులు డా. నాగం వర్షిత్ రెడ్డి తల్లి నాగం శ్రీదేవి ఇంటిపై జరిగిన అమానుష దాడి జరిగి 15 రోజులు గడుస్తున్నా పోలీసులు నిందితులను అరెస్ట్ చేయకపోవడంపై బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి చీకోటి ప్రవీణ్ కుమార్ తీవ్రంగా మండిపడ్డారు. ఈరోజు నల్గొండలో శ్రీదేవి ని పరామర్శించిన అనంతరం ఆయన మాట్లాడుతూ దాడి జరిగిన తీరును చూసి ఆవేదన వ్యక్తం చేశారు. ఇది కేవలం ఇంటిపై దాడి కాదు, ఇది రాజకీయ కక్ష సాధింపు కుట్ర.ఇంట్లో వస్తువులను ధ్వంసం చేయడమే కాకుండా ఇంట్లో ఉన్న హిందూ దేవుళ్ల చిత్రపటాలను, హిందూ దేవుళ్ల ఫోటోలను కింద పడేసి తొక్కి ధ్వంసం చేయడం అత్యంత నీచమైన చర్య. హిందూ దేవుళ్లను టార్గెట్ చేసి ఇలా దాడి చేయడం ఏ విధంగా కూడా సహించరానిది. ఒకరి ఇంట్లోకి చొరబడి దేవుళ్ల ఫోటోలను ధ్వంసం చేసే హక్కు ఎవరికిచ్చారు? ఈ దాడిలో కాంగ్రెస్ పార్టీలో ఉన్న కొందరు ముస్లిశీలు కూడా పాల్గొని ఇంటికి వచ్చి హిందూ దేవుళ్ల చిత్రపటాలను ధ్వంసం చేయడం దుర్మార్గం. ఇలాంటి నీచమైన కార్యక్రమాన్ని ఎలా చేస్తారు? హిందూ దేవుళ్లపై దాడి చేయడం వెనుక కుట్ర ఏమిటి? అని ప్రశ్నించారు.



**"పార్టీ ఎదుగుదలను ఓర్వలేకనే దాడి"**

డా. నాగం వర్షిత్ రెడ్డి జిల్లా అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టినప్పటి నుండి యువతను, అన్ని సామాజిక వర్గాలను కలుపుకుంటూ నల్గొండలో బీజేపీని బలోపేతం చేస్తున్నారు. బిజెపి పార్టీ ఎదుగుదలను చూసి ఓర్వలేకనే, కాంగ్రెస్ అవినీతిని, అరాచకాలను ప్రశ్నిస్తున్నందుకే ఈ కక్ష సాధింపు దాడికి పాల్పడ్డారు.

**"మాది కాషాయ బుక్, అన్నీ రాసి పెట్టుకుంటాం"**

మాది కాషాయ బుక్ ఉంటది. ఎవరు ఏం చేస్తున్నారో అన్నీ రాసి పెట్టుకుంటాం. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత లెక్కలన్నీ తేలుస్తాం. ఎవరినీ వదిలిపెట్టం.

"పోలీసులు కాంగ్రెస్ కార్యకర్తల్లా పనిచేయొద్దు"

ఇక్కడ ఉన్న పోలీసులు ప్రభుత్వానికి కార్యకర్తల్లా పనిచేయొద్దు. మీ విధులు మీరు నిర్వర్తించండి. కాంగ్రెస్ కార్యకర్తల్లాగా పనిచేసి బీజేపీ కార్యకర్తలపై దాడి చేసిన వారిని కాపాడటం సరికాదు. దాడి జరిగి 15 రోజులైనా నిందితుడిని ఎందుకు శిక్షించలేదు? నిందితులు ఎవరో నల్గొండ అందరికీ తెలుసు. ఈ దాడికి పాల్పడింది నల్గొండకు చెందిన బుర్రి శ్రీనివాస్ రెడ్డి , అతని అనుచరులు. వీళ్లంతా కాంగ్రెస్ కార్యకర్తలు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ వెంటనే స్పందించి హిందూ దేవుళ్ల ఫోటోలను ధ్వంసం చేసిన వారిపై కఠినమైన సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు.బిజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి చికోటి ప్రవీణ్ కుమార్, బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి +, రవి గౌడ్,జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి, బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి నకరకంటి మొగులయ్య బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పూతబాక లింగస్వామి, బిజెపి రాష్ట్ర నాయకులు పాలకూరి రవి గౌడ్, పట్టణ అధ్యక్షులు మిర్యాల వెంకటేశం, బిజెపి నాయకులు పెరిక నరసింహా, వంగూరి రాఖీ, అక్కనపల్లి బలరాం, బిజెపి నాయకులు దాసోజు యాదగిర చారి, జిల్లా ఉపాధ్యక్షులు పకీరు మోహన్ రెడ్డి, ఆకునిరి సత్యనారాయణ, మిర్యాల వెంకటేశం, రావెళ్ల కాశమ్మ, గోలి ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ హేమలతబాలాజీ చొరవతో శంకర్‌కు సీఎంఆర్ఎఫ్ సాయం

వైద్య చికిత్సకు రూ.2.50 లక్షల ఆర్థిక సహాయం మంజూరు

ఎంపీ రఘురామ రెడ్డి, ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కు గ్రామ ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు




**కారేపల్లి , అక్టోబర్ 6 (లోకల్ గైడ్ న్యూస్):** పొంపల్లి గ్రామానికి చెందిన ధారావత్ శంకర్ వైద్య చికిత్సకు ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా రూ.2.50 లక్షల ఆర్థిక సహాయం మంజూరైంది. శంకర్ వైద్య చికిత్సకు ప్రభుత్వ సహాయం అందేలా సంబంధిత ప్రజాప్రతినిధులు, అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లడంలో పొంపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్, ఖమ్మం జిల్లా డిషా కమిటీ సభ్యురాలు శ్రీమతి హేమలత బాలాజీ చొరవ చూపారు. ఈ సందర్భంగా హేమలత బాలాజీ మాట్లాడుతూ.. ఆపదలో ఉన్న కుటుంబాలకు అవసరమైన సమయంలో అండగా నిలవడం ప్రజాప్రతినిధుల బాధ్యత అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, సహాయాన్ని అర్హులకు అందేలా కృషి చేయడమే తన లక్ష్యమని తెలిపారు. శంకర్ వైద్య సహాయం కోసం సహకరించిన ఖమ్మం పార్లమెంట్ సభ్యుడు రామసహాయం రఘురామ రెడ్డి, వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్‌కు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. శంకర్ త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకుని కుటుంబంతో సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు."

# గిరిజన పోరాట స్ఫూర్తికి నంగారా మోత!

హైదరాబాద్‌లో అక్టోబర్ 10న ఠాను నాయక్ ఉత్సవాలు.. పోస్టర్ ఆవిష్కరణ

రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి: భూక్యా వీరభద్రం



**కారేపల్లి , అక్టోబర్ 6 (లోకల్ గైడ్ న్యూస్):** వీర తెలంగాణ సాయుధ పోరాట యోధుడు జాటోత్ ఠాను నాయక్ నంగారా ఉత్సవాలను అక్టోబర్ 10న హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించనున్నట్లు తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం తెలిపారు. ఉత్సవాల పోస్టర్‌ను మంగళవారం ఖమ్మం కలెక్టరేట్‌లో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి పి. ఫిరంగి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా భూక్యా వీరభద్రం మాట్లాడుతూ అక్టోబర్ 10, 11 తేదీల్లో హైదరాబాద్‌లో తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర నాలుగో మహాసభలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మహాసభల సందర్భంగా గిరిజనుల సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా ఆటపాటలు, సాంస్కృతిక కార్యక్రమాలతో జాటోత్ ఠాను నాయక్ నంగారా ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అక్టోబర్ 10న జరిగే సాంస్కృతిక కార్యక్రమాల్లో గిరిజన కళాకారులు, యువత, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. అలాగే రాష్ట్ర మహాసభలను జయప్రదం చేసేందుకు గిరిజనులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హైదరాబాద్‌కు తరలిరావాలని విజ్ఞప్తి చేశారు. జాటోత్ ఠాను నాయక్ వంటి గిరిజన యోధుల పోరాట స్ఫూర్తిని నేటి తరానికి తెలియజేయడంతో పాటు గిరిజనుల హక్కులు, సమస్యలపై చర్చించేందుకు రాష్ట్ర మహాసభలు వేదికగా నిలుస్తాయని భూక్యా వీరభద్రం పేర్కొన్నారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో తెలంగాణ గిరిజన సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షుడు బానోతు బాలాజీ నాయక్, జిల్లా నాయకులు మూడ్ గన్యా నాయక్, గుగులోతు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718

LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక




## మాదిగ విద్యార్థుల జాతీయ సదస్సుకు బయలుదేరిన శంకర్ పల్లి విద్యార్థి నాయకులు

– రంగారెడ్డి జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు కాడిగల్ల ప్రవీణ్ కుమార్ మాదిగ

– మండల అధ్యక్షులు లింగం సాయి కుమార్ మాదిగ

– మున్సిపల్ అధ్యక్షులు కటికే మోహన్ మాదిగ.



**శంకర్ పల్లి అక్టోబర్ 06 :** హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీలో మంగళవారం నిర్వహించనున్న ఎంఎస్ఎఫ్ జాతీయ ప్రతినిధుల సభ కు శంకర్ పల్లి నుండి మాదిగ విద్యార్థి నాయకులు బయలుదేరారు. విద్యార్థుల విద్యా, సామాజిక, రాజకీయ సమస్యలపై చర్చించడంతో పాటు, భవిష్యత్‌లో విద్యార్థుల హక్కుల పరిరక్షణకు చేపట్టాల్సిన కార్యాచరణపై ఈ సదస్సులో కీలక నిర్ణయాలు తీసుకోనున్నట్లు నాయకులు తెలిపారు. బయలుదేరిన మాదిగ విద్యార్థి నాయకులు రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు కాడిగల్ల ప్రవీణ్ కుమార్ శంకర్ పల్లి మండల ఇన్చార్జి మండల అధ్యక్షులు లింగం సాయి మాదిగ, శంకర్ పల్లి మున్సిపల్ అధ్యక్షులు కటికే మోహన్ లు మాట్లాడుతూ, విద్యార్థుల హక్కుల కోసం ఐక్యంగా పోరాడుతూ, విద్యా రంగంలో సమాన అవకాశాలు, సామాజిక న్యాయం, నాణ్యమైన విద్య కోసం తమ వంతు కృషి చేస్తామని పేర్కొన్నారు. జాతీయ స్థాయి ప్రతినిధులతో జరిగే ఈ సదస్సు విద్యార్థి ఉద్యమానికి మరింత దిశానిర్దేశం చేయడంతో పాటు, తెలంగాణలో విద్యార్థుల సమస్యలను జాతీయ స్థాయిలో బలంగా వినిపించేందుకు ఉపయోగపడుతుందని వారు తెలిపారు. శంకర్ పల్లి మండల విద్యార్థి నాయకుల భాగస్వామ్యం విద్యార్థి ఉద్యమానికి నూతన ఉత్సాహాన్ని అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు శేరిగూడం అక్షయ్, జి. కిరణ్, అజయ్, రాహుల్, నవీన్, తేజస్, తదితరులు పాల్గొన్నారు.

## 8 వేల మెగావాట్ల అదనపు భారం.. అయినా విద్యుత్ కోతలు లేవు

జలవిద్యుత్ ఉత్పత్తి 4 వేల మెగావాట్లు తగ్గినా నిరంతర సరఫరా

రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ 20 వేల మెగావాట్లకు పెరిగింది

గృహ వినియోగదారులకు 24 గంటలూ విద్యుత్ అందిస్తున్నాం.

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క





**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ :** రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ భారీగా పెరగడంతో పాటు జలవిద్యుత్ ఉత్పత్తి తగ్గినప్పటికీ ప్రజలకు ఎక్కడా విద్యుత్ కోతలు లేకుండా సరఫరా చేస్తున్నామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. గతంలో ఇదే సమయంలో రాష్ట్ర విద్యుత్ పీక్ డిమాండ్ 15 వేల మెగావాట్లు ఉండగా.. ప్రస్తుతం దాదాపు 20 వేల మెగావాట్లకు చేరిందన్నారు. ఎల్ నినో ప్రభావం వల్ల ఏర్పడిన వర్షాభావ పరిస్థితులతో నదులు, ప్రాజెక్టుల్లో నీటి లభ్యత తగ్గడంతో జలవిద్యుత్ ఉత్పత్తి సుమారు 4 వేల మెగావాట్లు తగ్గిందని చెప్పారు. దీంతో మొత్తంగా 8 వేల మెగావాట్ల అదనపు భారం ఏర్పడినప్పటికీ ట్రాన్స్‌కో, ఎస్పీడీసీఎల్, ఎన్పీడీసీఎల్ సంస్థలు సమర్థంగా పనిచేస్తూ నిరంతర విద్యుత్ సరఫరా చేస్తున్నాయని వెల్లడించారు.?పులిచింతల జలవిద్యుత్ ఉత్పత్తి కేంద్రాన్ని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో కలిసి భట్టి విక్రమార్క పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం, ఇప్పటివరకు జరిగిన ఉత్పత్తి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. యూనిట్ కంట్రోల్ రూమ్‌ను పరిశీలించిన అనంతరం అధికారులు ఏర్పాటు చేసిన పవర్‌పాయింట్ ప్రజెంటేషన్‌ను తిలకించారు. ?అనంతరం మీడియాతో భట్టి విక్రమార్క మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని జలవిద్యుత్ ప్రాజెక్టులు పూర్తిస్థాయిలో విద్యుత్ ఉత్పత్తికి సిద్ధంగా ఉన్నాయని తెలిపారు.ప్రాజెక్టుల యంత్రాలు, యూనిట్లు పూర్తి సామర్థ్యంతో పనిచేసే స్థితిలోనే ఉన్నాయని చెప్పారు. అవసరమైన స్థాయిలో నీటి లభ్యత లేకపోవడం వల్లే జలవిద్యుత్ ఉత్పత్తి తగ్గిందన్నారు. వర్షాభావ పరిస్థితులు, ఎండల తీవ్రత పెరగడం ఇందుకు ప్రధాన కారణాలని పేర్కొన్నారు.?రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ భారీగా పెరిగినప్పటికీ గృహ వినియోగదారులకు 24 గంటలూ విద్యుత్ సరఫరా చేయాలన్న ప్రభుత్వ నిర్ణయానికి కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో పెరిగే విద్యుత్ డిమాండ్‌ను థర్మల్ పవర్ ద్వారా అధిగమిస్తున్నామని తెలిపారు. ప్రజలు విద్యుత్ సరఫరాపై ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. మనకంటే పెద్దదైన కర్ణాటకలో పీక్ విద్యుత్ డిమాండ్ సుమారు 20 వేల మెగావాట్లు ఉండగా.. తెలంగాణలోనూ ప్రస్తుతం అదే స్థాయికి చేరిందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో పీక్ డిమాండ్ సుమారు 12 వేల మెగావాట్లుగా ఉందన్నారు. రాష్ట్రంలో విద్యుత్ వినియోగం గణనీయంగా పెరిగినప్పటికీ ప్రజలకు నిరంతర సరఫరా అందిస్తున్నామని చెప్పారు.

### నీటి వినియోగంలో జాగ్రత్త అవసరం

రాబోయే రోజుల్లో వర్షాలు ఆశించిన స్థాయిలో లేకపోతే నీటి ఎద్దడి ఏర్పడే అవకాశం ఉందని నిపుణులు, శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారని తెలిపారు. తదుపరి వర్షాకాలం వరకు అందుబాటులో ఉన్న నీటిని మనుషులు, పశువులు, పక్షుల తాగునీటి అవసరాలకు జాగ్రత్తగా వినియోగించుకోవాలని సూచించారు. తాగునీటిని భవిష్యత్ కోసం నిల్వ చేసుకోవడం సాధ్యం కాదని, ప్రతి ఒక్కరూ నీటిని పొదుపుగా వినియోగించాలని కోరారు. విద్యుత్ రంగంలో నిరంతరం శ్రమిస్తున్న జెన్‌కో సిబ్బందికి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అభినందనలు తెలిపారు.

### 27 లక్షల మంది విద్యార్థులకు బ్రేక్‌ఫాస్ట్

రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 27 లక్షల మంది విద్యార్థులకు ఉదయాన్నే టిఫిన్ అందించే పథకానికి సంబంధించిన సెంట్రలైజ్డ్ కిచెన్ నిర్మాణ కార్యక్రమంలో పాల్గొన్నట్లు చెప్పారు. రాష్ట్రంలోని 105 నియోజకవర్గాల్లో ఒక్కో పాఠశాలకు రూ.200 కోట్ల చొప్పున కేటాయించి అత్యాధునిక సదుపాయాలతో పాఠశాలలను నిర్మిస్తున్నామని చెప్పారు. ఒకే ప్రాంగణంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఓసీ వర్గాలకు చెందిన సుమారు 2,600 మంది విద్యార్థులు అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యనభ్యసించేలా వీటిని అత్యాధునిక సదుపాయాలతో తీర్చిదిద్దుతున్నామని వివరించారు.

## షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ను ఘనంగా సన్మానించిన బీసీ జనసేన

ఓబీసీ బహిరంగ సభ విజయవంతం కావడంపై హర్షం

18వ వార్డు కౌన్సిలర్ జమాల్‌పూర్ సంతోషి బాయ్ చందులాల్ ఆధ్వర్యంలో సన్మానం



**( లోకల్ గైడ్ షాద్ నగర్ ) :** షాద్‌నగర్ బీసీ జనసేన ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ను ఘనంగా సన్మానించారు. జాతీయ బీసీ జనసేన అధ్యక్షుడు కత్తి చంద్రశేఖరప్ప ఆధ్వర్యంలో, షాద్‌నగర్ మున్సిపాలిటీ 18వ వార్డు కౌన్సిలర్ జమాల్‌పూర్ సంతోషి చందూలాల్ నేతృత్వంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఈ కార్యక్రమం జరిగింది ఇటీవల ఓబీసీల హక్కులు, సామాజిక న్యాయం, బీసీల ఐక్యత కోసం నిర్వహించిన బహిరంగ సభ విజయవంతానికి సహకరించినందుకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు బీసీ జనసేన నాయకులు కృతజ్ఞతలు తెలుపుతూ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జాతీయ బీసీ జనసేన అధ్యక్షుడు కత్తి చంద్రశేఖరప్ప మాట్లాడుతూ.. బీసీల ఐక్యతను చాటిచెప్పేలా సభ విజయవంతమైందని, భవిష్యత్తులోనూ బీసీల హక్కుల సాధన కోసం ఐక్యంగా పోరాడుతామని అన్నారు.ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ జనసేన అధ్యక్షురాలు స్రవంతి రాజ్, రంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జి చెక్కుల జలజ, రాష్ట్ర నాయకులు మేకల వెంకటేష్, జూపల్లి చంద్రశేఖర్, శంకరయ్య, సత్యం, కృష్ణ, చాకలి శీను, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ, ఖమ్మం

అంకుర ఆసుపత్రిలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఆకస్మిక తనిఖీ





**ఖమ్మం: లోకల్ గైడ్:** పట్టణంలోని అంకుర ఆసుపత్రిని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా. రామారావు మంగళవారం ఆకస్మికంగా సందర్శించి క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలలో భాగంగా ఆసుపత్రిలోని రికార్డులు, లేబొరేటరీ (ల్యాబ్), స్కానింగ్ విభాగాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. రోగులకు అందుతున్న సేవలు, ల్యాబ్ పరీక్షల ప్రమాణాలు, స్కానింగ్ సేవల వివరాలతో పాటు సంబంధిత రిజిస్టర్లను నిశితంగా పరిశీలించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ డా. రామారావు గారు మాట్లాడుతూ: ఆసుపత్రిలో నిర్వహించే ప్రతి విభాగం ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలకు అనుగుణంగా ఉండాలని, అన్ని విభాగాల రికార్డులను ఎప్పటికప్పుడు పక్కాగా నమోదు చేస్తూ, రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని. ప్రతి ప్రైవేట్ ఆసుపత్రి క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ చట్టాన్ని తప్పనిసరిగా పాటించాలని., నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని యాజమాన్యానికి స్పష్టం చేశారు. ఈ తనిఖీ సమయంలో అంకుర ఆసుపత్రి మేనేజర్ రామారావు తదితర సిబ్బంది పాల్గొన్నారు. జారీ చేయువారు: జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి ,

## ఓటు హక్కు పరిరక్షణ కోసం భారీ నిరసనలో పాల్గొన్న ఎమ్మెల్యే మదన్ మోహన్

ఎల్లారెడ్డిలో కాంగ్రెస్ కదం తొక్కింది

-- అంబేద్కర్ చౌక్ వద్ద భారీ నిరసన






**లోకల్ గైడ్ కామారెడ్డి ప్రతినిధి :** ఓటు హక్కు పరిరక్షణ, పారదర్శకమైన ఓటర్ల జాబితా, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎల్లారెడ్డి పట్టణంలోని అంబేద్కర్ చౌక్ వద్ద భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. కాంగ్రెస్ శ్రేణులు బ్లాక్ షర్టులు ధరించి పెద్ద సంఖ్యలో తరలివచ్చి తమ నిరసనను వ్యక్తం చేశారు. అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ గారు మరియు ఏఐసీసీ ఆదేశాల మేరకు, కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్, ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ గారి నేతృత్వంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.ా×= ప్రక్రియ, ఎన్నికల సంఘం తీరుపై కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. అర్హులైన ప్రతి పౌరుడి ఓటు హక్కును కాపాడాలని, ఓటర్ల జాబితాలో పారదర్శకతను నిర్ధారించాలని డిమాండ్ చేస్తూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా జజుజ జ్ఞానేష్ కుమార్ కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసన తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమైన హక్కు అని, అర్హులైన ఏ ఒక్కరి ఓటు హక్కు కూడా తొలగిపోకుండా చూడాల్సిన బాధ్యత ఎన్నికల వ్యవస్థపై ఉందని అన్నారు. ఓటర్ల జాబితా ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఉండాలని డిమాండ్ చేశారు.ఈ భారీ నిరసన కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్, ఎల్లారెడ్డి మున్సిపల్ చైర్మన్, ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని 8 మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, వివిధ విభాగాల అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, యువజన నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొనరు

## ఎమ్ ఎస్ ఎఫ్ జాతీయ ప్రతినిధుల మహాసభకు శేర్లింగంపల్లి నుంచి విద్యార్థులు, నాయకులు.....





**లోకల్ గైడ్ శేరిలింగంపల్లి:** ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ఆవరణలో నిర్వహించిన ఎమ్ఎస్ఎఫ్ జాతీయ ప్రతినిధుల మహాసభకు శేర్లింగంపల్లి నియోజకవర్గం నుంచి మాదిగ విద్యార్థులు, నాయకులు తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా ఇంచార్జి రాగల్ల ఉపేందర్ మాదిగ మాట్లాడుతూ కుల వివక్ష, పేదరికం, దోపిడి, అసమానతలు లేని సమాజ నిర్మాణానికి బలమైన విద్యార్థి ఉద్యమాన్ని నిర్మించాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థులు సామాజిక, ఆర్థిక, రాజకీయ అంశాలపై చైతన్యంతో ప్రజా సమస్యలపై పోరాడాలని పిలుపునిచ్చారు.ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మియాపురం సుధాకర్ మాదిగ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ ఫలాలను విద్య, ఉద్యోగ రంగాల్లో పూర్తిస్థాయిలో అందుకునేలా మాదిగ విద్యార్థులు, నిరుద్యోగులు తమ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇంచార్జి శామ్లెట్ గణేష్ మాదిగ, ఎమ్ఎస్పీ అధ్యక్షులు అంజన్న మాదిగ, సీనియర్ నాయకులు ఐత రమేష్ మాదిగ, ఎమ్ఎమ్ఎస్ అధ్యక్షురాలు వరలక్ష్మి మాదిగ, ఎమ్ఎస్ఎఫ్ నాయకులు రాహుల్, రాజేష్, అరుణ్, నరేష్, రాజు, శేఖర్, వినయ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుంది.

ఇందులో భాగంగానే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు నిర్మిస్తుంది.

జిల్లా కలెక్టర్ బి . చంద్రశేఖర్



**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్ :** రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని, ఇందులో భాగంగానే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను నిర్మిస్తున్నట్లు కలెక్టర్ బి. చంద్రశేఖర్ తెలిపారు. ఈ పాఠశాలల్లో 2,500 మంది విద్యార్థులకు ఒకే ప్రాంగణంలో నాణ్యమైన విద్య అందించేలా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణాలు చేపట్టనున్నట్లు తెలిపారు.మిర్యాలగూడ నియోజకవర్గానికి మంజూరైన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణానికై మంగళవారం ఆయన మిర్యాలగూడ మండలం, జప్తి వీరప్పగూడెం గ్రామంలోని సర్వే నంబర్ 214లో సుమారు 20 నుంచి 25 ఎకరాల స్థలాన్ని పరిశీలించారు. పాఠశాల నిర్మాణానికి అనువుగా ఉన్న స్థల వివరాలు, సంబంధించిన లే అవుట్లు, భూ రికార్డుల వివరాలన్నింటినీ సమర్పించాలని రెవిన్యూ అధికారులను ఆదేశించారు. స్థలానికి సంబంధించిన రికార్డులను పరిశీలించిన అనంతరం తదుపరి చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. కాగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలో 2500 మంది విద్యార్థులకు సరిపోయే విధంగా తరగతి గదులు, డార్మెటరీలు, కిచెన్, డైనింగ్, ల్యాబ్లు, లైబ్రరీ, ఆట స్థలాలు, ఇలా అన్ని సౌకర్యాలను కల్పించి కార్పొరేట్ తరహాలో వీటిని తీర్చిదిద్దనున్నారు. మైనింగ్ ఏడి రవికుమార్ ,ఆర్ ఐ రామకృష్ణ , ఆర్ ఐ కృష్ణయ్య, డిప్యూటీ సర్వేయర్ శ్రీనివాస్ రెడ్డి, సర్వేయర్లు శ్రీనివాస్, సైదులు, నరసింహ , కలెక్టర్ వెంట ఉన్నారు.

## ఈనెల 9న జరిగే టి ఎస్ ఆర్ టి సి ఎన్నికల్లో రాష్ట్ర గుర్తింపు కోసం” బస్సు “గుర్తుకు రీజియన్ గుర్తింపు కోసం “నిచ్చెన” గుర్తుకు ఓటు వేయాలి



**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి లోకల్ గైడ్ :** ఈనెల 9 న జరిగే టి ఎస్ ఆర్ టి సి యూనియన్ ల ఎలక్షన్స్ లో భాగంగా టి ఎస్ ఆర్ టి సి ఎస్ సి ఎస్ టి డబ్ల్యూ ఏ 2409/90 రాష్ట్ర నాయకులు ఇచ్చిన నిర్ణయం ప్రకారం నల్గొండ రిజియన్ ఎస్సీ, ఎస్టీ, ఈ డబ్ల్యూ ఏ., మంగళవారం నల్గొండ డిపోలో ప్రచారం లో భాగంగా రాష్ట్ర గుర్తింపు కోసం “బస్సు” గుర్తుకు” రీజియన్ గుర్తింపు కోసం “”నిచ్చన”గుర్తు” పైన ఓటు వేసి గెలిపించవలసింది గా అన్ని డిపో నాయకులకు కార్యకర్తలకు సంగం అధ్యక్ష కార్యదర్శులు కె. ఎల్ నాయక్ పి. యాదయ్య ఒక ప్రకటన లో తెలియగేశారు పోరాట పటిమ కలిగిన ఈ. యు .,టి .యమ్. యు (టి)., ఎన్ .ఎం. యు .,కూటమి కి ఓటు వేయాలని ఈ కూటమి విజయంతో కార్మికుల హక్కులు రక్షింప పాడుతాయాన్ని, ప్రభుత్వం లో విలీనం కావాలంటే రాష్ట్ర గుర్తింపు సంగం గా “ ఈ యు బస్సు గుర్తు” పై ఓటు వేయాలని తెలిపారు

రీజియన్ స్థాయిలో “నిచ్చనకు “వేసి అత్యధిక మెజారిటీ ఇవ్వాలని పిలుపునిచ్చారు సుక్క, బుక్క, ముక్క కి విలువైన ఓటును అమ్ముకోవొద్దని అంబేద్కర్ మనకు ఇచ్చిన మంచి ఆయుధం గా భావించి మనకు బస్సు, నీచ్చేన గుర్తు లను గెలిపించవాల్సింది విజ్ఞప్తి చేస్తున్నాము .ఈ కార్యక్రమం లో టి. జే .రావ్, కె. ఎస్ రెడ్డి, ఎన్ ఆర్ సి రాజు, ఏ.ఎల్ స్వామి ఏకే గులాం రసూల్, దశరథ వి ఎస్ రెడ్డి,, పరమేష్ తదితరులు పాల్గొన్నారు

## జపాన్ లో జరిగే ఆసియా పసిఫిక్ రైడ్ లో భారత్ కు ప్రాతినిధ్యం

-వహిస్తున్న గీతం పూర్వ విద్యార్థి త్రిలోక్ కొత్తపల్లి

-క్యాన్సర్ పరిశోధన కోసం టాటా మెమోరియల్ కు నిధుల సేకరణ

సీ2సీ4సీ రైడ్ లో గీతం విద్యార్థి భాగస్వామ్యం





పఠాన్ చేరు, అక్టోబర్ 06 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): క్యాన్సర్ పరిశోధన, రోగుల సంరక్షణ కోసం ముంబైలోని టాటా మెమోరియల్ ఆస్పత్రికి మద్దతుగా నిర్వహిస్తున్న అంతర్జాతీయ సైక్లింగ్ కార్యక్రమం సీ2సీ4సీ (కాంటినెంట్ 2 కాంటినెంట్ 4 క్యాన్సర్) ఆసియా పసిఫిక్ రైడ్ లో గీతం పూర్వ విద్యార్థి త్రిలోక్ కొత్తపల్లి భారతదేశానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. బ్రిస్టల్ మైయర్స్ స్క్విబ్ నేతృత్వంలో, యూనియన్ ఫర్ ఇంటర్నేషనల్ క్యాన్సర్ కంట్రోల్ (యూఐసీసీ) మద్దతుతో ఈ రైడ్ జరుగుతోంది. 15 రోజుల పాటు దాదాపు 1800 కిలోమీటర్ల సైక్లింగ్ రిలేలో ఆస్ట్రేలియా, చైనా, భారతదేశం, జపాన్, సింగపూర్, అమెరికా నుంచి 55 మందికి పైగా రైడర్లు ఐదు జట్లుగా పాల్గొంటున్నారు. 2026 అక్టోబర్ 6 నుంచి 20 వరకు జపాన్ లో ఈ యాత్ర సాగుతుంది. అక్టోబర్ 12-14 తేదీల్లో నగానాలోని ఉయెదా నుంచి గిఫు వరకు సాగే మూడో బృందంలో త్రిలోక్ పాల్గొంటున్నారు. గీతంలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ లో బీటెక్, కౌటిల్య స్కూల్ ఆఫ్ పబ్లిక్ పాలసీలో మాస్టర్స్ పూర్తి చేసిన త్రిలోక్ ప్రస్తుతం హైదరాబాద్ లోని బ్రిస్టల్ మైయర్స్ స్క్విబ్ లో పనిచేస్తున్నారు. ఎండ్యూరెన్స్ క్రీడలపై మక్కువతో ఈ సామాజిక కార్యక్రమంలో పాల్గొంటున్నారు. “ఈ రైడ్ దూరం గురించి కాదు, దేనికి ప్రతీకగా నిలుస్తుందనే దాని గురించి. క్యాన్సర్ నా కుటుంబాన్ని కూడా తాకింది” అని త్రిలోక్ తెలిపారు. ఇందులో భాగంగా త్రిలోక్ లక్ష రూపాయలు, భారత సీ2సీ4సీ బృందం 12 లక్షల రూపాయల నిధులు సేకరించి టాటా మెమోరియల్ కు అందజేయనున్నారు.

## ఆకాశ దీపాలకు మళ్లీ వెలుగులు

మిడ్జిల్ జాతీయ రహదారిపై మరమ్మతులు ప్రారంభం



**మిడ్జిల్ అక్టోబర్ 6 (లోకల్ గైడ్ ) :** మండల కేంద్రం మీదుగా వెళ్లే జాతీయ రహదారిపై కొంతకాలంగా వెలగని ఆకాశ దీపాలకు మంగళవారం మరమ్మతు పనులు ప్రారంభమయ్యాయి. గ్రామ సర్పంచ్ ఎడ్ల శంకర్ ఆధ్వర్యంలో సిబ్బంది ఆకాశ దీపా లను పరిశీలించి, విద్యుత్ కనెక్షన్లు, లైట్లు, ఇతర సాంకేతిక లోపాలను సరిచేసే పనులు చేపట్టారు. మిడ్జిల్ ప్రధాన కూడలి మీదుగా జాతీయ రహదారి ఉండటంతో రాత్రి వేళల్లో వాహనాల రాకపోకలు అధికంగా ఉంటాయి. ఆకాశ దీపాలు వెలగకపోవడంతో వాహనదారులు, పాదచారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా రాత్రి సమయంలో రహదారి చీకటిగా మారడంతో ప్రమాదాల ముప్పు ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో దీపాల మరమ్మతు పనులు చేపట్టడంపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆకాశ దీపాలన్నింటినీ పూర్తిస్థాయిలో పరిశీలించి, అవసరమైన మరమ్మతులు త్వరగా పూర్తి చేసి రాత్రి వేళల్లో నిరంతరాయంగా వెలిగేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. జాతీయ రహదారిపై వెలుతురు అందుబాటులో ఉండటం వల్ల ప్రమాదాల నివారణతో పాటు ప్రయాణికులకు భద్రత కల్పించేందుకు దోహదపడుతుందని వారు పేర్కొన్నారు.

## సేవా సంకల్ప్ అభియాన్ లో భాగంగా చందానగర్ లో యోగా ధ్యాన శిబిరం

-మోదీ 25 ఏళ్ల ప్రజాసేవా ప్రస్థానాన్ని పురస్కరించుకుని కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో కార్యక్రమం



**శేరిలింగంపల్లి, అక్టోబర్ 06 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ):** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 25 సంవత్సరాల ప్రజాసేవా ప్రస్థానాన్ని పురస్కరించుకుని నిర్వహిస్తున్న సేవా సంకల్ప్ అభియాన్ లో భాగంగా రంగారెడ్డి అర్బన్ జిల్లా కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో చందానగర్ హుడా కాలనీ శ్రీ లక్ష్మీగణపతి ఆలయ ప్రాంగణంలో యోగా ధ్యాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన యోగా ధ్యాన గురువు శివానందమయి మాతాజీ యోగా ప్రాముఖ్యతను వివరించారు. యోగా అంటే కేవలం ఆసనాలు మాత్రమే కాదని, శ్వాసపై పట్టు సాధించడం, మనసా వాచా కర్మణా ఏకత్వాన్ని సాధించడం, భగవత్ ధ్యానంలో మనసును నిలపడమే అసలైన లక్ష్యమని తెలిపారు. నిత్య జీవితంలో యోగాను భాగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కిసాన్ మోర్చా రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షుడు గుజ్జ మధుసూదన్ రెడ్డి, రాష్ట్ర ప్రొఫెషనల్ సెల్ కన్వీనర్ బాల్దా అశోక్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ సేనాపతి అజిత్, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పీవీఆర్ ఎస్ నరసింహారావు, మాజీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాధవ్ రెడ్డి, టెలిఫోన్ అడ్వైజరీ కమిటీ సభ్యుడు బుచ్చి రెడ్డి, రంగారెడ్డి అర్బన్ జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శులు దయాకర్, ప్రభాకర్, చందానగర్ డివిజన్ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, హఫీజ్ పేట్ డివిజన్ అధ్యక్షుడు జితేందర్, మాజీ చందానగర్ డివిజన్ అధ్యక్షుడు రామారెడ్డి, మహిళా నాయకులు వినయ్ తదితర కిసాన్ మోర్చా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం మేధావుల సూచనలు సలహాలకు ప్రాధాన్యత ఇస్తుంది.

ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం.



**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ :** నిజాం కాలేజ్ హైదరాబాద్ లో అర్థశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ ఆర్థిక మరియు సామాజిక విశ్లేషణ , నల్లగొండ ఎకనామిక్స్ ఫోరమ్ పబ్లికేషన్ ప్రచురించిన స్టాటిస్టిక్స్ ఫర్ ఎకనామిక్స్ పుస్తక ఆవిష్కరణకు ముఖ్యఅతిథిగా ప్రభుత్వ చీఫ్ విప్ వేముల వీరేశం హాజరై మాట్లాడారు. ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం మేధావుల సూచనలు, సలహాలకు ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా అర్ట్స్ కాలేజీ ప్రొఫెసర్ రాములు, ప్రొఫెసర్ డైసీ, చేవెళ్ల డిగ్రీ కాలేజీ ప్రొఫెసర్ మాలిక్, రిటైర్డ్ ప్రొఫెసర్ జి. రామకృష్ణ నిజాం కాలేజీ ఉపన్యాసకులు డా. రంజిత్, డా. యుగంధర్, డా.రిజ్వానా, డా. నాగరాజు, నల్లగొండ ఎకనామిక్స్ ఫోరమ్ సెక్రటరీ సుల్తానా పాల్గొన్నారు. ఈ సమావేశంలో డా.అక్కెనపల్లి మీనయ్య ఎకనామిక్స్ విద్యార్థులకు అందిస్తున్న సేవలకు ఘనంగా సన్మానించారు.

## హెచ్ సియు బస్సు డిపోలో ఆర్టీసీ కార్మిక సంఘ ఎన్నికల ప్రచారం జోరు

కార్మికులకు సంపూర్ణ మద్దతు ప్రకటించిన మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, మాజీ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



**శేరిలింగంపల్లి, అక్టోబర్ 06 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ):** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని హెచ్ సియు బస్సు డిపోలో ఆర్టీసీ కార్మిక సంఘ ఎన్నికల ప్రచారం హోరెత్తింది. తెలంగాణ ఆర్టీసీ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ ప్రచార కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, శేరిలింగంపల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ మాజీ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ హాజరై కార్మికులకు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా వారు కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ.. ఆర్టీసీ వ్యవస్థను కాపాడాలంటే కార్మికుల సంక్షేమమే ప్రధానమన్నారు. గత ప్రభుత్వ హయాంలో కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తోందని తెలిపారు. రాబోయే అక్టోబర్ 9న జరగనున్న ఆర్టీసీ కార్మిక సంఘ ఎన్నికల్లో కార్మికుల పక్షాన నిలబడే తెలంగాణ ఆర్టీసీ కార్మిక సంఘాన్ని గెలిపించాలని వారు పిలుపునిచ్చారు. బాణం గుర్తుకు ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపిస్తే కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. కార్మికులు కూడా తమకు అండగా నిలిచిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల్లో తమ సంఘాన్ని గెలిపించి తమ ఐక్యతను చాటుతామని ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ కార్యక్రమంలో డిపో అధ్యక్షుడు, కార్యదర్శి, కమిటీ సభ్యులు, పెద్ద సంఖ్యలో కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల వేతనాల చెల్లింపులో ప్రతి నెల లక్షల రూపాయల స్కాం

కామారెడ్డి పట్టణంలోని మున్సిపల్ పరిధిలో పని చేసే పారిశుధ్య కార్మికులకు చెల్లించే వేతనాలు అవకతవకలపై బీజేపీ మున్సిపల్ కౌన్సిలర్ లు బీజేపీ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించరు

**లోకల్ గైడ్( 6అక్టోబర్) కామారెడ్డి ప్రతినిధి ) :** ఈ సందర్భంగా మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మోటూరీ శ్రీకాంత్ మాట్లాడుతూ పట్టణములో నూతన పాలక వర్గం ఏర్పాటు అయిన నాటి నుండి అభివృద్ధి మాట తరువాత కనీసం వార్డుల్లో పారిశుధ్య సమస్య తీర్చాలని గత 8నెలలుగా అన్ని పార్టీల కౌన్సిలర్ లు సర్వ సభ్య సమావేశాలలో విన్నవించుకున్న ఎలాంటి పురోగతి లేదని గత వారం ఉదయం హాజరు సమయంలో బీజేపీ కౌన్సిలర్ల బృందం ఉదయం వెళ్లగా అక్కడ పని చేసే సిబ్బందికి, హాజరు పట్టికలో వేసిన హాజరుకి సంబంధం లేదని , జీతాల చెల్లింపులో కూడా అవకతవకలు జరుగుతున్నాయని అధికారుల దృష్టికి తీసుకెళ్లగా పారిశుధ్య కార్మికుల వేతనాలు చెల్లించే 35 గ్రూపులకు చెల్లించిన వేతనాల విషయంలో అనుమానంతో నేడు ఉదయం కార్మికులను వివరాలు అడిగి తెలుసుకోవడం జరిగిందని. మున్సిపల్ నుండి గ్రూపులకు చెల్లించిన వేతనానికి కార్మికులకు చెల్లించిన వేతనానికి చాలా తేడా ఉన్నదని అన్నారు. వేతనాలు చెల్లించే గ్రూపులో లేని వారికి చెక్ పవర్ ఉండటం, చెక్ పవర్ ఉన్న వారు చేతి వాటం చూపడం, వేతనాలు చెల్లించేటప్పుడు కోతలు విధించడం అనేక అనుమానాలకు తావిస్తుందని అన్నారు. పూర్తి స్థాయి శానిటేషన్ ఇన్స్పెక్టర్ లేకపోవడం వల్ల ఇంచార్జ్ల కారణంగా డబ్బులు అవకతవకలు జరుగుతున్నాయని, వాటర్ వర్క్స్ విభాగం, ఎలక్ట్రిసిటీ ఉద్యోగులు, కార్యాలయ సిబ్బంది విత్తనాల విషయంలో కూడా అనేక అనుమానాలు ఉన్నాయని అన్నింటి విషయంలో విచారణ చేపట్టాలని కలెక్టర్, గౌరవ మీరా గారికి విజ్ఞప్తి చేస్తామని అన్నారు నిజాలు నిగ్గు తేలాల్సిన అవసరం ఉందని ప్రతి నెల లక్షల రూపాయలు దారి మళ్లుతున్నాయని, ప్రజా ధనం దుర్వినియోగం అయితే బీజేపీ చూస్తూ ఊరుకోదని అన్నారు.

## కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పిరాటి ఆంజనేయులు గౌడ్ మృతి - ఎమ్మెల్యే బాలు నాయక్ నివాళి

చురుకైన నాయకుడిని కోల్పోవడం పార్టీకి తీరని లోటు: ఎమ్మెల్యే బాలు నాయక్



**లోకల్ గైడ్ న్యూస్, దేవరకొండ:** దేవరకొండ మండలం గొట్టిముక్కల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పిరాటి ఆంజనేయులు గౌడ్ మృతి చెందారు. విషయం తెలుసుకున్న దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ మంగళవారం ఆయన స్వగృహానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం ఆంజనేయులు గౌడ్ భౌతికకాయానికి పూలమాల వేసి, కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ, పిరాటి ఆంజనేయులు గౌడ్ కాంగ్రెస్ పార్టీకి నిబద్ధతతో పనిచేసిన సీనియర్ నాయకుడని అన్నారు. పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ కార్యకర్తలకు, గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ తనదైన సేవలందించారని గుర్తు చేశారు. ఇలాంటి చురుకైన నాయకుడిని కోల్పోవడం కాంగ్రెస్ పార్టీకి, గొట్టిముక్కల గ్రామానికి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. ఆంజనేయులు గౌడ్ కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మారుపాకుల సురేష్ గౌడ్, గ్రామ సర్పంచ్ ఎరుకల పార్వతి వెంకటేష్, కడారి అయ్యన్న, జటావత్ లక్ష్మిపతి, కిన్నెర హరికృష్ణ, ముకురోజు రాజు, ఎరుకల వెంకటయ్య, దేపా జగత్ రెడ్డి, ఈదుల నర్సిరెడ్డి, దేపా మధుసూదన్ రెడ్డి, యెషమోని మల్లేష్, జరుపుల రతన్, చాట్ల శ్రీనుతో పాటు గ్రామస్తులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎస్ఎల్బీసీపై సీఎం రేవంత్ రెడ్డి పిచ్చి కూతలు మానుకోవాలి

- మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్

రేవంత్ రెడ్డి సిగ్గు, మానం, మర్యాద వదిలి అబద్ధాల్లో ఆల్ ఇండియా రికార్డు సృష్టిస్తున్నారు

30 టీఎంసీలకు బదులు 1 టీఎంసీతో డిండి రైతులను మోసం చేస్తున్నారు



**దేవరకొండ కొండమల్లేపల్లి(లోకల్ గైడ్ న్యూస్):** ఎస్ఎల్బీసీ ప్రాజెక్టుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న వ్యాఖ్యలు పూర్తిగా వాస్తవాలను వక్రీకరించేలా ఉన్నాయని, తప్పుడు ప్రచారం వెంటనే మానుకోవాలని దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ తీవ్రంగా హెచ్చరించారు. మంగళవారం కొండమల్లేపల్లి పట్టణంలోని పాల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి సిగ్గు, మానం, మర్యాద అన్నీ విడిచిపెట్టి అబద్ధాల ప్రచారంలో ఆల్ ఇండియా రికార్డు సృష్టిస్తున్నారని ధ్వజమెత్తారు. ఉమ్మడి రాష్ట్రంలో 2004లో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలోనే టన్నెల్-1, టన్నెల్-2 పనులు ప్రారంభమయ్యాయని, రూ.1968 కోట్లతో టెండర్లు పిలిచి టన్నెల్ బోరింగ్ మిషన్ ద్వారా పనులు చేపట్టారని, 2014 నాటికి కిలోమీటర్ల మేర టన్నెల్ పనులు పూర్తయ్యాయని గుర్తు చేశారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత కూడా ఎస్ఎల్బీసీ పనులను పూర్తి చేసేందుకు అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేసిందన్నారు.

10 కి.మీ కూడా తవ్వలేదనడం పచ్చి అబద్ధం:

ఎస్ఎల్బీసీ దగ్గర 10 కి.మీ కూడా తవ్వలేదని సీఎం చెప్పడం పచ్చి అబద్ధమని, ఎస్ఎల్బీసీ దగ్గర పిచ్చి కూతలు కూస్తున్నారని మండిపడ్డారు. ఎస్ఎల్బీసీని నెవర్ ఎండింగ్ ప్రాజెక్టుగా కావాలనే చేసింది ఎవరు? 1983 నుండి 2014 వరకు, ముఖ్యంగా 2005 నుండి 2014 వరకు అధికారంలో ఉన్నది కాంగ్రెస్ ప్రభుత్వాలే కదా, అప్పుడు ఎందుకు ముందుకు పోలేదని ప్రశ్నించారు. గత పాపం అంతా కాంగ్రెస్ దేనన్నారు.

డిండి రైతులకు తీరని అన్యాయం:

శ్రీశైలం నుండి నీటిని లిఫ్ట్ ద్వారా తరలించి మహబూబ్ నగర్ కు 1.5 టీఎంసీ, నల్గొండకు 0.5 టీఎంసీ ఇవ్వడం అన్యాయమన్నారు. 2025 జనవరి 10-22 లో ముఖ్యమంత్రి గాలిపై ప్రకటించిన తీరుతో పేదలకు సాగు, తాగు నీరు దక్కడం లేదన్నారు. ఎస్సీఏఆర్ రిజర్వాయర్ లో నీటి లెవల్ ం440.00 నుండి ం436.70 కు పడిపోతే కేవలం 1.0 టీఎంసీ మాత్రమే మిగులుతుందని, డిండికి కావాల్సింది 7 టీఎంసీలు కాగా 8 టీఎంసీలు (7ం1) మాత్రమే ఇస్తే 30 టీఎంసీలకు బదులు 8-10 వేల కోట్ల ఖర్చు వృథా అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే ం436.70 వద్ద నీరు తీసుకునే నిర్ణయాన్ని వెనక్కి తీసుకుని పాత లెవల్ ం440.00 లోనే నీటిని తరలించాలని డిమాండ్ చేశారు.

కేఎల్ఐ ద్వారా డిండిని నింపిన ఘనత కేసీఆర్ దే:

కేఎల్ఐ ద్వారా డిండి ప్రాజెక్టును నింపిన ఘనత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కుతుందన్నారు. కేసీఆర్ హయాంలో సాగునీటి ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇచ్చి రైతుల పొలాలకు నీరు అందించారని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం డిండి ప్రాజెక్టు, ఆయకట్టు రైతుల సమస్యలను పట్టించుకోవడం లేదని ఆరోపించారు. డిండి ప్రాజెక్టును కేఎల్ఐ ద్వారా వెంటనే నింపి ఆయకట్టు రైతులను ఆదుకోవాలన్నారు. నాగార్జున సాగర్ కు చుక్క నీరు రాకుండా పోతిరెడ్డిపాడు ద్వారా నీటిని తరలించడం ఏమిటని ప్రశ్నించారు. నాగార్జున సాగర్ నిండేంత వరకు పోతిరెడ్డిపాడు ద్వారా నీటిని తరలించడానికి వీల్లేదని స్పష్టం చేశారు. ఎస్ఎల్బీసీకి సంబంధించిన పనులు, నిధులు, టన్నెల్ పురోగతిపై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రమావత్ దాస్రు నాయక్, సర్పంచులు రమావత్ తులిసీరామ్, కావటి వెంకటేష్, రమావత్ దీప్లా నాయక్, రావుల వెంకటయ్య, గుండెబోయిన లింగం యాదవ్, రమావత్ శ్రీను, రావుల సత్యనారి, పంది హరికృష్ణ, తోటపల్లి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## యుద్ధరహిత ప్రపంచం.. మానవాళి మనుగడే లక్ష్యం.

అక్టోబర్ 10న నల్లగొండలో ఏఐపిఎస్ఓ జిల్లా 4వ మహాసభ.




**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.లోకల్ గైడ్. :** ప్రపంచ శాంతి కోసం ప్రజలంతా ఐక్యంగా గొంతెత్తి, యుద్ధాలను నిలిపివేసి శాంతిని నెలకొల్పేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని లిఅఖిల భారత శాంతి సంఘీభావ సంఘం జిల్లా సమన్వయ ప్రధాన కార్యదర్శి జిల్లా యాదయ్య పిలుపునిచ్చారు. అక్టోబర్ 10న నల్లగొండలో నిర్వహించనున్న ఏఐపిఎస్ఓ జిల్లా 4వ మహాసభను జయప్రదం చేయాలని కోరుతూ మంగళవారం మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో కరపత్రాన్ని విడుదల చేసి మాట్లాడారు. ప్రపంచ శాంతి అనేది ఆకాశం నుంచి దిగుమతి చేసుకునే వస్తువు కాదని, మానవులంతా ఐక్యంగా, చైతన్యవంతంగా పోరాడి సాధించుకోవాల్సిన హక్కు అని అన్నారు. యుద్ధాలు మానవాళికి తీవ్ర నష్టాన్ని కలిగించడంతో పాటు దేశాల అభివృద్ధిని కూడా వెనక్కి నెడుతున్నాయని పేర్కొన్నారు. ఏఐపీఎస్ఓ జిల్లా అధ్యక్షవర్గ సభ్యులు అనంతుల శంకరయ్య, కట్టా వెంకట్‌రెడ్డి, గుర్రం వెంకట్‌రెడ్డిలు మాట్లాడుతూ యుద్ధాలు మారణహోమానికి, విధ్వంసానికి దారితీస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. యుద్ధాల కారణంగా అనేక కుటుంబాలు ఛిన్నాభిన్నమవుతున్నాయని, ప్రజలు నిరాశ్రయులవుతున్నారని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా శాంతి నెలకొల్పేందుకు ప్రజాస్వామ్యవాదులు, మేధావులు, విద్యార్థులు, యువతతో పాటు ప్రజలంతా ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ప్రపంచ శాంతితో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కంకణబద్ధులు కావాలని వారు కోరారు. వాయు, నీరు, భూమి కాలుష్యం పెరుగుతుండటంతో పర్యావరణ సమతుల్యత దెబ్బతింటోందని తెలిపారు. ప్రకృతి పరిరక్షణకు సమష్టి కృషి అవసరమని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో అక్టోబర్ 10న నల్లగొండ జిల్లా పరిషత్ కార్యాలయం వెనుక ఉన్న పి ఆర్ టి యు టి ఎస్ భవనంలో ఏఐపిఎస్ఓ నల్లగొండ జిల్లా 4వ మహాసభ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ మహాసభకు ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, ఏఐపిఎస్ఓ రాష్ట్ర సమన్వయ ప్రధాన కార్యదర్శి కె.వి.ఎల్., నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్‌రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారని తెలిపారు. ప్రపంచ శాంతిని కోరుకునే ప్రతి ఒక్కరూ మహాసభకు హాజరై జయప్రదం చేయాలని ఏఐపిఎస్ఓ నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శాంతి సంఘం నాయకులు శ్యామల నాగసేన రెడ్డి,కోమటిరెడ్డి ప్రద్యుమ్నారెడ్డి, బుక్క ఈశ్వరయ్య,కస్తాల వెంకన్న,ముండ్ల ముత్యాలు, తెల్లగమళ్ల దశరథ,తదితరులు పాల్గొన్నారు.

## మియాపూర్, మక్తా మహబూబ్ పేట్ డివిజన్లలో వన్ డే వన్ వార్డ్ కార్యక్రమం

-డీకే ఎన్ క్లేవ్ తో సహా పలు ప్రాంతాలలో క్షేత్రస్థాయి తనిఖీలు నిర్వహించిన మియాపూర్ డీసీ



**శేరిలింగంపల్లి, అక్టోబర్ 06 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ):** మియాపూర్ డివిజన్ (వార్డు 240), మక్తా మహబూబ్ పేట్ డివిజన్ (వార్డు 241) లలో సోమవారం వన్ డే వన్ వార్డ్ (ఓడిఓడబ్ల్యు) సమీక్షా సమావేశం క్షేత్రస్థాయి తనిఖీలు నిర్వహించారు. మియాపూర్ సర్కిల్ ఉప కమిషనర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్, ఘన వ్యర్థాల నిర్వహణ, పట్టణ ప్రణాళిక, పట్టణ జీవవైవిధ్యం, పశు వైద్య శాఖ, ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు. డీకే ఎన్ క్లేవ్ తో పాటు ఇతర ప్రాంతాలలో పర్యటించి సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక మాజీ కార్పొరేటర్, రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు కూడా తనిఖీల్లో పాల్గొని తమ డివిజన్లలో ఉన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. రోడ్లు, డ్రైనేజీ, పారిశుధ్యం, వీధి దీపాలు, మంచినీటి సరఫరా తదితర అంశాలపై అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపారు. ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని, పెండింగ్ లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులను డీసీ ఆదేశించారు. వన్ డే వన్ వార్డ్ కార్యక్రమం ద్వారా ప్రతి వార్డులోని సమస్యలను గుర్తించి పరిష్కరించడమే లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమం నిరంతరం కొనసాగుతుందని, ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే తమ ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.

## ట్రాఫిక్ ఉల్లంఘనలపై పోలీసుల స్పెషల్ డ్రైవ్



**పెద్దపల్లి, అక్టోబర్ 6:(లోకల్ గైడ్ ) :** పెద్దపల్లి పట్టణంలో ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వాహనదారులపై ట్రాఫిక్, సివిల్ పోలీసులు సంయుక్తంగా స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ట్రాఫిక్ సీఐ శ్రీనివాస్, టౌన్ ఎస్ఐ నరేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ప్రత్యేక తనిఖీల్లో వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించకుండా వాహనాలు నడిపే వారిని గుర్తించి, నిబంధనల ప్రకారం చర్యలు తీసుకున్నారు. ముఖ్యంగా హెల్మెట్ ధరించకపోవడం, వాహనాలకు సంబంధించిన పత్రాలు లేకపోవడం, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించడం వంటి అంశాలపై పోలీసులు దృష్టి సారించారు. ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ.. వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని సూచించారు. వాహనాలు నడిపేటప్పుడు నిర్లక్ష్యం చేయకుండా రోడ్డు భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. పట్టణంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, రోడ్డు ప్రమాదాల నివారణ, ప్రజల భద్రతే లక్ష్యంగా ఇలాంటి ప్రత్యేక తనిఖీలు కొనసాగుతాయని పోలీసులు తెలిపారు. పోలీసుల స్పెషల్ డ్రైవ్‌తో వాహనదారుల్లో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన పెరిగింది.

## 2030 నాటికి రోడ్డు ప్రమాద మరణాలను 50% తగ్గించేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేయవలసిన అవసరం ఉంది.

నాణ్యత ప్రమాణాలు రూపొందించడం మాత్రమే కాకుండా వాటిని క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేసి సురక్షితమైన రహదారులు నిర్మించడమే లక్ష్యం.

రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి .



**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ :** గుజరాత్‌లోని ఏక్తానగర్‌లో జరుగుతున్న చింతన్ శివిర్--2026లో " డిసిగ్నింగ్ సేఫ్ హైవేస్ -- ఫ్రమ్ స్టాండర్డ్స్ టు ఇంప్లిమెంటేషన్ " అంశంపై నిర్వహించిన ప్యానెల్ డిస్కషన్‌కు రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అధ్యక్షత వహించారు. ప్రమాణాలు రూపొందించడం మాత్రమే కాకుండా, వాటిని క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేసి సురక్షితమైన రహదారులను నిర్మించడమే లక్ష్యంగా ఉండాలని మంత్రి స్పష్టం చేశారు. 2030 నాటికి రోడ్డు ప్రమాద మరణాలను 50 శాతం తగ్గించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. బ్లాక్ స్పాట్లను గుర్తించడంతో ఆగకుండా శాశ్వత ఇంజినీరింగ్ పరిష్కారాలు చూపాలని, డిజైన్ నుంచి నిర్మాణం, నిర్వహణ వరకు ప్రతి దశలో రహదారి భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. హైదరాబాద్--విజయవాడ నేషనల్ హైవే -65పై పెరుగుతున్న ప్రమాదాలు, ట్రాఫిక్ రద్దీపై ఆందోళన వ్యక్తం చేసిన మంత్రి, ప్రస్తుత 4 లేన్ రహదారిని 6ం2 లేన్లుగా అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ అంశాన్ని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ దృష్టికి తీసుకెళ్లామని, త్వరలో పనులు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రోడ్డు భద్రత ఆడిట్లను నిరంతర ప్రక్రియగా కొనసాగించాలని, అవసరమైతే స్వతంత్ర రోడ్డు భద్రత నిపుణుల వ్యవస్థ లేదా ' రోడ్ సేఫ్టీ అంబుడ్స్ మాన్, ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని సూచించారు. "ఎన్ని కిలోమీటర్ల రహదారి నిర్మించామన్నది కాదు.. ఎన్ని ప్రాణాలను కాపాడామన్నదే ముఖ్యం." సురక్షితమైన రహదారుల కోసం కేంద్రం, రాష్ట్రాలు కలిసి పనిచేసి, ప్రతి ప్రయాణాన్ని మరింత సురక్షితంగా మార్చాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పిలుపునిచ్చారు.

## హైదరాబాద్--రంగారెడ్డి మహబూబ్‌నగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్ల నమోదు ప్రక్రియ వేగవంతం

బీఆర్ఎస్ వికారాబాద్ మున్సిపల్ 14 కౌన్సిలర్ జ్యోతి సురేష్ పిలుపు




**లోకల్ గైడ్, వికారాబాద్ జిల్లా బ్యూరో :** హైదరాబాద్--రంగారెడ్డి--మహబూబ్‌నగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గ పరిధిలోని అర్హులైన పట్టభద్రులందరూ తమ ఓటును తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని బీఆర్ఎస్ వికారాబాద్ 14 వార్డు కౌన్సిలర్ మంచన్ పల్లి జ్యోతి సురేష్ పిలుపునిచ్చారు. రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకోవాలంటే అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ముందుగానే ఓటు నమోదు (ఎన్రోల్మెంట్) ప్రక్రియను పూర్తి చేసుకోవాలని ఆమె సూచించారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమైనదని, పట్టభద్రులు తమ ఓటును నిర్లక్ష్యం చేయకుండా నమోదు చేసుకుని, భవిష్యత్ ఎన్నికల్లో తమ అభిప్రాయాన్ని బలంగా వినిపించాలని కోరారు. అర్హత కలిగిన పట్టభద్రులు తమకు సంబంధించిన విద్యా అర్హత పత్రాలను, ఇతర వివరాలను సిద్ధంగా ఉంచుకుని, ఎన్నికల సంఘం సూచించిన నిబంధనల ప్రకారం ఓటు నమోదు ప్రక్రియను పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. "పట్టభద్రుల ప్రతి ఓటూ విలువైనదే మీ ఓటు హక్కును నమోదు చేసుకోండి, ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయండి" అని ఈ సందర్భంగా మంచన్ పల్లి జ్యోతి సురేష్ పేర్కొన్నారు.

## రుదైన సర్జరీ నిర్వహించిన స్వప్న నర్సింగ్ హోమ్ డాక్టర్స్






**ఆదిలాబాద్ లోకల్ గైడ్ అక్టోబర్ :** మన స్వప్న మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మల్ లో జగిత్యాల్ జిల్లా ఇబ్రహీంపట్నం మండలం ఎర్ధండి గ్రామానికి చెందిన ఒక మహిళ తీవ్ర కడుపు నొప్పితో బాధపడుతు స్వప్న హాస్పిటల్ కి రావడం జరిగింది. డాక్టర్ శశికాంత్ (ఎం ఎస్ సర్జన్ ) మరియు డాక్టర్ అశోక్ (యూరోలాజిస్ట్ ) పేషెంట్ ని పరిక్షించి జు-ఖఖదీ స్కానింగ్ చేయించడం జరిగింది. రిపోర్ట్ ఆధారంగా ఆ మహిళ మూత్రసంచిలో అనేక రాళ్లు కూడా ఉన్నట్టు గుర్తించారు. వెంటనే డాక్టర్ అశోక్ సర్జరీ చేసి ఆ మహిళ మూత్రసంచిలో నుండి 119 రాళ్లను కూడా విజయవంతంగా తొలగించడం జరిగింది. ఈ సర్జరీని ఆరోగ్య శ్రీ సౌకర్యంలో ఉచితంగా చేయడం జరిగింది.

## అర్హులైన దివ్యాంగులందరికీ సదరం పత్రాలు అందించాలి

జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా.



**ఆదిలాబాద్ లోకల్ గైడ్ అక్టోబర్ (నిర్మల్) :** అర్హులైన దివ్యాంగులందరికీ సదరం ధ్రువీకరణ పత్రాలు అందించేలా అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో సదరం ధ్రువీకరణ పత్రాల జారీపై సంబంధిత అధికారులతో కలిసి కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఇప్పటివరకు నిర్వహించిన శిబిరాలు, జారీ చేసిన సదరం సర్టిఫికెట్లు, పెండింగ్ సంఖ్య, తదితర వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎప్పటికప్పుడు సదరం శిబిరాలు నిర్వహించి, అర్హులకు పారదర్శకంగా సదరం పత్రాలు అందజేయాలన్నారు. దివ్యాంగులకు ఇబ్బందులు కలగకుండా ప్రక్రియను నిర్వహించాలన్నారు. సదరం శిబిరం వద్ద అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించాలన్నారు. వెయిటింగ్ లిస్టులో ఉన్న దివ్యాంగులకు శిబిరాల నిర్వహణ తేదీ, సమయం వివరాలు ముందుగానే అందజేయాలని అన్నారు. ఈ సమావేశంలో డిఆర్డిఓ విజయలక్ష్మి, జిల్లా ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి పర్యవేక్షకులు గోపాల్ సింగ్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కట్ట మైసమ్మ దేవాలయంలో స్వర్ణామృత ప్రాశన ఔషధ వితరణ కార్యక్రమం

-డాక్టర్ హెడ్గేవార్ శత జయంతి సేవా సమితి ఆధ్వర్యంలో చిన్నారులకు ఉచితంగా స్వర్ణ బిందువులు

**శేరిలింగంపల్లి, అక్టోబర్ 06 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ):** డాక్టర్ హెడ్గేవార్ శత జయంతి సేవా సమితి ఆధ్వర్యంలో స్వర్ణామృత ప్రాశన ఔషధ వితరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. శేరిలింగంపల్లిలోని శ్రీ కట్ట మైసమ్మ మహాలక్ష్మి దేవాలయ ప్రాంగణంలో సోమవారం 2026 అక్టోబర్ 05) సాయంత్రం 6 గంటలకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. అప్పుడే పుట్టిన పిల్లల నుండి 16 సంవత్సరాల వయస్సు వరకు ఉన్న చిన్నారులకు ప్రతి నెల పుష్యమి నక్షత్రం రోజున స్వర్ణామృత ప్రాశన ఇవ్వడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. "స్వర్ణామృత ప్రాశన ఉపయోగాలు" రోగ నిరోధక శక్తిని పెంచుతుంది, జ్ఞాపకశక్తి, గ్రహణ శక్తిని మెరుగుపరుస్తుంది, శరీర కాంతిని పెంచుతుంది, జలుబు, దగ్గు, జ్వరం వంటి సీజనల్ వ్యాధుల నుండి రక్షిస్తుంది, శారీరక, మానసిక ఎదుగుదలకు తోడ్పడుతుంది. కనీసం 6 నెలల పాటు వాడితే మంచి ఫలితాలు ఉంటాయని వైద్యులు సూచించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వార్డు మెంబర్ జంగం గౌడ్ పాల్గొనగా, సేవా కార్యక్రమంలో రమేష్, శివ, భరత్ రెడ్డి, శ్రీకాంత్, మనోహర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఆశాలకు రూ.18 వేలు ఇవ్వకపోతే నిరవధిక సమ్మె : గోనే యువరాజు



**నర్సంపేట, అక్టోబర్ 07 (లోకల్ గైడ్):** ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం ఆశా వర్కర్లకు నెలకు రూ.18 వేల ఫిక్స్డ్ వేతనం వెంటనే ఇవ్వాలని దీ=ఖ వరంగల్ జిల్లా అధ్యక్షుడు గోనే యువరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో నిరవధిక సమ్మెకు దిగుతామని హెచ్చరించారు.ఆశా డే సందర్భంగా పలు ౹ాౕజలను సందర్శించి ఆశాలతో సమావేశమైన ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తయినా ఒక్క హామీ నెరవేరలేదని విమర్శించారు. గత ప్రభుత్వం ఆశాలను ౹ా=జ పరిధిలోకి తీసుకువస్తే, ఈ ప్రభుత్వం ఇప్పటివరకు ౹ా=జ ప్రకటించలేదన్నారు.ప్రభుత్వ ఉద్యోగులకు రెండు ణూాలు ప్రకటించిన ప్రభుత్వం, ణూాలు లేని ఆశాలు, స్కీం వర్కర్లు, కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు ఎలా పెంచుతుందని ప్రశ్నించారు. జాబ్ చార్ట్లో లేని పనులు చేయిస్తూ, సబ్ సెంటర్ డ్యూటీల పేరుతో కొందరు మెడికల్ అధికారులు ఒత్తిడి చేస్తున్నారని, ూచీజ టార్గెట్ల పేరుతో వేధింపులు ఆపాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆశల యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కలవాల లలిత, ప్రధాన కార్యదర్శి సంధ్య, నాయకురాళ్లు సుజాత, రమ, రజిత, రమ్య, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.ంది

## విద్యార్థుల అవసరాలకు అండగా 18వ వార్డు కౌన్సిలర్ కొలిపాక సంపత్

తెనుగువాడ ప్రభుత్వ పాఠశాలకు సౌండ్ బాక్స్ బహూకరణ




**పెద్దపల్లి, అక్టోబర్ 06 :(లోకల్ గైడ్ ) :** పెద్దపల్లి పట్టణంలోని 18వ వార్డు తెనుగువాడ ప్రభుత్వ పాఠశాలకు 18వ వార్డు కౌన్సిలర్ కొలిపాక సంపత్ సౌండ్ బాక్స్ను బహూకరించారు. పాఠశాలలో నిర్వహించే ప్రార్థనలు, సమావేశాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, ఇతర కార్యక్రమాలకు ఉపయోగపడేలా సౌండ్ బాక్స్ను అందజేశారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ కొలిపాక సంపత్ మాట్లాడుతూ, విద్యార్థుల అవసరాలను దృష్టిలో పెట్టుకుని పాఠశాల అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ అందిస్తానని తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. పాఠశాలకు అవసరమైన మరిన్ని సౌకర్యాల కోసం కూడా తన వంతు సహకారం అందిస్తానని పేర్కొన్నారు.సౌండ్ బాక్స్ను బహూకరించిన కౌన్సిలర్ కొలిపాక సంపత్కు ప్రధానోపాధ్యాయురాలు శ్రీలత కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాల అవసరాలను గుర్తించి సౌండ్ బాక్స్ అందించడం పట్ల ఆమె సంతోషం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు కూడా కౌన్సిలర్కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ చైర్మన్ కొలిపాక నర్సయ్య, గంగుల సతీష్, భూతగడ్డ తిరుపతి, వేల్పుల రాజేశం, మౌటం శంకర్, ఆశాలు, వేల్పుల సంతోష్, గంగుల సంతోష్, కొలిపాక రాము, కొలిపాక గంగారాజు తదితరులు పాల్గొన్నారు.

## రూ.2.5 కోట్లతో నర్సంపేట మినీ స్టేడియం అభివృద్ధి: వేముల సాంబయ్య గౌడ్




**నర్సంపేట, అక్టోబర్ 06 (లోకల్ గైడ్):** నర్సంపేట పట్టణంలోని మినీ స్టేడియం అభివృద్ధికి రూ.2.5 కోట్ల నిధులు మంజూరు చేసేందుకు రాష్ట్ర యువజన, క్రీడా శాఖ మంత్రి వాకటి శ్రీహరి సుముఖత వ్యక్తం చేశారని మున్సిపాలిటీ మాజీ ఫ్లోర్ లీడర్, డీసీ వైస్ ప్రెసిడెంట్ వేముల సాంబయ్య గౌడ్ తెలిపారు.ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కోరిక మేరకు మంత్రి నిధులు ఇచ్చేందుకు అంగీకరించారని, ఎమ్మెల్యే ఆదేశాలతో ఆర్ అండ్ బీ ఏఈ సందీప్ కుమార్ తో కలిసి స్టేడియాన్ని పరిశీలించి అంచనాలు వేయించినట్లు ఆయన తెలిపారు.అభివృద్ధి పనుల్లో భాగంగా 500 మీటర్ల రన్నింగ్ ట్రాక్, 200 మీటర్ల ట్రాక్, రెండు ఓపెన్ జిమ్లు, క్రికెట్ పిచ్, వాలీబాల్, ఖోఖో కోర్టులు, 10 టాయిలెట్స్, 30 ఫీట్ల వెడల్పుతో వేదిక, గ్యాలరీ మెట్లు, ఆర్ఓ వాటర్ ప్లాంట్, ఇండోర్ జిమ్, జీ౦1 తో 18 రూముల కాంప్లెక్స్, 10 ఫ్లడ్ లైట్ పోల్స్ తదితర పనులు చేపడతామన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దండెం రతన్ కుమార్, మండరాజు గౌడ్, చీూఖ× ప్రెసిడెంట్ కటారి ఉత్తమ్,౹ాజులు మహేష్, అశోక్, క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే లక్ష్యం

మాతా-శిశు ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి: జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్..

**( లోకల్ గైడ్. 6 కామారెడ్డి ప్రతినిధి ) :** కామారెడ్డి: జిల్లాలో ప్రజలందరికీ నాణ్యమైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ఆదేశించారు. మాతా-శిశు ఆరోగ్య పరిరక్షణ, వ్యాధుల నివారణలో ఎలాంటి నిర్లక్ష్యం వహించరాదని స్పష్టం చేశారు.మంగళవారం కామారెడ్డి కలెక్టరేట్లో నిర్వహించిన వైద్య ఆరోగ్య శాఖ సమీక్షా సమావేశంలో ఏప్రిల్ నుంచి ఆగస్టు 2026 వరకు శాఖ సాధించిన ప్రగతిని జిల్లా కలెక్టర్ సమీక్షించారు.జిల్లాలో అసంక్రమిత వ్యాధుల గుర్తింపు పరీక్షల్లో 88 శాతం ప్రగతితో రాష్ట్రంలో రెండో స్థానం సాధించడం అభినందనీయమన్నారు. రక్తపోటు నియంత్రణలో 54 శాతం, మధుమేహ నియంత్రణలో 58 శాతం ప్రగతి నమోదైనట్లు తెలిపారు. ఈ-సంజీవని ద్వారా ఆగస్టు నెలలో 36,916 టెలి వైద్య సంప్రదింపులు నిర్వహించి రాష్ట్రంలో మూడో స్థానంలో నిలవడం అభినందనీయమన్నారు.జిల్లాలో సి-సెక్షన్ ప్రసవాల శాతం 67.5 శాతంగా ఉండటంపై కలెక్టర్ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో 52.7 శాతం, ప్రైవేటు ఆసుపత్రుల్లో 87 శాతం సి-సెక్షన్లు జరుగుతున్నందున అనవసర శస్త్రచికిత్సలను నివారించేందుకు ప్రైవేటు ఆసుపత్రుల్లో తప్పనిసరిగా సి-సెక్షన్ ఆడిట్ నిర్వహించాలని ఆదేశించారు.



కామారెడ్డి ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో ప్రాథమిక సి-సెక్షన్ కేసుల్లో ప్రతి కేసుకు పార్టోగ్రామ్ను సమర్థవంతంగా అమలు చేసి, అవసరమైన సందర్భాల్లో రెండో వైద్య అభిప్రాయం తీసుకోవాలని సూచించారు.గర్భిణుల్లో రక్తహీనత నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, జిల్లాలో గుర్తించిన 4,213 మంది అధిక ప్రమాద గర్భిణులపై నిరంతర పర్యవేక్షణ, అనుసరణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పెద్దకొడప్గల్, బాన్సువాడ, కామారెడ్డి ప్రాంతాల్లో వెనుకబడిన ఆరోగ్య సూచికల మెరుగుదలకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని సూచించారు.బాలికల్లో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణకు ఉద్దేశించిన హెచ్పీవీ టీకా కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ఇంకా టీకా పొందని 5,451 మంది బాలికలకు పాఠశాలల వారీగా కార్యాచరణ రూపొందించి టీకాలు అందించాలని సూచించారు.డెంగ్యూ, టైఫాయిడ్ తదితర సీజనల్ వ్యాధుల నియంత్రణకు పంచాయతీరాజ్, పురపాలక శాఖలతో సమన్వయం చేసుకుని విస్తృతంగా పారిశుధ్య



చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజల్లో మరింత నమ్మకం కలిగేలా వైద్యులు, వైద్య సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తూ మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సూచించారు.వైద్య సేవలకు సంబంధించి ఏవైనా అవసరాలు, సమస్యలు లేదా అదనపు సమాచారం కోసం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి (డీఎంహెచ్ఓ)ను సంప్రదించాలని అధికారులు సూచించారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎన్ వై గిరి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి వెంకట్, కామారెడ్డి ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు, బాన్సువాడ సూపరింటెండెంట్ శ్రీనివాస్, బీడబ్ల్యూఓ వెంకటేశ్వర్లు, వైద్యులు, అధికారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు

నిజమైన లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత పాటించాలి

ప్రభుత్వ భూముల పరిరక్షణకు పటిష్ట చర్యలు

జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

**ఆదిలాబాద్ లోకల్ గైడ్ అక్టోబర్ నిర్మల్ :** అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో పూర్తి పారదర్శకత పాటిస్తూ, నిజమైన అర్హులకే ప్రభుత్వ ప్రయోజనం అందేలా క్షేత్రస్థాయిలో సమగ్ర పరిశీలన చేపట్టాలని సూచించారు. మంగళవారం ఖానాపూర్ పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో స్థానిక శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్తో కలిసి కలెక్టర్ భవేశ్ మిశ్రా సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, ప్రభుత్వ భూముల పరిరక్షణ, ప్రజా సమస్యల పరిష్కారం తదితర అంశాలపై సమీక్షించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులైన వారికే అందేలా అధికారులు బాధ్యతతో వ్యవహరించాలని కలెక్టర్ సూచించారు. లబ్ధిదారులను ఎంపిక చేసే ముందు క్షేత్రస్థాయిలో పూర్తి స్థాయిలో పరిశీలన నిర్వహించి, అర్హతలను నిర్ధారించిన తర్వాతే ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు



అందించాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో లబ్ధిదారులు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి పరిష్కరించాలని, నిర్మాణ పనులు వేగంగా జరిగేలా సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని అన్నారు. ఇళ్ల నిర్మాణానికి సంబంధించి వివిధ శాఖల మధ్య సమన్వయం ఉండాలని సూచించారు. ప్రభుత్వ భూములు, ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా రెవెన్యూ, మున్సిపల్ అధికారులు పటిష్ట చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ఇప్పటికే అన్యాక్రాంతమైన ప్రభుత్వ భూములపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల నుంచి వచ్చే భూ సంబంధిత సమస్యలను పరిశీలించి, అర్హత మేరకు పరిష్కరించాలని అన్నారు.మున్సిపల్, రెవెన్యూ, పంచాయతీరాజ్ తదితర శాఖల అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటూ స్థానిక సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు.ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ మాట్లాడుతూ, అధికారులు ప్రజల సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పనిచేయాలని సూచించారు. ప్రభుత్వ భూములు, ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా పరిరక్షించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ప్రభుత్వ భూముల ఆక్రమణలపై సమగ్ర విచారణ చేపట్టి, నిబంధనల మేరకు చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా అందే ఫలాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా చూడాలని, లబ్ధిదారుల ఎంపికలో ఎలాంటి అవకతవకలకు తావులేకుండా పారదర్శకత పాటించాలని అన్నారు. ముఖ్యంగా స్థానిక గిరిజనులు ఎదుర్కొంటున్న భూ సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో లబ్ధిదారులకు ఎదురవుతున్న సమస్యలను సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పరిష్కరించాలని, అర్హులైన పేదలకు సొంతింటి కలను సాకారం చేసే దిశగా పనిచేయాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ సమావేశంలో ఇన్చార్జ్ అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రాథోడ్ రమేష్, ఆర్డీవో దేవీదాస్, డీవైఎస్వో శ్రీకాంత్ రెడ్డి, తహసీల్దార్లు సుజాత, ఖాజా మొయినుద్దీన్, ఎంపీడీవో రాధా రాథోడ్, మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకొని ప్రణాళికాబద్ధంగా చదవాలి...

జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

ప్రతి అంశాన్ని అర్థం చేసుకొని చదివితేనే ఉన్నత లక్ష్యాలను సాధించగలరు

ప్రథమ సంవత్సరం బైపీసీ విద్యార్థులకు కలెక్టర్ టీచర్ వలే మార్గదర్శనం

విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలి

సింగరేణి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం, అక్టోబర్ - 06: లోకల్ గైడ్:** పరీక్షల్లో మార్కులు సాధించడం మాత్రమే లక్ష్యంగా కాకుండా, చదివే ప్రతి అంశాన్ని అర్థం చేసుకొని జ్ఞానాన్ని పెంచుకోని, స్పష్టమైన లక్ష్యం, క్రమశిక్షణతో కూడిన చదువు, నిరంతర సాధనతో ప్రతి విద్యార్థి తన కలలను సాకారం చేసుకోవచ్చు అని కలెక్టర్ దివాకర టిఎస్



తెలిపారు.సింగరేణి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, జూనియర్ కళాశాలలను జిల్లా కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యాలయంలో కొనసాగుతున్న అదనపు నూతన భవన నిర్మాణ పనులను పరిశీలించి, పనుల పురోగతిపై సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్, పనులను నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా చేపట్టాలని, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. విద్యాలయ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని, పిచ్చి మొక్కలు, చెత్తాచెదారం తొలగించి విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాలని సూచించారు.అనంతరం కలెక్టర్ తరగతి గదులను సందర్శించి విద్యార్థులతో నేరుగా మాట్లాడారు. వారి చదువు, విద్యా ప్రగతి, పాఠశాలలో అందుతున్న సౌకర్యాలు, వసతి, భోజనం తదితర అంశాలపై ఆరా తీశారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అడిగి తెలుసుకొని, ఏవైనా సమస్యలు ఉంటే ఉపాధ్యాయులు, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.ఇంటర్ ప్రథమ సంవత్సరం బైపీసీ విద్యార్థులతో కలెక్టర్ ప్రత్యేకంగా మాట్లాడారు. విద్యార్థుల ఇంగ్లీష్ పాఠ్యపుస్తకంలోని అభ్యాసన సామర్థ్యాన్ని పరిశీలించి, పాఠ్యాంశాలను కేవలం పరీక్షల కోసమే కాకుండా ప్రతి పదం, ప్రతి అంశాన్ని అర్థం చేసుకొని చదవాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ, విద్యార్థులు తమ భవిష్యత్ లక్ష్యాలను ఇప్పటి నుంచే నిర్దేశించుకొని, అందుకు అనుగుణంగా చదువుకు ప్రణాళిక రూపొందించుకోవాలని కలెక్టర్ సూచించారు. ముఖ్యంగా బైపీసీ విద్యార్థులు వైద్య విద్యను లక్ష్యంగా పెట్టుకున్నట్లయితే నీట్ పరీక్షకు ఇప్పటి నుంచే పద్ధతిగా సన్నద్ధం కావాలని తెలిపారు. పరీక్షలో ఎన్ని సబ్జెక్టులు ఉంటాయి, ఏయే అంశాలకు ఎంత ప్రాధాన్యత ఉంటుంది, ఎన్ని మార్కులు సాధించాల్సి ఉంటుంది వంటి విషయాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు.వైద్య విద్యతో పాటు ఫార్మసీ, ఇతర ఆరోగ్య రంగాలకు సంబంధించిన కోర్సులు, కెరీర్ అవకాశాలపై కూడా విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని అన్నారు. ఒక లక్ష్యం సాధ్యం కాకపోతే తదుపరి ప్రత్యామ్నాయ లక్ష్యం ఏమిటనే దానిపై కూడా ముందుగానే స్పష్టత కలిగి ఉండాలని సూచించారు. మొదట్లో చదివిన విషయాన్ని అర్థం చేసుకోవడంలో లేదా ఇతరులకు వివరించడంలో కొంత ఇబ్బంది ఉన్నప్పటికీ, నిరంతర సాధనతో కొన్ని నెలల్లోనే ఆ సామర్థ్యం పెరుగుతుందని తెలిపారు.ఏదైనా అంశం అర్థం కాకపోతే ఉపాధ్యాయులను అడిగి తెలుసుకోవాలని, అవసరమైతే అందుబాటులో ఉన్న ఇంటర్నెట్, డిజిటల్ వనరులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అయితే ఇంటర్నెట్ను కేవలం వినోదం కోసం కాకుండా విద్యాభ్యాసానికి ఉపయోగించుకోవాలని అన్నారు.విద్యార్థులు సమూహాలుగా కలిసి చదువుకోవాలని, ఒకరికి తెలిసిన విషయాన్ని మరొకరికి వివరించాలని కలెక్టర్ సూచించారు. ఇతరులకు ఒక అంశాన్ని బోధించే ప్రయత్నం చేసినప్పుడు ఆ అంశంపై తమకున్న అవగాహన కూడా మరింత బలపడుతుందని తెలిపారు.ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తున్న ఉచిత విద్య, వసతి, భోజనం, డిజిటల్ సదుపాయాలు, ఇంటర్నెట్ తదితర అవకాశాలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని కలెక్టర్ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట మండల ప్రత్యేక అధికారి ఆలేటి ప్రమీల, తహసీల్దార్ ఓరుగంటి వెంకటేశ్వర్లు, ఎంపీడీవో బానోతు పద్మ, సీడీపీవో కె.ఉమా, మండల విద్యాశాఖ అధికారి జయరాజు, నీటిపారుదల శాఖ డీఈ డి. వెంకట్ నాయక్, ఎంపీవో రాజేంద్రప్రసాద్తో పాటు వివిధ శాఖల అధికారులు ఉన్నారు.

## విద్యా హక్కులు.. సామాజిక న్యాయం కోసం ఛలో హైదరాబాద్ కు కదిలిన మాదిగ విద్యార్థులు

సిద్దిపేట మాదిగ విద్యార్థులు ఉస్మానియా యూనివర్సిటీలో "ఛలో హైదరాబాద్" కార్యక్రమానికి హాజరు

**సిద్దిపేట, అక్టోబర్ 6 (లోకల్ గైడ్ న్యూస్) :** విద్యా హక్కులు, సమాన అవకాశాలు, సామాజిక న్యాయం కోసం తమ గళాన్ని వినిపించేందుకు మాదిగ స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లాకు చెందిన విద్యార్థులు పెద్ద సంఖ్యలో హైదరాబాద్కు తరలివెళ్లారు. ఉస్మానియా యూనివర్సిటీలో నిర్వహిస్తున్న "ఛలో హైదరాబాద్" కార్యక్రమంలో పాల్గొనేందుకు విద్యార్థులు ఉత్సాహంగా బయలుదేరారు.ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ.. విద్యారంగంలో ప్రతి విద్యార్థికి సమాన అవకాశాలు కల్పించాలని, పేద, వెనుకబడిన వర్గాల విద్యార్థులకు మెరుగైన విద్యా సౌకర్యాలు



అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.మాదిగ స్టూడెంట్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు సామ్రాట్ ప్రకాష్ మాట్లాడుతూ.. విద్యార్థుల హక్కుల కోసం తమ సంఘం నిరంతరం పోరాడుతుందని అన్నారు. విద్యారంగంలో సమానత్వం సాధించడంతో పాటు ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందేలా ప్రభుత్వం తగిన అవకాశాలు కల్పించాలని కోరారు.సిద్దిపేట జిల్లా నుంచి పెద్ద సంఖ్యలో విద్యార్థులు హైదరాబాద్కు తరలివెళ్లడంతో కార్యక్రమానికి మంచి స్పందన లభించింది. విద్యార్థుల హక్కులు, సామాజిక న్యాయం, సమాన అవకాశాల కోసం ఐక్యంగా ముందుకు సాగుతామని నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా ఇన్చార్జ్ మంద కుమార్, జే.పీ. లత, జిల్లా ఉపాధ్యక్షులు లింగాల బాబు, లింగంపల్లి రాకేష్, కొలిమి మల్లేశం, మధు, రాజేష్ తదితర నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక

# పార్టీ సంస్థాగత బలోపేతంపై చంద్రశేఖర్ తివారితో తల్లోజు ఆచారి భేటీ

తెలంగాణలో పార్టీ కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా ప్రజల్లోకి తీసుకెళ్లడంపై చర్చ



**లోకల్ గైడ్ ఆమనగల్లు, అక్టోబర్ 6 :** తెలంగాణ భారతీయ జనతా పార్టీ సంస్థాగత ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ తివారిని జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు, బీజేపీ నేత తల్లోజు ఆచారి హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తెలంగాణలో పార్టీ సంస్థాగత బలోపేతం, కార్యకర్తల సమన్వయం, ప్రజా సమస్యలపై పోరాటం, పార్టీ కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా ప్రజల్లోకి తీసుకెళ్లే అంశాలపై చర్చించినట్లు తల్లోజు ఆచారి తెలిపారు. పార్టీ సిద్ధాంతాలకు నిబద్ధతతో పనిచేస్తూ కార్యకర్తలకు స్ఫూర్తిగా నిలుస్తున్న చంద్రశేఖర్ తివారి మార్గదర్శకత్వం పార్టీకి మరింత ఉపయోగకరంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. తెలంగాణలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కార్యకర్తలతో సమన్వయంతో పనిచేస్తామని తెలిపారు. పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తామని తల్లోజు ఆచారి పేర్కొన్నారు.

# అర్హత కలిగిన గ్రాడ్యుయేట్లు ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేసుకోవాలి

బీజేపీ నేత, జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి



**లోకల్ గైడ్ ఆమనగల్లు, అక్టోబర్ 6 :** మహబూబ్‌నగర్--రంగారెడ్డి--హైదరాబాద్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ నియోజకవర్గ పరిధిలో అర్హత కలిగిన ప్రతి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేసుకోవాలని బీజేపీ నేత, జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా తల్లోజు ఆచారి మాట్లాడుతూ 2023 నవంబర్ నాటికి డిగ్రీ లేదా దానికి సమానమైన డిప్లొమా పూర్తి చేసిన అర్హత కలిగిన గ్రాడ్యుయేట్లు ఫారం--18 ద్వారా గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేసుకోవచ్చని తెలిపారు. సెప్టెంబర్ 28 నుంచి నవంబర్ 6 వరకు ఓటరు నమోదు ప్రక్రియ కొనసాగుతుందని పేర్కొన్నారు. అర్హత కలిగిన అభ్యర్థి మహబూబ్‌నగర్--రంగారెడ్డి--హైదరాబాద్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ నియోజకవర్గ పరిధిలో నివసిస్తున్న పౌరుడై ఉండాలని తెలిపారు. కావలసిన పత్రాలుఓటరు గుర్తింపు కార్డుఆధార్ కార్డుడిగ్రీ లేదా గ్రాడ్యుయేషన్ ధ్రువపత్రంపాస్‌పోర్టు సైజు ఫోటోమొబైల్ నంబర్అర్హత కలిగిన గ్రాడ్యుయేట్లు అవసరమైన పత్రాలతో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని తల్లోజు ఆచారి తెలిపారు. గతంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేసుకున్న వారు కూడా ప్రస్తుత నమోదు ప్రక్రియలో మళ్లీ నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు. పట్టభద్రుల ఓటరుగా నమోదు కోసం:ఫారం--18 ఆన్‌లైన్ నమోదుఅర్హత కలిగిన ప్రతి గ్రాడ్యుయేట్ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ పేరును ఎమ్మెల్సీ ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలని తల్లోజు ఆచారి కోరారు.

# ఓటు హక్కు పరిరక్షణకు

అఖిలపక్ష పోరాటం

ఎన్నికల కమిషన్ నిష్పక్షపాతంగా వ్యవహరించాలి: ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

సీఈసీ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్



**లోకల్ గైడ్ ఆమనగల్లు, అక్టోబర్ 6 :** ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమని, అర్హత కలిగిన ప్రతి పౌరుడి ఓటు హక్కును పరిరక్షించాల్సిన బాధ్యత ఎన్నికల కమిషన్‌పై ఉందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. ఓటర్ల జాబితా సవరణలో పారదర్శకత, నిష్పక్షపాతంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు. ఏఐసీసీ, ఇండియా కూటమి ఇచ్చిన పిలుపు మేరకు రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ ఎదుట సీఈసీ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ అఖిలపక్షం ఆధ్వర్యంలో మంగళవారం ధర్నా నిర్వహించారు. డీసీసీ అధ్యక్షులు పారిజాత నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డితో కలిసి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ.. అర్హత కలిగిన ప్రతి పౌరుడి ఓటు హక్కు పరిరక్షించబడాలని అన్నారు. ఓటర్ల జాబితా సవరణలో ఎన్నికల కమిషన్ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో అనేక లోపాలు ఉన్నాయని, ఫారం-6, ఫారం-7 వినియోగంపై కూడా పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయని పేర్కొన్నారు. ఎన్నికల ప్రక్రియలో అవకతవకలకు తావులేకుండా ఎన్నికల కమిషన్ స్వతంత్రంగా, నిష్పక్షపాతంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు. సీఈసీ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని కోరారు. ఒక్క అర్హుడి ఓటు కూడా తొలగిపోకుండా కృషిఅర్హత ఉన్న ఒక్క ఓటరు ఓటు కూడా తొలగిపోకుండా ప్రజల్లో అవగాహన కల్పిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అన్ని రాజకీయ పార్టీలను కలుపుకొని ఓటర్ల హక్కుల పరిరక్షణకు కృషి చేస్తామని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు మా ఆయిళ్ల శ్రీనివాస్ గౌడ్, డీసీసీ ఉపాధ్యక్షులు గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ ముదిరాజ్, డీసీసీ ప్రధాన కార్యదర్శులు చేగూరు వెంకటేష్, రఘురాములు, జిల్లా నాయకులు బిచ్చ నాయక్, ఆమనగల్లు మండల కాంగ్రెస్ అధ్యక్షులు కసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు అవ్వారి శివలింగం, కౌన్సిలర్లు అనిత శ్రీనివాస్‌రెడ్డి, అనిత విజయ్, శ్రీశైలం, నరసింహారెడ్డి, రేణురెడ్డి, మహేష్, సీత, పెద్దయ్య, రాజేందర్, శివగౌడ్, గోవర్ధన్, సురేష్, జగన్ గౌడ్, రఘుపతి, చంద్రు నాయక్, రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# బదిలీ అయిన వైద్య సిబ్బందికి ఆత్మీయ సన్మానం

10--15 ఏళ్ల అంకితభావ సేవలకు ఘనంగా వీడ్కోలు





**లోకల్ గైడ్ ఆమనగల్లు, అక్టోబర్ 6 :** ఆమనగల్లు ప్రభుత్వ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గత 10 నుంచి 15 ఏళ్లుగా అంకితభావంతో, చిత్తశుద్ధితో సేవలందించి ఇటీవల బదిలీపై ఇతర ప్రాంతాలకు వెళ్లిన వైద్యులు, నర్సింగ్ అధికారులు, వైద్య సిబ్బందికి మంగళవారం ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బదిలీ అయిన జయశ్రీ, హెప్సీభా, సునీత, అలివేలు, తిరుపతిరెడ్డి, చంద్రశేఖర్, నాగేశ్వరి, ఎల్లమ్మ, బన్సిలాల్, విష్ణు, సంపూర్ణలను ఘనంగా సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా సిబ్బంది మాట్లాడుతూ.. బదిలీ అయిన వైద్య సిబ్బంది దీర్ఘకాలంగా విధుల పట్ల అంకితభావంతో పనిచేస్తూ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించారని కొనియాడారు. ప్రజలతో స్నేహపూర్వకంగా మెలుగుతూ, ప్రజాప్రతినిధులు, ప్రజల నుంచి అభిమానం, మన్ననలు పొందారని పేర్కొన్నారు. వారి సేవలు ఆమనగల్లు ప్రభుత్వ ఆరోగ్య కేంద్రానికి చిరస్మరణీయమని అన్నారు. కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ మైమున బేగం, డాక్టర్ నాగరాజు, విజయలక్ష్మితో పాటు ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, వైద్యులు, వైద్య సిబ్బంది పాల్గొని బదిలీ అయిన సిబ్బందికి ఆత్మీయ వీడ్కోలు పలికారు.

# త్యాగానికి వారసురాలు.. సేవకు ప్రతిరూపం డా. పవిత్ర వాణి

ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వానికి తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం విజ్ఞప్తి



**లోకల్ గైడ్ ఆమనగల్లు, అక్టోబర్ 6 :** తెలంగాణ ఉద్యమ యోధుడు, మాజీ మంత్రి ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ వారసురాలు, ప్రముఖ వైద్యురాలు డా. పవిత్ర వాణి బాపూజీకి రాష్ట్ర ప్రభుత్వం ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలని తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం ఏకగ్రీవంగా తీర్మానించింది. ఈ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్‌లకు సంఘం నాయకులు విజ్ఞప్తి చేశారు. బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశం తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం రాజకీయ విభాగం చైర్మన్ గుంటి నగేష్ ఆధ్వర్యంలో జరిగింది. సంఘం రాష్ట్ర అధ్యక్షులు వాల్లకటి రాజ్‌కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.

### తెలంగాణ ఆత్మగౌరవం కోసం పదవినే త్యజించిన బాపూజీ

ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 1941లో మహాత్మా గాంధీని కలిసి ప్రేరణ పొంది, 1942 క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్నారు. నిజాం నిరంకుశ పాలన, రజాకార్లకు వ్యతిరేకంగా 1947--48 తెలంగాణ సాయుధ పోరాటంలో కీలక పాత్ర పోషించారు. 1952లో ఆసిఫాబాద్ నుంచి తొలిసారి ఎమ్మెల్యేగా ఎన్నికై, 1957లో మరోసారి ఎమ్మెల్యేగా గెలుపొందారు. అనంతరం 1957--60 మధ్య డిప్యూటీ స్పీకర్‌గా బాధ్యతలు నిర్వహించారు. దామోదరం సంజీవయ్య, నీలం సంజీవరెడ్డి, కాసు బ్రహ్మానందరెడ్డి మంత్రివర్గాల్లో మంత్రిగా పనిచేసిన బాపూజీ చేనేత, ఎక్సైజ్ శాఖలను నిర్వహించారు. తెలంగాణ ప్రాంత ప్రజల ఆత్మగౌరవం కోసం 1969 మార్చి 29న తన మంత్రి పదవికి రాజీనామా చేసిన తొలి మంత్రిగా చరిత్రలో నిలిచారని నాయకులు గుర్తుచేశారు. పదవి కంటే ప్రజల ఆత్మగౌరవమే ముఖ్యమని ఆయన నిరూపించారని అన్నారు. చేనేత కార్మికుల కష్టాలను దగ్గరగా చూసిన బాపూజీ హైదరాబాద్ కేంద్రంగా పద్మశాలి సంఘాన్ని స్థాపించి, చేనేత కార్మికుల హక్కులు, సంక్షేమం కోసం జీవితాంతం పోరాడారని పేర్కొన్నారు. అనంతరం తెలంగాణ సాధన సమితిని స్థాపించి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమాన్ని కొనసాగించారు. 2012లో ఢిల్లీలో నిరాహార దీక్ష చేపట్టిన ఆయన, తెలంగాణ రాష్ట్రం ఏర్పడకముందే 2012 సెప్టెంబర్ 21న హైదరాబాద్‌లో తుదిశ్వాస విడిచారని గుర్తుచేశారు.

### 47 ఏళ్లుగా వైద్య సేవలు

డా. పవిత్ర వాణి బాపూజీ 1954లో జన్మించారు. ఉస్మానియా మెడికల్ కాలేజీ నుంచి 1978లో ఎంబీబీఎస్, 1982లో చర్మవ్యాధుల వైద్య విభాగంలో ఎండీ పూర్తి చేశారు. యూకేలో డీవీఎస్‌బీడీ అర్హత సాధించి, సికింద్రాబాద్ యశోద ఆసుపత్రిలో సీనియర్ కన్సల్టెంట్ చర్మవ్యాధుల వైద్యురాలిగా సేవలందిస్తున్నారు. దాదాపు 47 ఏళ్లుగా వైద్య రంగంలో సేవలు అందిస్తున్నారని తెలిపారు. ఐఏడీవీఎల్ తెలంగాణ విభాగం అధ్యక్షురాలిగా వైద్యుల సంక్షేమానికి, డీవీఎల్ వెల్ఫేర్ ట్రస్ట్ ద్వారా విశేష కృషి చేశారని పేర్కొన్నారు. తండ్రి స్థాపించిన వీవర్స్ వెల్ఫేర్ ట్రస్ట్, పద్మశాలి భవన్ కార్యకలాపాల్లో డైరెక్టర్‌గా కొనసాగుతూ చేనేత కార్మికుల సంక్షేమానికి సేవలందిస్తున్నారని తెలిపారు. వందలాది పేద విద్యార్థులకు గోప్యంగా విద్య, వైద్య సహాయం అందిస్తున్నారని నాయకులు వివరించారు. క్విట్ ఇండియా ఉద్యమయోధుని కుమార్తెగా, ప్రముఖ వైద్యురాలిగా, తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీకగా సేవలందిస్తున్న డా. పవిత్ర వాణికి ఎమ్మెల్సీగా అవకాశం కల్పించడం ద్వారా తెలంగాణ యోధులు, ఉద్యమకారులు, ప్రజల ఆకాంక్షలను గౌరవించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కొండా పద్మ, రాష్ట్ర ఉపాధ్యక్షులు తీరందాసు ధనంజయ, శంకర్, ప్రధాన ఉపాధ్యక్షులు, కార్యాలయ ఇన్‌చార్జి గంజి శ్రీనివాస్, గ్రేటర్ యూత్ అధ్యక్షులు సంతోష్, ఆమనగల్లు మాజీ సర్పంచ్ గుర్రం కేశవులు, సామాజికవేత్త కాడిగి గణేష్, డా. అశోక్ పరికిపండ్ల తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచిత బ్యాగుల పంపిణీ

ప్రగతి వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో పంపిణీ

హర్షం వ్యక్తం చేస్తున్న విద్యార్థులు





**( లోకల్ గైడ్ షాద్ నగర్ ) :** ప్రగతి వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఫరూక్నగర్ మండల పరిధిలోని మధురాపురం గంట్లవెల్లి కమ్మదనం సోలిపూర్ చిల్కమర్రి గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా పాఠశాల బ్యాగులను పంపిణీ చేయడం జరిగింది. మధురపురం పాఠశాలలో 33 బ్యాగులు గంట్లవెల్లి 120 కమ్మదానం 47 బ్యాగులు చిలకమర్రి 66 బ్యాగులు సోలిపూర్ 70 బ్యాగులు మొత్తం 336 బ్యాగులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను ప్రోత్సహిస్తూ అవసరమైన విద్య సామాగ్రిని అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమానికి సర్పంచులు శివారెడ్డి కుమార్ లలిత కిరణ్ గౌడ్ కౌన్సిలర్ శిరీష అనిల్ రవీందర్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రగతి వెల్ఫేర్ సొసైటీ చేస్తున్న సేవా కార్యక్రమాల గురించి ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎండి ముజీబుల్లా శ్రీధర్ రెడ్డి రవి సత్యనారాయణ జనార్దన్ రెడ్డి ప్రగతి వెల్ఫేర్ సొసైటీ సీనియర్ ప్రోగ్రాం శంకర్ మురళీకృష్ణ ఎడ్యుకేషనల్ మేనేజర్ జగదీష్ కోఆర్డినేటర్లు జ్యోతి చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రేమ పేరుతో మహిళను మోసం చేసి, వేధిస్తే సహించేది లేదు పుష్పిత లయ



**వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి, అక్టోబర్6(లోకల్ గైడ్ న్యూస్) :** వరంగల్, ప్రేమ పేరుతో ఒక యువతిని నమ్మించి, ఆ తర్వాత ఆమెను మానసికంగా, శారీరకంగా వేధించారనే ఆరోపణలు అత్యంత ఆందోళనకరమైన విషయం అని పుష్పిత లయ, బీఆర్ఎస్ పార్టీ వరంగల్ ఈస్ట్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే అన్నారు. వర్ధన్నపేట ఎస్సీ కాలనీలోని 10వ డివిజన్‌కు చెందిన తుమ్మల శ్రీదేవి అనే యువతిని పాలకుర్తి సారంగపాణి చైర్‌పర్సన్ కుమారుడు శ్రీకాంత్ ప్రేమ పేరుతో మోసం చేసి, గత రెండు సంవత్సరాలుగా తనకు అనుకూలంగా ఉపయోగించుకుని, అనంతరం వదిలేశారనే ఆరోపణలు తమ దృష్టికి వచ్చాయని పుష్పిత లయ తెలిపారు. ప్రేమ పేరుతో ఒక మహిళను నమ్మించి, ఆమె జీవితంతో ఆటలాడటం ఎంతమాత్రం సమర్థనీయం కాదు. ఒక మహిళను శారీరకంగా, మానసికంగా ఉపయోగించుకుని తర్వాత బాధ్యత లేకుండా వదిలేయడం జరిగితే, అది మానవత్వానికి విరుద్ధం అన్నారు. అధికార బలం, ఆర్థిక బలం ఉందనే ధైర్యంతో మహిళల జీవితాలతో ఆడుకుంటే చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదు అని పుష్పిత లయ తీవ్రంగా హెచ్చరించారు. మహిళలకు అన్యాయం జరిగితే పార్టీలు, పదవులు, అధికార బలం చూసేది లేదని, బాధిత మహిళకు న్యాయం జరిగే వరకు అండగా నిలబడతామని ఆమె స్పష్టం చేశారు. ఈ వ్యవహారంపై సంబంధిత అధికారులు నిష్పక్షపాతంగా విచారణ జరిపి, బాధితురాలి ఫిర్యాదును పూర్తిగా పరిగణనలోకి తీసుకుని, నిజాలు వెలుగులోకి తీసుకురావాలని ఆమె డిమాండ్ చేశారు. ఆరోపణలు నిజమని విచారణలో తేలితే, చట్టప్రకారం బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. మహిళల గౌరవం, భద్రత విషయంలో రాజీ లేదు. ప్రేమ పేరుతో మోసం చేసి మహిళల జీవితాలను నాశనం చేయాలని చూస్తే సహించేది లేదు. బాధితురాలికి న్యాయం జరిగే వరకు నేను ఆమెకు అండగా ఉంటా అని పుష్పిత లయ స్పష్టం చేశారు.

# శ్రీ కట్ట మైసమ్మ దేవాలయంలో స్వర్ణామృత ప్రాశన ఔషధ వితరణ కార్యక్రమం

-డాక్టర్ హెడ్గేవార్ శత జయంతి సేవా సమితి ఆధ్వర్యంలో

చిన్నారులకు ఉచితంగా స్వర్ణ బిందువులు



**శేరిలింగంపల్లి, అక్టోబర్ 06 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ):** డాక్టర్ హెడ్గేవార్ శత జయంతి సేవా సమితి ఆధ్వర్యంలో స్వర్ణామృత ప్రాశన ఔషధ వితరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. శేరిలింగంపల్లిలోని శ్రీ కట్ట మైసమ్మ మహాలక్ష్మి దేవాలయ ప్రాంగణంలో సోమవారం 2026 అక్టోబర్ 05) సాయంత్రం 6 గంటలకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. అప్పుడే పుట్టిన పిల్లల నుండి 16 సంవత్సరాల వయస్సు వరకు ఉన్న చిన్నారులకు ప్రతి నెల పుష్యమి నక్షత్రం రోజున స్వర్ణామృత ప్రాశన ఇవ్వడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. "స్వర్ణామృత ప్రాశన ఉపయోగాలు" రోగ నిరోధక శక్తిని పెంచుతుంది, జ్ఞాపకశక్తి, గ్రహణ శక్తిని మెరుగుపరుస్తుంది, శరీర కాంతిని పెంచుతుంది, జలుబు, దగ్గు, జ్వరం వంటి సీజనల్ వ్యాధుల నుండి రక్షిస్తుంది, శారీరక, మానసిక ఎదుగుదలకు తోడ్పడుతుంది. కనీసం 6 నెలల పాటు వాడితే మంచి ఫలితాలు ఉంటాయని వైద్యులు సూచించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వార్డు మెంబర్ జంగం గౌడ్ పాల్గొనగా, సేవా కార్యక్రమంలో రమేష్, శివ, భరత్ రెడ్డి, శ్రీకాంత్, మనోహర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# సాధారణ ప్రయాణికుడిలా ఆర్టీసీ బస్సులో ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

మహాలక్ష్మి పథకం అమలు తీరుపై మహిళలు, విద్యార్థినులతో ముఖాముఖి

బొంగ్లూర్ ఓఆర్ఆర్ నుంచి ఇంజాపూర్ వరకు ఆర్టీసీ బస్సులో ప్రయాణం, ఆర్టీసీ సిబ్బంది సమస్యల పరిష్కారానికి హామీ

**ఇబ్రహీంపట్నం అక్టోబర్ 6 (లోకల్ గైడ్ ) :** రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన అధికారిక కార్యక్రమానికి హాజరైన ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, తిరుగు ప్రయాణంలో బొంగ్లూర్ ఓఆర్ఆర్ వద్ద సాధారణ ప్రయాణికుడిలా ఆర్టీసీ బస్సు ఎక్కారు. కండక్టర్ వద్ద స్వయంగా టికెట్ తీసుకుని, బొంగ్లూర్ నుంచి ఇంజాపూర్ వరకు ప్రయాణించారు. ఈ ప్రయాణంలో తోటి మహిళా ప్రయాణికులు, విద్యార్థినులతో కలిసి కూర్చొని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'మహాలక్ష్మి' ఉచిత బస్సు ప్రయాణ పథకం క్షేత్రస్థాయి అమలు తీరును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థినులు ఎమ్మెల్యేతో మాట్లాడుతూ... గతంలో కాలేజీ బస్సుల కోసం ఏటా సుమారు రూ. 50 వేల వరకు ఫీజు కట్టాల్సి వచ్చేదని, ఇప్పుడు ఉచిత బస్సు ప్రయాణం వల్ల ఆ ఖర్చులన్నీ ఆదా అవుతున్నాయని సంతోషం వ్యక్తం చేశారు. అలాగే, పుట్టింటికి రాకపోకలు సాగిస్తున్న మహిళలు సైతం ఈ పథకం తమ కుటుంబాలకు ఎంతో మేలు చేస్తోందని, పైసా ఖర్చు లేకుండా ప్రయాణిస్తున్నామని ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం బస్సు డ్రైవర్, కండక్టర్లతో మాట్లాడి వారి విధులు, పని ఒత్తిడి, ఎదుర్కొంటున్న సాధకబాధకాలను తెలుసుకున్న ఎమ్మెల్యే... వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న మహాలక్ష్మి పథకం ద్వారా రోజూ దాదాపు 40 లక్షల మంది మహిళలు ఉచితంగా ప్రయాణిస్తున్నారని ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి పేర్కొన్నారు. ఒక్క ఇబ్రహీంపట్నం డిపో పరిధిలోనే రోజుకు లక్ష మందికి పైగా మహిళలు ఈ సౌకర్యాన్ని వినియోగించుకుంటున్నారని తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఆర్టీసీ తీవ్ర సంక్షోభంలో పడిందని, అయితే ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కార్మిక సంఘాలను పునరుద్ధరించి, గుర్తింపు సంఘం ఎన్నికలను విజయవంతంగా నిర్వహించిన ఘనత తమదేనని స్పష్టం చేశారు. ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా పాత బస్సుల స్థానంలో పర్యావరణహిత విద్యుత్ (ఈవీ) బస్సులను ఆర్టీసీలో ప్రవేశపెడుతున్నామని ఆయన వివరించారు.

# మా పితృదేవులు గుండ దామోదర్ గుప్తా 12వ రోజు వైకుంఠ సమారాధన

స్మృత్యంజలి - ఆహ్వాన పత్రిక

-అక్టోబర్ 8న దోమలగూడలో ఆత్మశాంతి కార్యక్రమం - కుటుంబ సభ్యుల ఆహ్వానం



**దోమలగూడ, అక్టోబర్ 06 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): మా పూజ్య పితృదేవులు :** గుండ దామోదర్ గుప్తాజననం:1952 మే 01- మరణం: 27-09-2026 సెప్టెంబర్ 27, వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ 12వ రోజు కార్యక్రమమైన వైకుంఠ సమారాధనను నిర్వహిస్తున్నాము. ఈ కార్యక్రమ వివరాలు: తేదీ:2026 అక్టోబర్ 08, గురువారం, సమయం: ఉదయం 9:00 గంటల నుండి, వేదిక: ఫ్లాట్ నెంబర్ 301, వెంకట సదన్ అపార్ట్‌మెంట్, దోమలగూడ, హైదరాబాద్జీవితాంతం ధర్మబద్ధంగా, కుటుంబానికి ఆదర్శంగా నిలిచిన మా తండ్రి ఇహలోకాన్ని వీడి పరమపదించిన విషయం మీకు తెలిసిందే. వారి ఆత్మశాంతి కోసం జరిగే ఈ పవిత్ర కార్యక్రమంలో మీరు పాల్గొని, వారి ఆత్మకు శ్రద్ధాంజలి ఘటించి, మా కుటుంబానికి మీ ఆశీస్సులు, ఓదార్పును అందించవలసిందిగా హృదయపూర్వకంగా ప్రార్థిస్తున్నాము. మీ రాక మా తండ్రి ఆత్మకు శాంతిని, మాకు ధైర్యాన్ని ఇస్తుంది అని, శోకతప్త హృదయాలతో:గుండ కుటుంబ సభ్యులు సంప్రదించవలసిన ఫోన్ నంబర్లు:9440946130, 8106183747.

# బాబుల్ రెడ్డి నగర్ స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ



**రాజేంద్రనగర్, ( లోకల్ గైడ్ ):** కాటేదాన్ డివిజన్‌లో డిజిటల్ స్మార్ట్ రేషన్ కార్డులను మంగళవారం కాటేదాన్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్. వెంకటేష్ పౌరసరఫరాల శాఖ అధికారులతో కలిసి పంపిణీ చేశారు. మైలార్‌దేవ్‌పల్లి, ప్రగతి కాలనీ, బాబుల్ రెడ్డి నగర్, కాటేదాన్ ఆటో స్టాండ్ రేషన్ షాప్ డీలర్లతో కలిసి లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను ఒకే చోట అందజేశారు. పౌరసరఫరాల శాఖ ద్వారా అందించే నిత్యవసర వస్తువులను ప్రజలు తప్పక తీసుకోవాలని సూచించారు. గతంలో ఉన్న రేషన్ కార్డుల స్థానంలో రాష్ట్ర ప్రభుత్వం స్మార్ట్ రేషన్ కార్డులను అందజేయడం శుభసూచకం అన్నారు. నాలుగు రేషన్ షాపుల స్మార్ట్ కార్డులను ఒకే చోట పంపిణీ చేయడం వల్ల వినియోగదారులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ప్రగతి కాలనీ, మైలార్‌దేవ్‌పల్లి షాపుల కార్డులను ఒకచోట, బాబుల్ రెడ్డి నగర్, కాటేదాన్ ఆటో స్టాండ్ రేషన్ షాప్‌ల కార్డులను బాబుల్ రెడ్డి నగర్‌లో పంపిణీ చేసి ఉంటే బాగుండేదని అభిప్రాయపడ్డారు. నాలుగు షాపుల కార్డులను ఒకే చోట కాకుండా రెండు షాపుల కార్డులను ఒక రేషన్ షాప్ వద్ద, మిగతా రెండింటిని మరో రేషన్ షాప్ వద్ద పంపిణీ చేస్తే ప్రజలకు సౌకర్యవంతంగా ఉంటుందని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల శాఖ అధికారులు వివిధ పార్టీ నాయకులు వెంకటరమణ గుప్తా, భాస్కర్ నేత, ఎస్. అశోక్ కుమార్, మల్లేష్ నేత, సింహాద్రి, సురేష్, సునీల్, రామకృష్ణ, నవీన్, సంతు, పవన్, శ్రీకాంత్ రెడ్డి, శ్రీను, కురుమప్ప, బాలరాజ్ యాదవ్, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చిలకమర్రి రాంరెడ్డి


# నల్లబెల్లి లో బీఆర్ఎస్ కు బిగ్ షాక్!

### రంగాపురం మాజీ సర్పంచ్ కాంగ్రెస్ లోకి జంప్



**నల్లబెల్లి అక్టోబర్ 07 (లోకల్ గైడ్) :** నర్సంపేట నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీకి భారీ ఎదురుదెబ్బ తగిలింది. నల్లబెల్లి మండలం రంగాపురం గ్రామ మాజీ సర్పంచ్, బీఆర్ఎస్ సీనియర్ నేత గొనె రాంబాబుఆ పార్టీకి గుడ్ బై చెప్పి కాంగ్రెస్ గూటికి చేరారు. ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్న రాంబాబుకు ఘనంగా స్వాగతం లభించింది. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితుడై పార్టీలో చేరుతున్నట్లు రాంబాబు తెలిపారు.ఈ చేరిక కార్యక్రమంలో ,గ్రాూజూ చైర్మన్ ఎర్రబెల్లి రఘుపతిరావు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మాలోత్ చరణ్ సింగ్, గ్రాూజూ డైరెక్టర్ చార్ల శివారెడ్డి, సర్పంచ్ ఓరుగంటి మాధురి రాజు తదితరులు పాల్గొని సందడి చేశారు. ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ... పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తకు సముచిత గౌరవం దక్కుతుందని భరోసా ఇచ్చారు.

## నిజాయితీ చాటుకున్న మియాపూర్ ట్రాఫిక్ పోలీసులు..

# ఐఫోన్ యజమానికి అప్పగింత




**లోకల్ గైడ్ శేరిలింగంపల్లి :** రోడ్డుపై దొరికిన విలువైన ఐఫోన్‌ను భద్రపరిచి, దాని యజమానిని గుర్తించి తిరిగి అప్పగించి, మియాపూర్ ట్రాఫిక్ పోలీసులు తమ నిజాయితీ, మానవత్వాన్ని చాటుకున్నారు. దీప్తిశ్రీనగర్‌కు చెందిన శీనయ్య తన పిల్లలను స్కూల్‌లో దింపేందుకు ఉదయం వెళ్తుండగా విలువైన ఐఫోన్‌ను పోగొట్టుకున్నాడు. ఫోన్ కోసం ఎంత వెతికినా ఆచూకీ లభించకపోవడంతో ఇక దొరకదని భావించాడు. అదే సమయంలో విధుల్లో ఉన్న ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ అబేల్‌కు ఐఫోన్ దొరికింది. ఫోన్‌లోని వివరాలు, ఇతర ఆధారాల ద్వారా యజమాని శీనయ్యను గుర్తించే ప్రయత్నం చేశారు. అనంతరం మియాపూర్ ట్రాఫిక్ సీఐ నర్సింహారెడ్డి దృష్టికి తీసుకెళ్లి, వివరాలను నిర్ధారించిన తర్వాత ఐఫోన్‌ను శీనయ్యకు అప్పగించారు. పోయిందనుకున్న తన విలువైన ఫోన్‌ను తిరిగి అందజేయడంతో శీనయ్య ఆనందం వ్యక్తం చేశారు. నిజాయితీగా వ్యవహరించి ఫోన్‌ను తనకు అప్పగించిన మియాపూర్ ట్రాఫిక్ సీఐ నర్సింహారెడ్డి, హెడ్ కానిస్టేబుల్ అబేల్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. పోలీసుల సేవాభావం, నిజాయితీ పట్ల స్థానికులు కూడా అభినందనలు వ్యక్తం చేశారు.

# గిరిజన ఉత్పత్తులకు భద్రగిరి మార్ట్ చక్కటి వేదిక

### ఆరు నెలల్లోనే మంచి టర్నోవర్ సాధించడం అభినందనీయం : దివ్య దేవరాజన్



**భద్రాచలం, లోకల్ గైడ్ న్యూస్ :** గిరిజనుల సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు అంతరించిపోకుండా గిరిజన మ్యూజియంను ఏర్పాటు చేయడం అభినందనీయమని తెలంగాణ పంచాయతీరాజ్, స్త్రీ శిశు సంక్షేమ, ప్రజావాణి శాఖల కమిషనర్ దివ్య దేవరాజన్ అన్నారు. గిరిజన మహిళలు, రైతులకు ఆర్థిక చేయూత అందించేందుకు భద్రగిరి మార్ట్‌ను ఏర్పాటు చేసిన ఐటీడీఏ పీవో బి. రాహుల్‌ను ఆమె ప్రత్యేకంగా అభినందించారు. మంగళవారం ఐటీడీఏ ప్రాంగణంలోని గిరిజన మ్యూజియాన్ని భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావుతో కలిసి దివ్య దేవరాజన్ సందర్శించారు. మ్యూజియంలోని కళాఖండాలు, పెయింటింగ్ చిత్రాలను పరిశీలించారు. నేటితరం గిరిజన యువతీ యువకులు, బాలబాలికలకు తమ సంస్కృతి, సంప్రదాయాలను పరిచయం చేసేలా మ్యూజియంను రూపొందించడం ఎంతో బాగుందని అన్నారు. అనంతరం భద్రగిరి మార్ట్‌ను సందర్శించి అక్కడ అందుబాటులో ఉన్న అటవీ ఉత్పత్తులు, సేంద్రియ ఉత్పత్తులను పరిశీలించారు. భద్రాచలం పట్టణ ప్రజలతో పాటు సీతారామచంద్ర స్వామి దేవస్థానానికి వచ్చే భక్తులు, పర్యాటకులకు ఉపయోగపడేలా భద్రగిరి మార్ట్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. స్వయం సహాయక సంఘాల గిరిజన మహిళలు, సేంద్రియ పంటలు పండించే గిరిజన రైతుల ఉత్పత్తులకు విస్తృత మార్కెట్ కల్పించడంతో పాటు స్థానిక గిరిజన కుటుంబాలకు ఆర్థిక బలాన్ని అందించాలనే లక్ష్యంతో మార్ట్‌ను ఏర్పాటు చేయడం ప్రశంసనీయమన్నారు. భద్రగిరి మార్ట్‌లోని ఉత్పత్తులకు సరైన గుర్తింపు కల్పించేందుకు, గిరిజనుల జీవనోపాధి మెరుగుపడేందుకు కృషి చేయాలని తెలిపారు. మార్ట్ ప్రారంభించిన ఆరు నెలల్లోనే మంచి టర్నోవర్ సాధించడంతో పాటు పర్యాటక శాఖ నుంచి అవార్డు రావడం సంతోషకరమని అన్నారు. భద్రగిరి మార్ట్ ఏర్పాటుకు కృషి చేసిన ఐటీడీఏ అధికారులు, సిబ్బందిని ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డీఆర్‌డీఏ విద్యా చందన, డీపీఓ అనూష, జడ్పీ సీఈఓ నాగలక్ష్మి, ఏవో సున్నం రాంబాబు, జీసీసీ మేనేజర్ జయరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో ఆదుకోండి..

## మచ్చ బాబు చికిత్సకు ఆర్థిక సాయం చేయండి



**ఇల్లంతకుంట, అక్టోబర్ 6 (లోకల్ గైడ్ న్యూస్):** ఇల్లంతకుంట (ముస్కానిపేట) గ్రామానికి చెందిన మచ్చ బాబు (38) పెద్ద పేగు సంబంధిత తీవ్రమైన అనారోగ్యంతో బాధపడుతున్నారు. వైద్యుల సూచన మేరకు మూడు దశల్లో ఆపరేషన్లు చేయాల్సి ఉండగా, ఇటీవల నిమ్స్ ఆసుపత్రిలో మొదటి దశ ఆపరేషన్‌కు రూ.5 లక్షలకు పైగా ఖర్చయింది. మరో రెండు ఆపరేషన్లు చేయాల్సి ఉండటంతో కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటోంది.బాబు చికిత్స కొనసాగించేందుకు దాతలు, మానవతావాదులు తమకు తోచినంత ఆర్థిక సహాయం అందించి అండగా నిలవాలని కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు. గూగుల్ పే ఫోన్ పే చేయాల్సిన నెంబర్ ౦91 99850 90674 .సంప్రదించే నెంబర్: ౦91 70953 05757

## తాత్కాలిక గెస్ట్ ఫ్యాకల్టీ మెరిట్ జాబితాలపై అభ్యంతరాల స్వీకరణ : ఐటీడీఏ పీవో బి. రాహుల్



భద్రాచలం, లోకల్ గైడ్ న్యూస్ : ఖమ్మం రీజియన్ పరిధిలోని గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయాల్లో 2026--27 విద్యా సంవత్సరానికి తాత్కాలిక ప్రాతిపదికన గెస్ట్ ఫ్యాకల్టీ నియామకానికి సంబంధించి తాత్కాలిక మెరిట్ జాబితాలను సిద్ధం చేసినట్లు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ తెలిపారు. అర్హులైన అభ్యర్థుల నుంచి స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించి, దరఖాస్తు సమయంలో సమర్పించిన వివరాలు, అందుబాటులో ఉన్న రికార్డుల ఆధారంగా ప్రొవిజనల్ మెరిట్ జాబితాలను రూపొందించినట్లు ఆయన తెలిపారు. సంబంధిత పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు జాబితాలను పరిశీలించి తమ పేరు, విద్యార్హతలు, మెరిట్, నెట్, సెట్, పీహెచ్‌డీ తదితర వివరాల్లో ఏవైనా తప్పులు లేదా అభ్యంతరాలు ఉంటే తగిన ఆధారాలతో సమర్పించాలని సూచించారు. అభ్యంతరాలను అక్టోబర్ 7 వరకు కార్యాలయ పనిదినాల్లో ప్రాంతీయ సమన్వయ అధికారి కార్యాలయం (గురుకులం), ఐటీడీఏ భద్రాచలంలో నేరుగా సమర్పించాలని తెలిపారు. అభ్యంతరాలకు సంబంధించిన ధ్రువపత్రాల నకళ్లను తప్పనిసరిగా జతపరచాలని సూచించారు. నిర్ణీత గడువు అనంతరం అందే అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోబోమని స్పష్టం చేశారు. అభ్యంతరాలను పరిశీలించిన అనంతరం అర్హత, నియామక నిబంధనల ప్రకారం తదుపరి చర్యలు చేపడతామని తెలిపారు. ఇతర వివరాల కోసం 8500136628 చరవాణి నంబర్‌ను సంప్రదించాలని ఐటీడీఏ పీవో బి. రాహుల్ కోరారు.

# కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ జన్మదిన వేడుకలు

**లోకల్ గైడ్ కేసముద్రం, అక్టోబర్ 06:** ముఖ్య అతిథిగా పాల్గొని శుభాకాంక్షలు తెలిపిన మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, మండల నాయకులు.. 400 మంది కాంగ్రెస్ శ్రేణులతో తో ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు - అధ్యక్షులు సమ్మిగౌడ్ చిలువేరు కేసముద్రం మండల కాంగ్రెస్ కుటుంబ సభ్యులకు ధన్యవాదములు - కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సమ్మిగౌడ్ మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ మురళి నాయక్ జన్మదిన వేడుకలను కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా,పండుగ వాతావరణంలో కేసముద్రం మండలం కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యుల తో కలిసి నిర్వహించారు. మహబూబాబాద్ శాసనసభ్యులు మురళీ నాయక్ జన్మదిన వేడుకకు ముఖ్య అతిథిగా విచ్చేసిన మార్కెట్ చైర్మన్ గౌరవ గంట సంజీవరెడ్డి మరియు పార్టీ సీనియర్ నాయకులు,ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా కేక్ కట్ చేసి పార్టీ అధ్యక్షులు సమ్మిగౌడ్ కు కేక్ తినిపించి,పార్టీ కుటుంబ సభ్యుల తో కలిసి ఎమ్మెల్యే మురళీ నాయక్ కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ పక్షాన పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసారు... ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ గంట సంజీవ రెడ్డి మాట్లాడుతూ మండలం లోని 400 మంది కాంగ్రెస్ కుటుంబ సభ్యులతో పుట్టినరోజు చేసుకున్న మానుకోట ఎమ్మెల్యే డా. మురళీ నాయక్ గారు ఎంతో అదృష్టవంతులు అని, వారి సేవలు కేసముద్రం ఇంకా ఎన్నో చెయ్యాల్సి ఉందని, ఎమ్మెల్యే గారి గెలుపుకోసం కష్టపడిన ప్రతీ కార్యకర్తను కాపాడుకుంటూ పార్టీ ని ముందుకు నడిపించాలని, వారు ఆయూర్ ఆరోగ్యాలతో ఉండి మరింత రాజకీయంగా ఎదగాలని కోరుకున్నారు... బికేసముద్రం మండల కేంద్రం అంబేద్కర్ సెంటర్ లో ఏర్పాటు చేసిన ఈ వేడుకల్లో స్థానిక మున్సిపాలిటీ ప్రజా ప్రతినిధుల తో పాటు కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు,ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు,మండలం లోని అన్ని గ్రామ కమిటీ సభ్యులు,పార్టీ అధ్యక్షులు,మాజీ ప్రజా ప్రతినిధులు, అనుబంధ సంగాలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, చీూఖ× నాయకులు, కార్యకర్తలు మరియు ఎమ్మెల్యే అభిమానులు సుమారు 400 మందికి పైగా పెద్ద ఎత్తున పాల్గొని భారీ కేక్ కట్ చేసి మానుకోట శాసనసభ్యులు మురళీనాయక్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య




గౌడ్ మాట్లాడుతూ.. ప్రియతమ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిజెస్తూ వారు ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో నిండు నూరేళ్లు, కుటుంబ సభ్యులతో ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు. నిరంతరం ప్రజల సంక్షేమం కోసం పరితపించే మురళి నాయక్ నాయకత్వంలో మహబూబాబాద్ నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని, భవిష్యత్తులో ప్రజల ఆశీస్సులతో ఆయన మరిన్ని విజయాలు సాధించి ప్రజలకు సేవ చేసే అవకాశం కలగాలని కోరారు.ఈ శుభసందర్భంగా పార్టీ ని,మానుకోట ఎమ్మెల్యే మురళీ నాయక్ నమ్ముకొని తన గెలుపు కోసం అహర్నిశలు కష్టపడి పని చేసిన ప్రతీ కార్యకర్తను,వారి శ్రమను గుర్తించి వరకు అండగా ఉండాలని,ఇక ముందు ఉంటారని ఆశాభావం వ్యక్తం చేసారు .. ఈ పుట్టినరోజు వేడుకలో పీసీసీ సభ్యులు దస్రు నాయక్, టౌన్ పార్టీ అధ్యక్షులు రావుల మురళీ,అల్లం నాగేశ్వర్ రావు,అంబటి మహేందర్ రెడ్డి,వీరేష్ యాదవ్,ఆయూబ్ ఖాన్,బండారు వెంకన్న,కదిరే సురేందర్, బండారు దయాకర్,దామరకొండ ప్రవీణ్,బానోత్ వెంకన్న,బట్టు





శ్రీనివాస్,భద్యానాయక్,ప్రభురాని,దనమ్మ,మహేందర్ గౌడ్,సర్పంచ్ లు బాలాజీ రెడ్డి, వీరాస్వామి,సూరయ్య,సంతోష్ నాయక్,సుమన్ నాయక్, శ్రీనివాస్ నాయక్, రామచంద్రు,నాయకులు సామల నర్సయ్య, పోలేపాక ఉప్పలయ్య,వోలం రాజు, చిదిరాల వసంత రావు, వోలం రాజు,రియాజ్ ఖాన్,మండలం లోని అన్ని గ్రామాల ఉపసర్పంచ్ లు,వార్డు సభ్యులు,కమిటీ అధ్యక్షులు,కమిటీ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ మండల, గ్రామ స్థాయి ప్రజాప్రతినిధులు,మాజీ ప్రజా ప్రతినిధులు,యువజన కాంగ్రెస్, చీూఖ× నాయకులు, వివిధ విభాగాల నాయకులు, కార్యకర్తలు మరియు మురళి నాయక్ అభిమానులు పాల్గొన్నారు..

# వరద ముంపునకు శాశ్వత పరిష్కారమే లక్ష్యం..

### 57వ డివిజన్‌లో రూ.2 కోట్ల52 లక్షల తో అంతర్గత రోడ్లు, సైడ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన..

**హనుమకొండ జిల్లా ప్రతినిధి, అక్టోబర్06(లోకల్ గైడ్ న్యూస్):** అంబేద్కర్ జంక్షన్ నుంచి వడ్డేపల్లి చర్చి వరకు రూ.18 కోట్లతో రోడ్డు విస్తరణ.. ప్రజల సహకారంతో మరింత అభివృద్ధి సాధ్యం..మంగళవారం రోజున హనుమకొండ,వరంగల్ పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా 57వ డివిజన్‌లోని సమ్మయ్యనగర్, గోకుల్‌నగర్ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నట్లు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు. డివిజన్‌లో సుమారు రూ.2.52 కోట్ల నిధులతో అంతర్గత రోడ్లు, సైడ్ డ్రైనేజీ వ్యవస్థ అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అభివృద్ధి పనులను ఎలాంటి జాప్యం లేకుండా వెంటనే ప్రారంభించి, నిర్ణీత సమయంలో పూర్తి చేసేలా అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ముఖ్యంగా గోకుల్‌నగర్, సమ్మయ్యనగర్‌తో పాటు పరిసర కాలనీల్లో వర్షాకాలంలో ఏర్పడుతున్న వరద ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించడమే లక్ష్యంగా డ్రైనేజీ వ్యవస్థను అభివృద్ధి





చేస్తున్నట్లు పేర్కొన్నారు.రెండు వైపుల నుంచి వచ్చే వరద నీటితో ముంపు. అంబేద్కర్ విగ్రహం వైపు నుంచి వచ్చే వర్షపు నీరు, సుబేదారి పోలీస్ స్టేషన్ వైపు నుంచి వచ్చే నీరు గోకుల్‌నగర్ చౌరస్తా వద్ద కలిసిపోవడంతో ప్రతి వర్షాకాలంలో గోకుల్‌నగర్‌తో పాటు పరిసర కాలనీలు నీట మునిగే పరిస్థితి ఏర్పడుతోందని ఎమ్మెల్యే వివరించారు. ఈ సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు సమగ్ర డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయడంతో పాటు అవసరమైన రోడ్లు, సైడ్ డ్రైనేజీ పనులను చేపడుతున్నట్లు తెలిపారు.ఎన్నో సంవత్సరాలుగా వర్షాలు వచ్చిన ప్రతిసారి ఇళ్లలోకి నీరు చేరి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఇకపై అలాంటి పరిస్థితి పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు. అదేవిధంగా అంబేద్కర్ విగ్రహం నుంచి వడ్డేపల్లి చర్చి వరకు రోడ్డు విస్తరణ కోసం సుమారు రూ.18 కోట్ల నిధులు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ పనులకు సంబంధించి టెండర్ ప్రక్రియ పూర్తయిందని, రెండు రోజుల్లో టెండర్ ఓపెన్ చేసి పనులను ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు.రోడ్డు విస్తరణతో పాటు గోకుల్‌నగర్ చౌరస్తా,వడ్డేపల్లి చౌరస్తాలను సుందరీకరించి, ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. రోడ్డు విస్తరణ పూర్తయితే ఈ ప్రాంతంలో ట్రాఫిక్ సమస్యలు తగ్గడంతో పాటు భవిష్యత్తులో పెరుగుతున్న జనాభా, వాహనాల రాకపోకలకు అనుగుణంగా మెరుగైన రహదారి సౌకర్యం అందుబాటులోకి వస్తుందని తెలిపారు.రోడ్డు విస్తరణ, డ్రైనేజీ పనుల విషయంలో దుకాణదారులు, ఇళ్ల యజమానులు ప్రజా ప్రయోజనాన్ని దృష్టిలో పెట్టుకుని సహకరించాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. అభివృద్ధి పనుల సమయంలో కొంతమేర ఇబ్బందులు, నష్టం కలిగే అవకాశం ఉన్నప్పటికీ, భవిష్యత్ తరాలకు మెరుగైన రహదారులు, డ్రైనేజీ వ్యవస్థను అందించేందుకు అందరూ సహకరించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా ప్రత్యామ్నాయ మార్గాలు, సాధ్యాసాధ్యాలను పరిశీలించి ముందుకు వెళ్తామని చెప్పారు. అభివృద్ధి పనులను అడ్డుకునే విధంగా వ్యవహరించడం వల్ల చివరికి నష్టపోయేది ప్రజలేనని, అందువల్ల చిన్నచిన్న వ్యక్తిగత సమస్యలను పక్కనపెట్టి సమష్టి ప్రయోజనాన్ని దృష్టిలో పెట్టుకోవాలని సూచించారు.డ్రైనేజీ పనులకు సంబంధించి కొందరు వ్యక్తిగత సమస్యలను ముందుకు తీసుకువచ్చి అభివృద్ధి పనులను అడ్డుకోవడం సరికాదని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. వ్యక్తిగత సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని, వాటికి పరిష్కారం చూపేందుకు తాను సిద్ధంగా ఉన్నానన్నారు. అయితే ప్రజలందరికీ ఉపయోగపడే అభివృద్ధి పనులను అడ్డుకునే విధంగా వ్యవహరించవద్దని కోరారు.ఎన్నో ఏళ్లుగా గోకుల్‌నగర్, సమ్మయ్యనగర్, పరిసర కాలనీల ప్రజలు వర్షాకాలంలో వరదలతో ఇబ్బందులు పడుతున్నారని, ఇప్పుడు ఆ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించే అవకాశం వచ్చిందన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకుని అభివృద్ధి పనులకు సహకరించాలని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.రోడ్లు, డ్రైనేజీ, రోడ్డు విస్తరణ, చౌరస్తాల సుందరీకరణ పనులను సమన్వయంతో పూర్తి చేసి 57వ డివిజన్‌ను మరింత అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని ఎమ్మెల్యే తెలిపారు. అభివృద్ధి పనులు పూర్తయిన తర్వాత ఈ ప్రాంత ప్రజలకు వరద ముంపు సమస్య నుంచి శాశ్వత ఉపశమనం లభించడంతో పాటు మెరుగైన రహదారి, డ్రైనేజీ సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట డివిజన్ ఇంచార్జ్ ఇ.వి శ్రీనివాస్ రావు,జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ- సంపత్ యాదవ్,డివిజన్ అధ్యక్షులు అశోక్ రెడ్డి ఆయా కాలనీల ప్రజలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే లక్ష్యం

### మాతా-శిశు ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి: లిజిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, లోకల్ గైడ్ :** కామారెడ్డి జిల్లాలో ప్రజలందరికీ నాణ్యమైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ఆదేశించారు. మాతా-శిశు ఆరోగ్య పరిరక్షణ, వ్యాధుల నివారణలో ఎలాంటి నిర్లక్ష్యం వహించరాదని స్పష్టం చేశారు. మంగళవారం కామారెడ్డి కలెక్టరేట్‌లో నిర్వహించిన వైద్య ఆరోగ్య శాఖ సమీక్షా సమావేశంలో ఏప్రిల్ నుంచి ఆగస్టు 2026 వరకు శాఖ సాధించిన ప్రగతిని జిల్లా కలెక్టర్ సమీక్షించారు. జిల్లాలో అసంక్రమిత వ్యాధుల గుర్తింపు పరీక్షల్లో 88 శాతం ప్రగతితో రాష్ట్రంలో రెండో స్థానం సాధించడం అభినందనీయమన్నారు. రక్తపోటు నియంత్రణలో 54 శాతం, మధుమేహ నియంత్రణలో 58 శాతం ప్రగతి నమోదైనట్లు తెలిపారు. ఈ-సంజీవని ద్వారా ఆగస్టు






నెలలో 36,916 టెలి వైద్య సంప్రదింపులు నిర్వహించి రాష్ట్రంలో మూడో స్థానంలో నిలవడం అభినందనీయమన్నారు. జిల్లాలో సి-సెక్షన్ ప్రసవాల శాతం 67.5 శాతంగా ఉండటంపై కలెక్టర్ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో 52.7 శాతం, ప్రైవేటు ఆసుపత్రుల్లో 87 శాతం సి-సెక్షన్లు జరుగుతున్నందున అనవసర శస్త్రచికిత్సలను నివారించేందుకు ప్రైవేటు ఆసుపత్రుల్లో తప్పనిసరిగా సి-సెక్షన్ ఆడిట్ నిర్వహించాలని ఆదేశించారు. కామారెడ్డి ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో ప్రాథమిక సి-సెక్షన్ కేసుల్లో ప్రతి కేసుకు పార్టోగ్రామ్‌ను సమర్థవంతంగా అమలు చేసి, అవసరమైన సందర్భాల్లో రెండో వైద్య అభిప్రాయం తీసుకోవాలని సూచించారు. గర్భిణుల్లో రక్తహీనత నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, జిల్లాలో గుర్తించిన 4,213 మంది అధిక ప్రమాద గర్భిణులపై నిరంతర పర్యవేక్షణ, అనుసరణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పెద్దకొడప్గల్, బాన్సువాడ, కామారెడ్డి ప్రాంతాల్లో వెనుకబడిన ఆరోగ్య సూచికల మెరుగుదలకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని సూచించారు.బాలికల్లో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణకు ఉద్దేశించిన హెచ్‌పీవీ టీకా కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ఇంకా టీకా పొందని 5,451 మంది బాలికలకు పాఠశాలల వారీగా కార్యాచరణ రూపొందించి టీకాలు అందించాలని సూచించారు. డెంగ్యూ, టైఫాయిడ్ తదితర సీజనల్ వ్యాధుల నియంత్రణకు పంచాయతీరాజ్, పురపాలక శాఖలతో సమన్వయం చేసుకుని విస్తృతంగా పారిశుధ్య చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజల్లో మరింత నమ్మకం కలిగేలా వైద్యులు, వైద్య సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తూ మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సూచించారు. వైద్య సేవలకు సంబంధించి ఏవైనా అవసరాలు, సమస్యలు లేదా అదనపు సమాచారం కోసం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి (డీఎంహెచ్‌ఓ)ను సంప్రదించాలని అధికారులు సూచించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎన్ వై గిరి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి వెంకట్, కామారెడ్డి ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు, బాన్సువాడ సూపరింటెండెంట్ శ్రీనివాస్, బీడబ్ల్యూఓ వెంకటేశ్వర్లు, వైద్యులు, అధికారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చిలకమర్రి రాంరెడ్డి

# సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

**ఆశా కార్యకర్తల సమావేశంలో వైద్యాధికారి**

**డాక్టర్ మిర్జా ముజ్జబ్ నాయిగ్ సూచన**

**మిడ్జిల్ అక్టోబర్ 6(లోకల్ గైడ్ ) :** సీజనల్ వ్యాధుల నియంత్రణకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ మిర్జా ముజ్జబ్ నాయిగ్ సూచించారు. మిడ్జిల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఆయన ఆధ్వర్యంలో ఆశా కార్యకర్తల సమావేశం నిర్వహించారు. వర్షాకాలం, మారుతున్న వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో గ్రామాల్లో వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

వ్యాధులపై ఇంటింటా అవగాహన

మలేరియా, డెంగ్యూ, చికెన్‌గున్యా, డయేరియా వంటి అంటువ్యాధుల లక్షణాలను ప్రజలకు వివరించాలని సూచించారు. పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూడటం, దోమల నివారణ చర్యలు చేపట్టడం, పరిశుభ్రమైన తాగునీటిని వినియోగించడం, వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని చెప్పారు. జ్వరం, నీరసం, విరేచనాలు



తదితర లక్షణాలు కనిపించినప్పుడు నిర్లక్ష్యం చేయకుండా వెంటనే సమీప ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించేలా ప్రజలకు సూచించాలని తెలిపారు.

బీపీ, షుగర్ పరీక్షలపై దృష్టి

గ్రామాల్లో బీపీ, షుగర్ వంటి అసాంక్రమిక వ్యాధులతో బాధపడుతున్న వారిని గుర్తించి క్రమం తప్పకుండా పరీక్షలు నిర్వహించాలని సూచించారు. వైద్యుల సూచన మేరకు మందులు సక్రమంగా తీసుకునేలా అవగాహన కల్పించాలని చెప్పారు. రోగులకు అవసరమైన మందుల పంపిణీ, ఫాలోఅప్ వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని సూచించారు.

గర్భిణులు, చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ

గర్భిణుల ఆరోగ్య పరీక్షలు, రొటీన్ ఇమ్యూనైజేషన్, చిన్నారులకు ఇవ్వాల్సిన టీకాలు, ఇంజక్షన్లపై సమావేశంలో చర్చించారు. టీకాలు నిర్ణీత సమయంలో వేయించుకోవడం వల్ల చిన్నారులను పలు వ్యాధుల నుంచి రక్షించవచ్చని వివరించారు. గర్భిణులు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకునేలా ఆశా కార్యకర్తలు పర్యవేక్షించాలని సూచించారు.సమావేశంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఆయూబ్‌ఖాన్, పల్లె దవాఖానాల వైద్యులు చెన్నమ్మ, అనూష, శశాంక్, శ్రీనివాసులు, హెల్త్ అసిస్టెంట్లు దేవయ్య, సంపత్‌కుమార్, జంగయ్య, ఫార్మసిస్ట్ శివకుమార్, ల్యాబ్ టెక్నీషియన్ మోహన్, ఏఎన్‌ఎంలు శంకరమ్మ, సరస్వతి, చంద్రకళ, శ్రీదేవి, పద్మజ, నీలమ్మ, తిరుపతమ్మ, పారిజాత, జ్యోతి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాధిత యువతికి అండగా ఉంటా...

కొండేటి శ్రీధర్



**వరంగల్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్06(లోకల్ గైడ్ న్యూస్):** వర్ధన్నపేట మునిసిపల్ చైర్మన్ కుమారుడి చేతిలో మోసపోయిన బాధిత దళిత యువతికి న్యాయం జరగాలి అని నిరసన కొనసాగిస్తున్న విషయం తెలుసుకున్న మాజీ శాసనసభ్యులు కొండేటి శ్రీధర్, వరంగల్ జిల్లా బీజేపీ అధ్యక్షులు గంట రవికుమార్. అక్కడికి చేరుకొని బాధిత యువతికి సంఘీభావం తెలిపారు.అన్యాయం జరిగింది అని న్యాయం కోసం పలుమార్లు అడిగితే పట్టించుకోకపోవడం ఎంత వరకు సమంజసం అని అన్నారు..ప్రేమ పేరుతో మోసపోయిన యువతికి న్యాయం చెయ్యాలని లేకపోతే పెద్దఎత్తున నిరసన వ్యక్తం చేస్తాం అని చెప్పారు.మునిసిపల్ చైర్మన్ కుమారుడి పై చట్టపరమైన చర్యలు తీసుకోని బాధిత యువతికి న్యాయం చెయ్యాలని డిమాండ్ చేసారు..ఈ కార్యక్రమం లో రాష్ట్ర అధికార ప్రతినిధి డా వన్నాల వెంకటరమణ, రాష్ట్ర కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు మల్లాడి తిరుపతి రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి బన్న ప్రభాకర్ తదితరులు పాల్గొని సంఘీభావం తెలిపారు..

## ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**డిప్యూటీ కమిషనర్ జి లక్ష్మారెడ్డి**

**కోకాపేట్‌లో వన్ డే -- వన్ వార్డ్ కార్యక్రమం**




**గండిపేట, అక్టోబర్ 06 (లోకల్ గైడ్):** ప్రజా సమస్యల వెంటనే పరిష్కరించాలని నార్సింగి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జి లక్ష్మారెడ్డి ఉన్నత అధికారులకు ఆదేశించారు.నార్సింగి సర్కిల్--45 పరిధిలోని కోకాపేట్‌లో "వన్ డే -- వన్ వార్డ్" బృందావన్ కాలనీ వార్డు నం.125లో మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు, ప్రజాప్రతినిధులు, సంబంధిత సిబ్బందితో మాట్లాడి కాలనీలో సిసి రోడ్లు, అండర్ డ్రైనేజ్, వీధి దీపాలు, తాగునీటి సరఫరా, విద్యుత్, వంటి నెలకొన్న పౌర సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకున్నారు.పౌర మౌలిక వసతుల పనులపై సమీక్ష నిర్వహించారు. స్థానికులు తమ సమస్యలను ఆయన దృష్టికి తీసుకురాగా, వాటిని ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.వాహనాల వేగాన్ని నియంత్రించి ప్రజల భద్రతను మెరుగుపరిచేందుకు అవసరమైన ప్రాంతాల్లో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించారు.పలు ప్రాంతాల్లో రహదారులను ఆక్రమించి నిర్మించిన ర్యాంపులు, పారపిట్ వాల్స్, ఇతర నిర్మాణాలను పరిశీలించి, నిబంధనలకు విరుద్ధంగా ఉన్న వాటిని తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన స్పందిస్తూ సాంకేతికంగా సాధ్యమైన మేరకు, అందుబాటులో ఉన్న వనరులను వినియోగించి సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.గుర్తించిన ప్రాంతాలను సంబంధిత ఇంజినీరింగ్, శానిటేషన్, ఇతర ఫీల్డ్ సిబ్బంది వెంటనే పరిశీలించి, అవసరాలను అంచనా వేసి తదుపరి చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ లక్ష్మీకాంత్ రెడ్డి, డీఈ కార్తీక్, ఎస్‌డబ్ల్యూఎం డీఈ అన్వేష్ రెడ్డి, వార్డు ఆఫీసర్ సుష్మ, బిల్ కలెక్టర్ నరేందర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ లచ్చిరాం, వర్క్ ఇన్‌స్పెక్టర్ అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## చందానగర్ లో ప్రైవేట్ ఉద్యోగి గల్లంతు..

## దర్యాప్తు చేస్తున్న పోలీసులు

-ఆచూకీ కోసం గాలింపు..సమాచారం తెలిస్తే పోలీసులకు తెలపాలని విజ్ఞప్తి



**సైబరాబాద్, అక్టోబర్ 06 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ):** చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక వ్యక్తి గల్లంతైన ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. పద్మాజ్ కాలనీకి చెందిన దేవులపల్లి రామకృష్ణారెడ్డి (34), ప్రైవేట్ ఉద్యోగి, 2026 సెప్టెంబర్ 28 ఉదయం 8 గంటలకు "డ్యూటీకి వెళ్తున్నాను" అని ఇంటి నుండి బయలుదేరి తిరిగి రాలేదు. కుటుంబ సభ్యులు బంధువులు, స్నేహితుల వద్ద వెతికినా ఆచూకీ లభించలేదు. అతని మొబైల్ ఫోన్ స్విచ్ ఆఫ్ లో ఉంది. "గల్లంతైన వ్యక్తి ఆనవాళ్లు" తెలుపు రంగు, ఎత్తు సుమారు 5.4 అడుగులు, గుండ్రని ముఖం. గల్లంతయ్యే సమయంలో తెల్లటి షర్ట్, నీలం జీన్స్ ధరించి ఉన్నాడు. ఈ మేరకు బాధిత కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో చందానగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. సీసీ కెమెరాల ఫుటేజీ, సాంకేతిక ఆధారాలతో ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఈ వ్యక్తి ఆచూకీ తెలిసిన వారు 9959813100, 7075584454 నంబర్లకు లేదా చందానగర్ పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వగలరని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

## రైస్‌మిల్లులో షార్ట్ సర్క్యూట్

ధాన్యం దగ్ధం.. రూ.20 లక్షల నష్టం



**పెద్దపల్లి జిల్లా అక్టోబర్ 06 (లోకల్ గైడ్) :** పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి శివారులోని సదాలక్ష్మి రైస్‌మిల్లులో మంగళవారం షార్ట్ సర్క్యూట్‌తో అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో డ్రైయర్‌తో పాటు అందులో ఉన్న ధాన్యం దగ్ధమయింది.దీంతో సుమారు రూ.20 లక్షల ఆస్తి నష్టం జరిగినట్లు మిల్లు యజమాని పరిపాటి తిరుపతిరెడ్డి తెలిపారు. ఉదయం సమయంలో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో హమాలీలు, గుమస్తాలు అప్రమత్తమై యజమానికి సమాచారం అందించారు. వెంటనే అక్కడికి చేరుకున్న యజమాని, కార్మికులు మిల్లులోని బోర్ నీటితో మంటలను అదుపులోకి తెచ్చేందుకు ప్రయత్నించారు. మంటలు భారీగా చెలరేగడంతో ఫైర్ సిబ్బందికి సమాచారం అందించారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను పూర్తిగా అదుపులోకి తీసుకువచ్చారు. ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడంతో అందరు ఊపిరిపీల్చుకున్నారు.

## గ్రామ భద్రత, నేరాల నియంత్రణకే సీసీ కెమెరాలు సర్పంచ్: శ్రీలత సుందర్

**సీఐ మన్మథకుమార్ చేతుల మీదుగా ప్రారంభం**



**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి చౌటుప్పల్ అక్టోబర్ 6, (లోకల్ గైడ్) :** గ్రామంలో ప్రజల భద్రత, నేరాల నియంత్రణ, అసాంఘిక కార్యకలాపాలపై నిఘా పెంచే ఉద్దేశంతో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట నిర్వహించిన కార్యక్రమంలో చౌటుప్పల్ సీఐ మన్మథకుమార్, ఎస్సై నర్సిరెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని సీసీ కెమెరాల వ్యవస్థను ప్రారంభించారు.గ్రామానికి చెందిన కంపెనీ ప్రతినిధులు శ్రీకాంత్, సత్యనారాయణలు రూ.5.60 లక్షల విలువైన 26 సీసీ కెమెరాలను విరాళంగా అందించడం అభినందనీయమని సీఐ మన్మథకుమార్ పేర్కొన్నారు. గ్రామంలో ఏర్పాటు చేసిన కెమెరాల ద్వారా ప్రధాన కూడళ్లు, రహదారులు, ప్రజలు ఎక్కువగా సంచరించే ప్రాంతాలపై నిరంతర నిఘా కొనసాగుతుందని తెలిపారు. ప్రజలు కూడా పోలీసులకు సహకరిస్తూ గ్రామంలో శాంతిభద్రతల పరిరక్షణకు తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీలత సుందర్, పంచాయతీ కార్యదర్శి కే. పద్మజ, వార్డు సభ్యులు సప్పిడి ప్రభాకర్‌రెడ్డి, మాధగోని పరమేశ్వరి-శంకర్, అంతటి సౌజన్య-ప్రవీణ్, మాజీ సర్పంచులు చీరిక సంజీవరెడ్డి, అంతటి రమేష్‌గౌడ్‌తో పాటు గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

## గౌడ కులస్తుల సాంఘిక బహిష్కరణ అమానుషం - గౌడ జన హక్కుల పోరాట సమితి



**నర్సంపేట, అక్టోబర్ 06 (లోకల్ గైడ్) :** గ్రామ అభివృద్ధి కమిటీల పేరుతో గౌడ కులస్తులను సాంఘికంగా బహిష్కరించడం అమానుషమని గౌడ జన హక్కుల పోరాట సమితి - మోకుదెబ్బ వరంగల్ జిల్లా అధ్యక్షుడు గోపగాని వెంకటేశ్వర్లు గౌడ్ మండిపడ్డారు. నర్సంపేట పట్టణంలో మోకుదెబ్బ సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్ కందుల శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... నిజామాబాద్ జిల్లా ఎర్గట్ల మండలం తాళ్లరాంపూర్ గ్రామంలో కొందరు అగ్రవర్ణాలకు చెందిన వ్యక్తులు గౌడ కులస్తుల భూములను లాక్కొని, వారిని సాంఘికంగా బహిష్కరిస్తున్నట్లు ప్రకటించడం దారుణమన్నారు. ఇందుకు స్థానిక ఏసీపీ, ఎస్సై వత్తాసు పలుకుతున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి, బాధిత గౌడ కులస్తులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. బహిష్కరణకు పాల్పడిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర అధికార ప్రతినిధి మద్దెల సాంబయ్య, రాష్ట్ర ప్రచార కమిటీ కార్యదర్శి గోడిశాల సదానందం గౌడ్, నర్సంపేట పట్టణ అధ్యక్షులు తాబేటి శ్రీనివాస్ గౌడ్, చెన్నారావుపేట మండల అధ్యక్షులు గోడిశాల మల్లయ్య గౌడ్, జిల్లా కోశాధికారి మర్ధ గణేష్ గౌడ్, గురిజాల పరపతి సంఘం అధ్యక్షుడు జనగాం మల్లికార్జున్ గౌడ్, నాయకులు కొండి రాము గౌడ్, శీలం వీరన్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని నరేంద్ర మోదీ 76వ జన్మదినోత్సవం సందర్భంగా అంగన్ మిలన్ సేవా కార్యక్రమం





**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ :** ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ 76వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని "అంగన్ మిలన్" సేవా కార్యక్రమంలో భాగంగా నల్గొండ పట్టణంలోని 2-టౌన్, 36వ వార్డు హనుమాన్ నగర్‌లోని అంగన్‌వాడీ , ప్రీ-ప్రైమరీ స్కూల్ అంగన్‌వాడీ టీచర్లను ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమానికి బీజేపీ నల్లొండ జిల్లా అధ్యక్షులు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై అంగన్‌వాడీ టీచర్లను సన్మానించి, వారి సేవలను అభినందించారు. చిన్నారుల విద్య, పోషణ, ఆరోగ్యం మరియు అభివృద్ధిలో అంగన్‌వాడీ సిబ్బంది అందిస్తున్న సేవలు ఎంతో కీలకమైనవని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో 2-టౌన్ ప్రెసిడెంట్ మిరియాల వెంకటేశం, జిల్లా వైస్ ప్రెసిడెంట్ పకీరు మోహన్ రెడ్డి, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు రావిళ్ల కాశమ్మ, మహిళా మోర్చా టౌన్ ప్రెసిడెంట్ గోగులోతు తార, ప్రోగ్రామ్ ఇన్‌చార్జ్ మునగాల సుధారాణితో పాటు బద్రమ్మ, రమాదేవి, నాగేశ్వరి, నాగమణి, లక్ష్మీ, రాజమ్మ తదితరులు పాల్గొన్నారు.

## గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు లో చోటు సాధించిన కరాటే మాస్టర్

ధామేర శంకర్‌కు, సీపీ ఎన్.శ్వేత, ఐపీఎస్ అభినందనలు



**హనుమకొండ టౌన్ శ్రీనివాస్, అక్టోబర్06 (లోకల్ గైడ్ న్యూస్) :** వరల్డ్ కరాటే మాస్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ,ఆగస్టు 16వ తేదీన చెన్నైలో నిర్వహించిన కరాటే పోటీల్లో నిరవధికంగా ఆరు గంటల పాటు కరాటే ప్రదర్శన నిర్వహించి గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో చోటు సంపాదించిన హనుమకొండ నయీమ్ నగర్ ప్రాంతానికి చెందిన కరాటే మాస్టర్ ధామేర శంకర్ ను వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత ఐపీఎస్ అభినందించారు. ఈ సందర్భంగా సీపీ శ్వేత మాట్లాడుతూ, కఠోర సాధన, పట్టుదలతో అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచి గిన్నీస్ వరల్డ్ రికార్డు సాధించడం అభినందనీయమని అన్నారు. ధామేరా శంకర్ సాధించిన ఈ ఘనత, తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణమని పేర్కొన్నారు.

## టి-వాలెట్ కేవైసీ పేరుతో సైబర్ మోసం.. రెండు క్రెడిట్ కార్డుల నుండి రూ.2 లక్షలు మాయం

**ఫేక్ కస్టమర్ కేర్ నంబర్ 9155211694 తో మోసం..బాధితుడి ఫిర్యాదుతో కేసు నమోదు**




**సైబరాబాద్, అక్టోబర్ 06 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ):** చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో సైబర్ మోసం ఘటన చోటుచేసుకుంది. కైలాష్ నగర్ కు చెందిన మద్దుకూరి సుబ్రహ్మణ్యం (40) అనే ప్రైవేట్ ఉద్యోగి నుండి సైబర్ నేరగాళ్లు రూ.2,00,215.82 కాజేశారు. వివరాలలు ఇలా ఉన్నాయి, బాధితుడు అక్టోబర్ 2న సాయంత్రం 5:30 గంటలకు తన మొబైల్ లో టి-వాలెట్ కేవైసీ యాప్ లోకి కోసం గూగుల్ లో సెర్చ్ చేశాడు. అందులో కస్టమర్ కేర్ నంబర్ గా కనిపించిన 9155211694 నంబర్ కు కాల్ చేశాడు. అవతలి వ్యక్తి పేరు, పుట్టిన తేదీ అడిగి సిఎస్ యాప్ ఇన్ స్టాల్ చేయమని చెప్పాడు. ఎలాంటి ఓటిపి రాకుండానే ఫోన్ కట్ అయిన వెంటనే ఆక్సిస్, ఆర్ బిఎల్ బ్యాంక్ క్రెడిట్ కార్డుల నుండి 10 ట్రాన్సాక్షన్ లలో రూ.2,00,215.82 డెబిట్ అయ్యాయి. వెంటనే బాధితుడు కార్డులను బ్లాక్ చేయించాడు. ఈ ఘటనపై బాధితుడు సైబర్ క్రైమ్ పోర్టల్ లో 33710260051993, 2026 అక్టోబర్ 04 నంబర్ తో ఫిర్యాదు చేశాడు. ఘటన చందానగర్ పరిధిలో జరగడంతో స్థానిక పోలీసులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశాడు. ఫేక్ నంబర్, బ్యాంక్ ఎస్‌ఎంఎస్ లను సాక్ష్యాలుగా సమర్పించాడు. ఫిర్యాదు మేరకు చందానగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## కిడ్నీ వ్యాధితో మంచానికే పరిమితమైన మహిళ.. ఆదుకోవాలని వేడుకోలు



**చర్ల, లోకల్ గైడ్ న్యూస్ :** మండలంలోని అంజనాపురం గ్రామానికి చెందిన మెంతులు దుర్గ కొంతకాలంగా కిడ్నీ సంబంధిత అనారోగ్యంతో బాధపడుతున్నారు. అనారోగ్యం కారణంగా ఇంటికే పరిమితం కావడంతో కుటుంబ పోషణ భారంగా మారింది. వైద్య చికిత్సకు నిరంతరం ఖర్చులు అవుతుండటంతో పాటు కుటుంబ అవసరాలు తీర్చుకోవడం కూడా కష్టంగా మారిందని కుటుంబ సభ్యులు తెలిపారు. ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రంగా ఉండటంతో వైద్య ఖర్చులను భరించలేక ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. దుర్గకు అవసరమైన వైద్య చికిత్స అందించేందుకు దాతలు, ప్రజలు ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని కుటుంబ సభ్యులు, గ్రామస్థులు విజ్ఞప్తి చేశారు.

## చింతల్ సర్కిల్ లో కమిషనర్ ఆకస్మిక క్షేత్రస్థాయి పరిశీలన

**-ఐడీపీఎల్ జంక్షన్, శ్మశాన వాటికల అభివృద్ధి పనులపై కమిషనర్ సమీక్ష**





**సైబరాబాద్, అక్టోబర్ 06 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ):** సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ మంగళవారం ఉదయం చింతల్ సర్కిల్ పరిధిలో ఆకస్మిక క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించారు. జోనల్ కమిషనర్, డిప్యూటీ కమిషనర్, ఇంజినీరింగ్ అధికారులు, సంబంధిత సిబ్బందితో కలిసి పలు అభివృద్ధి పనులను పరిశీలించారు."పరిశీలించిన ప్రాంతాలు" ఐడీపీఎల్ జంక్షన్ అభివృద్ధి పనులు, ఫ్రీ లెఫ్ట్ టర్న్ పనుల పురోగతిని కమిషనర్ సమీక్షించారు. పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. శ్రీనివాస నగర్, అక్కడ ఉన్న హిందూ, ముస్లిం శ్మశాన వాటికలను సందర్శించారు. ప్రస్తుత పరిస్థితులు, చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలపై ఆరా తీశారు. వన్ డే వన్ వార్డ్ కార్యక్రమంలో భాగంగా ప్రతి వార్డులో అవసరమైన ప్రాథమిక సదుపాయాలు కల్పించాలని, పెండింగ్ అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో గుర్తించిన సమస్యలపై అధికారులతో చర్చించి, నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని, నిరంతర ఫాలోఅప్ చేయాలని సూచించారు.

## సొంతింటి కల కోసం నిరుపేదల నిరసన దీక్ష



**భద్రాచలం, లోకల్ గైడ్ న్యూస్ :** భద్రాచల పట్టణంలో ఇల్లు లేని నిరుపేదలకు ప్రభుత్వం ఇళ్లు మంజూరు చేయాలని ప్రజా సంక్షేమ సంఘం మహిళా కమిటీ డిమాండ్ చేసింది. ప్రభుత్వమే భూమిని కొనుగోలు చేసి నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇవ్వాలని కోరుతూ మహిళా కమిటీ ఆధ్వర్యంలో ప్రచార కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా మహిళా కమిటీ అధ్యక్షురాలు అందే దుర్గ మాట్లాడుతూ.. భద్రాచలం పట్టణంలోని 20 వార్డుల్లో నివసిస్తున్న ఇల్లు లేని నిరుపేదలు ఆదివారం అంబేద్కర్ సెంటర్‌లో నిర్వహించనున్న నిరసన దీక్షను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్యం వచ్చి 80 ఏళ్లు గడుస్తున్నా రాజ్యాంగ ఫలాలు నిరుపేదలకు పూర్తిస్థాయిలో అందకపోవడం దారుణమన్నారు. గత ప్రభుత్వం డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇస్తామని హామీ ఇచ్చి నిరుపేదలను మోసం చేసిందని ఆరోపించారు. ప్రస్తుత ప్రభుత్వం కూడా రెండేళ్లు గడుస్తున్నా నిరుపేదల సొంతింటి కలను నెరవేర్చడంలో విఫలమైందన్నారు. రాజకీయ పార్టీలకు అతీతంగా పట్టణంలోని ఇల్లు లేని నిరుపేదలందరూ ఒక్కరోజు నిరాహార దీక్షలో పాల్గొని సొంతింటి సాధన కోసం ఉద్యమించాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో ప్రజా సంక్షేమ సంఘం మహిళా కమిటీ నాయకులు దళారీ స్వర్ల, మల్లిడి సత్యవేణి, సుత్తి ప్రమీల, దాసరి నాగమణి, పూసం సుజాత, వెన్న రేవతి, పుట్టి మేరీ, నల్లారిపి జయమ్మ, నందుపల్లి శ్రీదేవి, గంజి ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి జ్వరం కేసును ఫాలోఅప్ చేయాలి.. టీబీ కేసులపై ప్రత్యేక పర్యవేక్షణ

**అడిషనల్ డీఎంహెచ్‌వో డాక్టర్ సైదులు**





**చర్ల, లోకల్ గైడ్ న్యూస్ :** చర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అడిషనల్ డీఎంహెచ్‌ఓ డాక్టర్ సైదులు మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆశా కార్యకర్తలతో సమావేశమై ప్రజారోగ్యంపై పలు సూచనలు చేశారు. మలేరియా, డెంగ్యూ వంటి కీటకజనిత వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలని, తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ప్రసవాలు జరిగేలా గర్భిణీలకు సంస్థాగత ప్రసవాల ప్రాముఖ్యతను తెలియజేయాలని తెలిపారు. ప్రతి జ్వరం కేసును తప్పనిసరిగా అనుసరించి పర్యవేక్షించాలని ఆదేశించారు. ప్రతి అనుమానిత టీబీ కేసు నుంచి కఫ నమూనాలను పరీక్షలకు పంపించాలని, నమోదైన టీబీ కేసులను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. 30 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరికీ బీపీ, షుగర్ తదితర సంక్రమించని వ్యాధుల పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండటంతో పాటు ఆరోగ్య శిబిరాలు నిర్వహించాలని సూచించారు. అనంతరం పీహెచ్‌సీ ఆవరణలో మొక్కను నాటారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718

LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్

ద్విభాషా దినపత్రిక

ఎడిటర్: చిలకమర్రి రాంరెడ్డి

## మంత్రి,ఎంపీ గ్రూపు రాజకీయాలు మానుకోవాలి...

మంచిర్యాల మేయర్,కార్పొరేషన్ అధ్యక్షులు.



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) :** మంత్రి వివేక్,ఎంపీ వంశీకృష్ణలు మంచిర్యాల నియోజకవర్గ అభివృద్ధి చేపట్టకుండా గ్రూపు రాజకీయాలను రెచ్చగొడుతున్న తమ పద్ధతి మార్చుకోవాలని,లేనిపక్షంలో జగన్మోహన్ రావు వర్గాన్ని కాంగ్రెస్ నుండి బహిష్కరింపజేస్తామని మంచిర్యాల మేయర్ దర్ని మధుకర్,మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు తూముల నరేష్,ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షులు పూదరి తిరుపతిలు హెచ్చరించారు.మంగళవారం మంచిర్యాల ఎమ్మెల్యే నివాసంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతు ఎమ్మెల్యే వద్ద కుట్ర రాజకీయ పప్పులు ఉడకవని,మిత్రపక్షంతో పాటు ప్రతిపక్షాలు కూడా ఎమ్మెల్యేపై దాడి చేస్తున్నాయని అన్నారు.ఈ విషయమై కాంగ్రెస్ ఇంచార్జి మంత్రికి,రాష్ట్ర పీసీసీకి ఫిర్యాదు చేస్తామని వారు తెలిపారు.అదేవిధంగా అన్ని వర్గాల సహకారంతో మంచిర్యాల అభివృద్ధిని శరవేగంగా చేయిస్తున్న ఎమ్మెల్యేకు మంత్రి పదవి ఇవ్వాలని డిమాండ్ చేశారు.మంచిర్యాల అభివృద్ధిలో ఎమ్మెల్యే చేస్తున్న అభివృద్ధిని జీర్ణించుకోలేని మంత్రి,ఎంపీలు వర్గ పోరుకు తెరలేపారని,ఇంతవరకు కాంగ్రెస్ కండువా కప్పుకోలేని మంతెన జగన్మోహన్ రావు కాంగ్రెస్ పార్టీని విచ్ఛిన్నం చేసే కుట్రకు తెరలేపడం సహించరాని అంశమని,దీనిపై అధిష్టానానికి ఫిర్యాదు చేసి ఈ వర్గాన్ని కాంగ్రెస్ నుండి బహిష్కరించేలా తమ కార్యచరణ ఉంటుందని వారు తెలిపారు.ఎంపీ లాడ్స్ నిధులు కేవలం ఒకటి,రెండు డివిజన్ లకు ఇస్తే సరిపోదని అన్ని డివిజన్ ప్రజలు ఓటేస్తేనే ఎంపి గెలిచాడని అన్నారు.కార్పొరేషన్లో ఆ వర్గం చేసే కార్యక్రమాలకు ప్రథమ పౌరుడు మేయర్,డిప్యూటీ మేయర్ తో పాటు ఏఎంసీ చైర్మన్ ఫోటోలు ఫ్లెక్సీలో పెట్టకపోవడం తీవ్ర అభ్యంతరకరమని పేర్కొన్నారు.మంత్రి,ఎంపీల చర్యలు వర్గ పోరును పెంచిపోసే విధంగా ఉందని మండిపడ్డారు.కాంగ్రెస్ అధికారంలో లేని10ఏళ్లుగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ ని బతికించిన ఘనత ప్రేమ్ సాగర్ రావుకె ఉందని,డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క పాదయాత్ర,ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే సమావేశం,ఇంద్రవెల్లి సభ ఇలా కాంగ్రెస్ పార్టీకి ఎన్నో కార్యక్రమాలు చేశారని అన్నారు.కాంగ్రెస్ పార్టీ సర్పంచులను,కార్పొరేటర్లను భయభ్రాంతాలకు గురిచేస్తున్నారని,తమ ఎమ్మెల్యేను ఎదురుగా ఎదుర్కొని డీకొట్టే ధైర్యం లేకనే ఇలాంటి కార్యక్రమాలు చేస్తున్నారని అన్నారు.ఇలాంటి ఆటవిడుపు చర్యలకు తాము వెనక్కి తగ్గే ప్రసక్తి లేదని వారు హెచ్చరించారు.ఈ సమావేశంలో పలువురు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దసరాకు డబుల్ బెడ్ రూం ఇండ్ల పంపిణీకి చర్యలు

జిల్లా అదనపు కలెక్టర్ పి చంద్రయ్య



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) :** జిల్లాలోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయాలను దసరా పండుగ నాటికి లబ్ధిదారులకు అప్పగించేలా చర్యలు చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ పి చంద్రయ్య అన్నారు.మంగళవారం జిల్లాలోని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్,క్యాతన్‌పల్లి,మందమర్రి మున్సిపాలిటీల పరిధిలోని 2పడక గదుల ఇండ్ల గృహ సముదాయాలను గృహ నిర్మాణ శాఖ పిడి,డిఈ,ఎఈ లతో కలిసి సందర్శించి గృహ సముదాయాలలో పెండింగ్ పనులు,త్రాగునీరు,విద్యుత్,డ్రైనేజీ,పారిశుధ్యం తదితర మౌలిక సదుపాయాలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు దసరా నాటికి 2పడక గదుల ఇండ్లను లబ్ధిదారులకు అందించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు.మిగిలిన పనులను వేగవంతంగా పూర్తి చేసి,లబ్ధిదారులకు గృహాల అప్పగించేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.దసరా నాటికి గృహ సముదాయాలను లబ్ధిదారులకు అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ కమిషనర్,డిప్యూటీ కమిషనర్,తహసిల్దార్,క్యాతన్‌పల్లి మున్సిపల్ కమిషనర్,డిప్యూటీ తహసీల్దార్,మందమర్రి మున్సిపల్ కమిషనర్,రెవెన్యూ,మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## పోలీస్ కుటుంబానికి అండగా ఎస్పీ రోహిత్ రాజు

రూ. లక్ష ఆర్థిక సాయం అందజేసిన ఎస్పీ రోహిత్ రాజు



**కొత్తగూడెం, లోకల్ గైడ్ న్యూస్ :** అనారోగ్యంతో మృతి చెందిన ఏఆర్ కానిస్టేబుల్ నాగేశ్వరరావు కుటుంబానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, ఐపీఎస్ అండగా నిలిచారు. తక్షణ ఆర్థిక సహాయంగా రూ.1,00,000 చెక్కును కుటుంబ సభ్యులకు అందజేశారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మృతుడి భార్య, కుటుంబ సభ్యులను ఎస్పీ పరామర్శించి ఓదార్చారు. పోలీస్ కుటుంబంలో ఒకరు మృతి చెందడం యావత్ పోలీస్ శాఖకు తీరని లోటని, బాధిత కుటుంబానికి అండగా నిలవడం తమ బాధ్యత అని తెలిపారు. నాగేశ్వరరావు కుటుంబానికి ప్రభుత్వం తరఫున రావాల్సిన పెన్షన్, ఇన్సూరెన్స్, ఇతర ప్రయోజనాలను ఎలాంటి ఆలస్యం లేకుండా త్వరితగతిన అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎస్పీ మానవతా దృక్పథంపై పోలీస్ సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీస్ ఉన్నతాధికారులు, ఏఆర్ డీఎస్పీ, ఆర్ఐలు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన డాక్టర్స్ టీమ్‌కు విద్యుత్ శాఖ అభినందనలు



**ఖమ్మం, అక్టోబరు,6: లోకల్ గైడ్ :** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఎన్నికల్లో డాక్టర్స్ టీమ్ సభ్యులు ఘన విజయం సాధించి విద్యుత్ శాఖ ఖమ్మం వారి సూపరింటెండింగ్ ఇంజనీర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన సందర్భంగా శ్రీ ఇనుగుర్తి శ్రీనివాసాచారి సూపరింటెండింగ్ ఇంజనీర్, ఖమ్మం గారు విజేతలకు అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా విద్యుత్ శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ ఇనుగుర్తి శ్రీనివాసా చారి గారు మాట్లాడుతూ, డాక్టర్స్ టీమ్ సేవా లక్ష్యంతో ముందుకు వచ్చి విజయాన్ని సాధించడం ఎంతో సంతోషకరమైన విషయమని తెలిపారు. టీమ్ సభ్యులందరూ సమాజ సేవ పట్ల ఉన్న నిబద్ధతతో సభ్యుల విశ్వాసాన్ని పొందారని పేర్కొన్నారు. డాక్టర్స్ టీమ్‌కు మద్దతుగా నిలిచి, ఎన్నికల్లో పాల్గొని విజయానికి సహకరించిన విద్యుత్ శాఖ ఉద్యోగులు, మిత్రులు, శ్రేయోభిలాషులు మరియు పెద్దలందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. విజేతలు భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి, సమాజానికి మరింత విస్తృతంగా సేవలందించాలని ఆకాంక్షించారు. వారి సేవా కార్యక్రమాల్లో విద్యుత్ శాఖ ఉద్యోగులను కూడా భాగస్వాములను చేసి, ప్రజలకు మరిన్ని సేవలు అందించే అవకాశం కల్పించాలని కోరారు.

## పోషకాహారంతోనే ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం..

జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహారం అందేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి

చిరుధాన్యాలు, ఆకుకూరలు, పప్పులు, కూరగాయలు, పండ్లను ఆహారంలో భాగం చేసుకోవాలి

పోషకాహారంపై ప్రతి కుటుంబంలో అధికారులు అవగాహన కల్పించాలి

సింగరేణి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోషకాహార పదార్థాల ప్రదర్శనను సందర్శించిన జిల్లా కలెక్టర్




**ఖమ్మం, అక్టోబర్- 06: లోకల్ గైడ్ :** ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి పౌష్టికాహారం ఎంతో కీలకమని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు సమతుల్యమైన, పోషక విలువలు కలిగిన ఆహారం అందించడం ద్వారా రక్తహీనత, పోషకాహార లోపం వంటి సమస్యలను అధిగమించవచ్చని తెలిపారు. తొమ్మిదవ జాతీయ పోషణ మాసోత్సవాల్లో భాగంగా కామేపల్లి ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో సింగరేణి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోషకాహార పదార్థాల ప్రదర్శనను జిల్లా కలెక్టర్ మంగళవారం సందర్శించారు. ప్రదర్శనలో ఏర్పాటు చేసిన వివిధ రకాల పోషకాహార పదార్థాలను పరిశీలించి, వాటి వినియోగం, పోషక విలువలు, తయారీ విధానం తదితర అంశాలపై సంబంధిత అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్య పరిరక్షణ కోసం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పౌష్టికాహారం, గుడ్ల పంపిణీ తదితర కార్యక్రమాల అమలుపై కలెక్టర్ ఆరా తీశార ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ, పోషకాహారం అనేది కేవలం ఒక నెలకు పరిమితమైన కార్యక్రమం కాదని, ప్రతి కుటుంబం రోజువారీ జీవితంలో పాటించాల్సిన అలవాటుగా మారాలని అన్నారు. చిన్నారుల శారీరక, మానసిక ఎదుగుదలకు వారి వయస్సుకు అనుగుణంగా సమతుల్య ఆహారం అందించడం అత్యంత అవసరమని తెలిపారు. గర్భధారణ సమయంలో తల్లి తీసుకునే ఆహారం తల్లి ఆరోగ్యంతో పాటు పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంపై కూడా ప్రభావం చూపుతుందని అన్నారు. గర్భిణులు వైద్యులు, అంగన్‌వాడీ సిబ్బంది సూచనల మేరకు పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవడంతో పాటు అవసరమైన ఆరోగ్య పరీక్షలను క్రమం తప్పకుండా చేయించుకోవాలని సూచించారు. బాలింతలు కూడా తగినంత పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవడంతో పాటు శిశువుకు అవసరమైన పోషకాలను అందించగలరని తెలిపారు.చిన్నారులలో పోషకాహార లోపాన్ని గుర్తించి, అవసరమైన వారికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే ప్రతి చిన్నారికి నాణ్యమైన పౌష్టికాహారం, గుడ్లు సక్రమంగా అందుతున్నాయా లేదా అనే విషయాన్ని సిబ్బంది నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో అందించే ఆహారం నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని స్పష్టం చేశారు. స్థానికంగా లభించే ఆహార పదార్థాలతోనే ఆరోగ్యకరమైన, సమతుల్యమైన ఆహారాన్ని తయారు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. చిరుధాన్యాలు, పప్పులు, ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు, పాలు, గుడ్లు వంటి పోషక విలువలు కలిగిన పదార్థాలను తగిన మోతాదులో ఆహారంలో చేర్చుకోవాలని సూచించారు. అధికంగా జంక్‌ఫుడ్, పోషక విలువలు తక్కువగా ఉన్న ఆహార పదార్థాల వినియోగాన్ని తగ్గించాలని అన్నారు.పోషకాహారంపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు అంగన్‌వాడీ కేంద్రాల సిబ్బంది గ్రామాల్లో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ముఖ్యంగా తల్లిదండ్రులకు చిన్నారుల ఆహారం, పరిశుభ్రత, వ్యక్తిగత ఆరోగ్యం, వయస్సుకు అనుగుణమైన ఆహారపు అలవాట్లపై అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రతి చిన్నారి ఆరోగ్యంగా ఎదగడం ద్వారా మాత్రమే ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించగలమని కలెక్టర్ పేర్కొన్నారు.అనంతరం సింగరేణి మండలం లోని ఎంపీడీవో కార్యాలయంలో మండల అధికారులతో అభివృద్ధి, సంక్షేమ పథకాల పురోగతి పై జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సమీక్షించారు. ఇందిరమ్మ ఇండ్లు, ఇంకుడుగుంతలు, విద్యాలయాలకు అదనపు ఏకరూప దుస్తులు, సంక్షేమ శాఖ పనులు తదితర అంశాలపై దిశానిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో డిడబ్ల్యూవో ఎ. ప్రమీల, తహసీల్దార్ ఓరుగంటి వెంకటేశ్వర్లు, ఎంపీడీవో బానోతు పద్మ, సీడీపీవో కె.ఉమా, ఎంపీవో రాజేంద్రప్రసాద్, ఐసీడీఎస్ అధికారులు, అంగన్‌వాడీ సిబ్బంది, సంబంధిత శాఖల అధికారులు, గర్భిణులు, బాలింతలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.




## క్షేత్రస్థాయి భూమే భూ రీ-సర్వేకు ప్రమాణికం... జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

అధునిక సాంకేతిక పరిజ్ఞానంతో భూ రీ-సర్వేను వేగవంతంగా పూర్తి చేయాలి

రైతుల సమక్షంలో పారదర్శకంగా సర్వే తో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం

రీ-సర్వే సమయంలో రైతులు అందుబాటులో ఉండి అధికారులకు సహకరించాలి

వైరా మండలం నారుపునేనిపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న భూ రీ సర్వే ను క్షేత్రస్థాయిలో తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం, అక్టోబర్- 06: లోకల్ గైడ్ :** రీ సర్వే ద్వారా భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపడంతో పాటు ఖచ్చితమైన రికార్డులను రూపొందించడం కోసం చేపట్టిన భూ రీ-సర్వేకు క్షేత్రస్థాయిలో ఉన్న భూమే ప్రామాణికమని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు. వైరా మండలం నారుపునేనిపల్లి గ్రామంలో కొనసాగుతున్న భూ రీ-సర్వే పనులను జిల్లా కలెక్టర్ సోమవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రైతులు, భూ యజమానుల సమక్షంలో రోవర్, ట్యాబ్ తదితర ఆధునిక సాంకేతిక పరికరాలతో నిర్వహిస్తున్న డిజిటల్ సర్వే ప్రక్రియను క్షుణ్ణంగా పరిశీలించారు. సర్వే నిర్వహిస్తున్న విధానం, ఇప్పటివరకు పూర్తయిన, మిగిలిన ప్రక్రియ పురోగతిపై సంబంధిత అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ, భూమి ఉండి పట్టాదారు పాస్‌బుక్‌లు లేని వారు, పట్టాదారు పాస్‌బుక్‌లు ఉన్నప్పటికీ క్షేత్రస్థాయిలోని భూ విస్తీర్ణం, హద్దులు, ఇతర వివరాలు రికార్డులతో సరిపోలని వారు, అలాగే రికార్డుల్లో భూమి వివరాలు నమోదు కాని సందర్భాలను రీ-సర్వే ద్వారా గుర్తించి, నిబంధనల ప్రకారం పరిష్కరించే అవకాశం ఉంటుందని తెలిపారు. రీ-సర్వేలో ప్రస్తుతం క్షేత్రస్థాయిలో ఎవరు భూమిని సాగు చేస్తున్నారు, వారి పేరుపై ఎంత విస్తీర్ణం నమోదై ఉంది, పట్టాదారు పాస్‌బుక్ ఉందా లేదా, రికార్డుల్లో నమోదైన వివరాలు క్షేత్రస్థాయి పరిస్థితులతో సరిపోతున్నాయా అనే అంశాలను సమగ్రంగా పరిశీలించాలని సూచించారు. పట్టాదారు పాస్‌బుక్‌లో నమోదైన విస్తీర్ణానికి, క్షేత్రస్థాయిలో ఉన్న వాస్తవ విస్తీర్ణానికి మధ్య తేడా ఉంటే, చుట్టుపక్కల రైతుల సమక్షంలో కొలతలు నిర్వహించి వాస్తవ పరిస్థితిని నిర్ధారించాలని అన్నారు. అవసరమైన సందర్భాల్లో పంచనామా నిర్వహించి వివరాలను నమోదు చేయాలని, భూ విస్తీర్ణం ఎక్కువగా లేదా తక్కువగా ఉన్నట్లయితే అందుకు గల కారణాలను పూర్తిస్థాయిలో పరిశీలించాలని సూచించారు. సర్వే సందర్భంగా సంబంధిత భూ యజమానికి వివరాలను తెలియజేసి, నిబంధనల ప్రకారం వారి సమ్మతిని నమోదు చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. రైతుల వద్ద ఉన్న పట్టాదారు పాస్‌బుక్‌లు, పాత పహాణీలు, రిజిస్ట్రేషన్ పత్రాలు, సాగుకు సంబంధించిన ఇతర ఆధారాలను పరిశీలించి అవసరమైన వివరాలను సేకరించాలని అధికారులను ఆదేశించారు. సర్వే నోటీసు అందించినట్లు రసీదు తీసుకోవడం, ఫోటోలతో కూడిన పంచనామా రూపొందించడం, ఆధార్, మొబైల్ నంబర్ తదితర అవసరమైన వివరాలను నమోదు చేయడం వంటి ప్రక్రియలను తప్పనిసరిగా పూర్తి చేయాలని తెలిపారు. ప్రతి భూమికి సంబంధించిన వాస్తవ విస్తీర్ణం, హద్దులు, సర్వే నంబర్లు, పట్టాదారు వివరాలను పాత రికార్డులతో సరిపోల్చి ఖచ్చితంగా నమోదు చేయాలని అన్నారు. ఏ ఒక్క అర్హుడి భూమి వివరాలు కూడా రీ-సర్వేలో తప్పిపోకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులను ఆదేశించారు. రికార్డుల్లోని వివరాలకు, క్షేత్రస్థాయిలో కనిపిస్తున్న వాస్తవ పరిస్థితులకు మధ్య ఉన్న తేడాలను సాంకేతికంగా పరిశీలించి, మ్యాప్‌లు, సర్వే నంబర్లు, క్షేత్రస్థాయి కొలతలను సమన్వయం చేస్తూ భవిష్యత్‌లో భూ వివాదాలకు అవకాశం లేకుండా పక్కా రికార్డులను రూపొందించాలని సూచించారు. అధునాతన రోవర్, ట్యాబ్ తదితర సర్వే పరికరాలను సమర్థవంతంగా వినియోగించి ప్రతి భూమిని క్షేత్రస్థాయిలో ఖచ్చితంగా పరిశీలించాలని కలెక్టర్ తెలిపారు. అర్హులైన భూ యజమానులు, సాగుదారులకు భూ హక్కులపై స్పష్టత కల్పించే విధంగా రీ-సర్వేను పారదర్శకంగా పూర్తి చేసి, అర్హులకు పట్టాదారు పాస్‌బుక్‌లు అందేలా భూ రికార్డులను క్రమబద్ధీకరించాలని ఆదేశించారు. రీ-సర్వే సమయంలో రైతులు తమ భూముల వద్ద అందుబాటులో ఉండి, తమ వద్ద ఉన్న సంబంధిత భూ పత్రాలను అధికారులకు అందజేస్తూ సర్వే ప్రక్రియకు పూర్తి సహకారం అందించాలని కలెక్టర్ కోరారు. రైతుల భాగస్వామ్యంతో పారదర్శకంగా నిర్వహించే రీ-సర్వే ద్వారా భవిష్యత్‌లో భూ వివాదాలను తగ్గించి, భూ రికార్డుల్లో మరింత స్పష్టత తీసుకురావచ్చని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైరా మండల తహసీల్దార్ సురేష్, గ్రామ సర్పంచ్, సంబంధిత అధికారులు, సర్వే సిబ్బంది, రైతులు, భూ యజమానులు తదితరులు పాల్గొన్నారు.

## డివైడర్ పనులను పరిశీలించిన చైర్మన్..

ప్రజల సౌకర్యార్థం మరో డివైడర్ యూటర్న్ ఏర్పాటు



**ఖమ్మం ప్రతినిధి వైరా అక్టోబర్ 06: లోకల్ గైడ్ :** వైరా-మధిర, జగ్గయ్యపేట నాలుగు వరుసల రోడ్డు అభివృద్ధిలో భాగంగా చేపట్టిన అడ్డగోలు డివైడర్ల నిర్మాణంపై మున్సిపల్ చైర్పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ అభ్యంతరం వ్యక్తం చేశారు. వైరా లోని ప్రధాన వీధులకు వెళ్లే రోడ్లకు డివైడర్ల మధ్యలో యూటర్న్ లేకుండా నిర్మాణం చేస్తున్న విషయమై ఆర్ అండ్ బి డీఈ రమేష్ దృష్టికి తీసుకువెళ్లారు. కొత్తగా డివైడర్ నిర్మాణాన్ని కాంట్రాక్టర్ ప్రారంభించాడు. 5,6,9వార్డుల పరిధిలోని పలు రోడ్లకు వెళ్లే చోట్ల యూటర్న్ సౌకర్యం లేకుండా డివైడర్ నిర్మిస్తున్న విషయమై బాధితులు డాక్టర్ చంద్రకళకు ఫిర్యాదు చేశారు. ఆమె వెంటనే ఆర్ అండ్ బి డీఈతో మాట్లాడి అడ్డగోలు డివైడర్ నిర్మాణంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆతర్వాత డాక్టర్ చంద్రకళ, మునిసిపల్ కమిషనర్ ఎం.రామచంద్రరావు, ఆర్ అండ్ బి డీఈ రమేష్, ఏఈఈ వసుంధర, ఎస్ఐ పుష్పాల రామారావు డివైడర్ నిర్మాణాన్ని పరిశీలించి ఈ మూడు వార్డుల్లోని పలు రోడ్లకు వెళ్లేందుకు వీలుగా యూటర్న్ సౌకర్యాన్ని ఏర్పాటుచేయించారు, దగ్గరలో ఎక్స్ప్రెస్ హైవే ఉండడంతో భారీ వాహనాలు, ఇతర వాహనాల రద్దీ దృశ్య ప్రమాదాలు జరగకుండా అందరికీ అందుబాటులో ఉండే విధంగా డివైడర్ యూటర్న్ ఏర్పాటు చేపించిన వైరా మున్సిపాలిటీ చైర్మన్ డాక్టర్ చంద్రకళ కు పలు వార్డ్ ప్రజలు అభినందనలు తెలియజేశారు.

## తెలంగాణ రాజ్యాధికార పార్టీలో చేరికలు

షాద్‌నగర్ నియోజకవర్గం నుండి వివిధ పార్టీల నాయకుల వలసలు..

పెబ్బేరు వేదికగా తెలంగాణ రాజ్యాధికార పార్టీలో చేరికలు

షాద్ నగర్ మునిసిపాలిటీ అధ్యక్షులు ఉప్పరమోని రాములు (చటాన్ పల్లి ) నియామకం





**లోకల్ గైడ్ న్యూస్ 06 కొందుర్గ్ :** తెలంగాణ రాజ్యాధికార పార్టీ షాద్‌నగర్ నియోజకవర్గ అధ్యక్షులు ఎమ్మె సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో షాద్‌నగర్ నియోజకవర్గానికి చెందిన వివిధ పార్టీల నాయకులు పెబ్బేరు వేదికగా తెలంగాణ రాజ్యాధికార పార్టీలో చేరారు. పార్టీలో చేరిన ఉప్పర మోనీ రాములు ముదిరాజ్, బీఎస్పీ జిల్లా నాయకులు గుండ్ల శ్రీనివాస్ ముదిరాజ్, గుళ్ళ హరిప్రసాద్, గడీల అంజయ్య తదితరులకు తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న గారు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వివిధ పార్టీలకు చెందిన నాయకులు, బీసీ సంఘాల ప్రతినిధులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు మల్లన్న గారి చేపట్టిన బీసీ రాజ్యాధికార ఉద్యమానికి సంఘీభావం ప్రకటించారు. బీసీల రాజకీయ హక్కులు, రాజ్యాధికారమే లక్ష్యంగా సాగుతున్న పాదయాత్రకు తమ మద్దతు ఉంటుందని తెలిపారు. అనంతరం స్థానిక తమ సమస్యలను తీన్మార్ మల్లన్న గారి దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమం లో టీ ఆర్ పి నియోజకవర్గ అధ్యక్షులు ఎమ్మె సంతోష్ కుమార్, షాద్నగర్ తాలుక ఉపాధ్యక్షులు మీది కేరి రాధాకృష్ణ, పారుక్ నగర్ మండల అధ్యక్షులు ఆవ జగన్, టీ ఆర్ పి నాయకులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక

# స్మార్ట్ అసెస్మెంట్ పోర్టల్ పై అవగాహన కలిగి ఉండాలి....

## జిల్లా అదనపు కలెక్టర్ వి రాములు



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) :** జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు స్మార్ట్ అసెస్మెంట్ పోర్టల్ పట్ల అవగాహన కలిగి ఉండాలని జిల్లా అదనపు కలెక్టర్ వి రాములు అన్నారు.మంగళవారం జిల్లా కార్యాలయాల భవనంలో మంచిర్యాల జిల్లా పౌర సరఫరాల అధికారి వేణుగోపాల్,ఆసిఫాబాద్ జిల్లా పౌరసరఫరాల అధికారి వాజిద్,ఆసిఫాబాద్ పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ రజిత,జిల్లా సహకార అధికారి కరుణాకర్,ఎఫ్ సి ఐ అధికారి సుఖీష్,సంబంధిత అధికారులతో కలిసి యాప్ వినియోగం,ధాన్యం కొనుగోలు ప్రక్రియపై ఎఫ్ సి ఐ అధికారులతో కలిసి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రభుత్వం రైతు సంక్షేమంలో భాగంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి,నిర్ణీత మద్దతు ధరకు రైతుల నుండ ధాన్యాన్ని కొనుగోలు చేస్తుందని తెలిపారు.కొనుగోలు కేంద్రాలను కొంత ఎత్తైన,చదును ప్రదేశాలలో ఏర్పాటు చేయాలని,గోనె సంచులను భద్రపరిచేందుకు తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు.రైతుల సౌకర్యార్థం కొనుగోలు కేంద్రాలలో త్రాగునీరం,నీడ,మరుగుదొడ్లు,విద్యుత్,టేబుళ్లు, కుర్చీలు,టార్పాలిన్లు,తూకం యంత్రాలు తదితర సౌకర్యాలు తప్పనిసరిగా కల్పించాలని ఆదేశించారు.ప్రతి కొనుగోలు కేంద్రంలో 2ఎలక్ట్రానిక్ తూకం యంత్రాలు,30టార్పాలిన్లు,1ప్యాడీ క్లీనర్ అందుబాటులో ఉంచాలని,ప్యాడీ క్లీనర్ అందుబాటులో లేని చోట ట్రాక్టర్ మౌంటెడ్ ఫ్యాన్ ఏర్పాటు చేయాలని సూచించారు.కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు రైతుల నుంచి వరుస క్రమంలో ధాన్యం కొనుగోలు చేయాలని,రిజిస్టర్లను పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు.రైతులు ధాన్యాన్ని తీసుకు వచ్చినప్పుడు తేమ శాతం17శాతానికి మించి ఉంటే,ధాన్యాన్ని ఆరబెట్టుకొని తేమ శాతం తగ్గిన తర్వాత తీసుకువచ్చే విధంగా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు.ధాన్యం విక్రయానికి వచ్చే రైతులు ఆధార్ కార్డు,బ్యాంకు పాస్‌బుక్,పట్టాదారు పాస్‌బుక్ నకలు ప్రతులను తీసుకురావాలని,ప్రభుత్వం ప్రకటించిన 7రకాల ధాన్యానికి మాత్రమే బోనస్ వర్తిస్తుందని తెలిపారు.ధాన్యం కొనుగోలు చేసే ముందు కొనుగోలు కేంద్రాల నిర్వహకులు పిసిఎస్‌ఎపి యాప్‌లోని16ప్రశ్నలకు సంబంధించిన వివరాలను ట్యాబ్‌లో తప్పనిసరిగా నమోదు చేయాలని,సంబంధించిన ఖచ్చితమైన ఫోటోలను యాప్‌లో అప్‌లోడ్ చేయాలని తెలిపారు.కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని సూచించారు.రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టిన ధాన్యం కొనుగోలు ప్రక్రియను జిల్లాలో విజయవంతంగా అమలు చేసేందుకు సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పని చేయాలని తెలిపారు.

# వికారాబాద్ జిల్లాలోన్ని రౌడీ షీటర్ల పై పోలీసు నిఘా

## వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా





**లోకల్ గైడ్ వికారాబాద్ జిల్లా బ్యూరో :** వికారాబాద్ పట్టణంలోని ఇంద్రానగర్ కాలనీలో శాంతిభద్రతల పరిరక్షణ, అసాంఘిక కార్యకలాపాల నియంత్రణ, నేరాల నివారణే లక్ష్యంగా బుధవారం పోలీసులు విస్తృత కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్ (సామూహిక తనిఖీలు) నిర్వహించారు. తెల్లవారుజామున 5:00 గంటలకు ప్రారంభమైన ఈ తనిఖీలు ఉదయం 8:30 గంటల వరకు సుమారు మూడున్నర గంటల పాటు కొనసాగాయి. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ (ఎస్పీ) స్నేహ మెహ్రా, ఐపీఎస్ స్వయంగా పాల్గొని కాలనీవాసులతో మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ సమాజంలో బాధ్యతాయుతంగా, శాంతియుతంగా మెలగాలని సూచించారు. ప్రజల భద్రతకు విఘాతం కలిగించే వ్యక్తులు, అనుమానాస్పద కార్యకలాపాలకు పాల్పడేవారు, రౌడీషీటర్లు, నేరచరిత్ర ఉన్నవారిపై పోలీస్ శాఖ ప్రత్యేక నిఘా ఉంచుతుందని తెలిపారు. ప్రజల రక్షణే తమ ప్రాథమిక బాధ్యత అని, నేరాలకు పాల్పడే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. జిల్లా వ్యాప్తంగా ఇటువంటి కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తూ ప్రజలతో సంబంధాలను మరింత బలోపేతం చేస్తామని ఎస్పీ తెలిపారు., పరిసర ప్రాంతాల్లో అనుమానాస్పద వ్యక్తులు లేదా అసాంఘిక కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ప్రజల సహకారంతోనే నేరరహిత, సురక్షిత సమాజాన్ని నిర్మించడం సాధ్యమవుతుందన్నారు. విస్తృత తనిఖీలు -- వాహనాలు, కల్తీ పదార్థాల స్వాధీనం:తనిఖీల్లో భాగంగా సరైన పత్రాలు లేని 50 ద్విచక్ర వాహనాలు (బైకులు), ఒక ఆటోను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అలాగే 35 క్వార్టర్ మద్యం సీసాలు, 9 బీర్ సీసాలను స్వాధీనం చేసుకున్నారు.ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడే కల్తీ ఆహార పదార్థాల విక్రయాలపై ప్రత్యేక దృష్టి సారించిన పోలీసులు.. నిషేధిత గుట్కా, మిరాజ్, కల్తీ నూనె, రసగుల్లాలు, కల్తీ అప్పడాలు (పాపడ్లు), కల్తీ చెకోడీలను జప్తు చేసుకుని సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేశారు. కల్తీ పదార్థాలను తయారు చేసినా, నిల్వ ఉంచినా లేదా విక్రయించినా సహించేది లేదని ఎస్పీ హెచ్చరించారు. కాలనీల్లో నేరాల నివారణకు ముందస్తు చర్యలు చేపట్టాలని, రాత్రివేళల్లో గస్తీ (పాట్రోలింగ్) పెంచాలని అధికారులను ఎస్పీ ఆదేశించారు. సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.ఈ తనిఖీల్లో వికారాబాద్ డీఎస్పీ అంజయ్య, టౌన్ ఇన్‌స్పెక్టర్ రఘు కుమార్, మోమిన్‌పేట్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వెంకట్, సబ్ డివిజన్ పోలీస్ అధికారులు, సిబ్బంది, డీఏఆర్ సిబ్బంది, శీఘ్ర స్పందన దళం (క్యూఆర్‌టీ) సభ్యులు సహా మొత్తం 85 మంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్ ఐ ఆర్ ను నిలిపివేసి కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ ని బర్తరఫ్ చేయాలి -సిపిఐ.



**రాజేంద్ర నగర్, ( లోకల్ గైడ్ ):** ఎస్ ఐ ఆర్ ను వెంటనే నిలిపి వేయాలని భారత జాతీయ మహిళా సమాఖ్య వర్కింగ్ ప్రెసిడెంట్ కన్య గారి లక్ష్మి డిమాండ్ చేశారు. మంగళవారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు సిపిఐ, సిపి ఎం, కాంగ్రెస్ పార్టీల ఆధ్వర్యంలో ఎస్ ఐ ఆర్ కు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు జె ఆనంద్ గౌడ్, రాజేంద్రనగర్ మండల సహాయ కార్యదర్శి జె. విజయానంద్ గౌడ్, రాజేంద్రనగర్ మండల కార్యాలయం కార్యదర్శి జి.సత్యం, రాజేంద్ర నగర్ మండల బీసీ అధ్యక్షులు జె.సదానంద్ గౌడ్, కాటేదాన్ కార్యదర్శి శ్రీరామ్ మండల నాయకులు మధు, శ్రీనివాస్ జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ ఏర్పాట్లను పరిశీలించిన చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీ



**నర్సంపేట, అక్టోబర్ 07 (లోకల్ గైడ్): :** నర్సంపేట మున్సిపల్ పరిధిలోని పలు వార్డుల్లో బతుకమ్మ వేడుకల ఏర్పాట్లను మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మి రామానంద్ మంగళవారం పరిశీలించారు. కమిషనర్ కాటం భాస్కర్, వైస్ చైర్మన్ గంధం నరేందర్ గుప్తా, కౌన్సిలర్లతో కలిసి పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతికి ప్రతీక అయిన బతుకమ్మను ఆడపడుచులు తొమ్మిది రోజులు వైభవంగా జరుపుకుంటారని, తంగేడు, గునుగు, బంతి, చామంతి పూలతో బతుకమ్మను పేర్చి పసుపు గౌరమ్మను ఉంచి పూజిస్తారని అన్నారు. మహాలయ అమావాస్య నుండి సద్దుల బతుకమ్మ వరకు జరిగే ఈ సంబరాలకు పుట్టింటికి వచ్చే ఆడపడుచులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. శుభ్రత, లైటింగ్, నీటి సౌకర్యం కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు మనీషా ప్రకాష్, రోజారాణి, భరత్ రెడ్డి, నరసింహారెడ్డి, మాతృ రాథోడ్, శ్రీధర్, శానిటేషన్ ఇన్స్పెక్టర్ కందిక స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఈవిఎం గోదాం వద్ద పటిష్ట బందోబస్తు....




**మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) :** ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు భద్రపరిచిన గోదాము వద్ద పటిష్టమైన బందోబస్తు చర్యలు చేపట్టినట్లు జిల్లా అదనపు కలెక్టర్ వి రాములు తెలిపారు.నస్పూర్ లోని ఈవిఎం గోదామును ఎన్నికల విభాగం అధికారులతో కలిసి సందర్శించి మంగళవారం బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల గోదాము వద్ద పోలీసు సిబ్బంది సమన్వయంతో పటిష్టమైన బందోబస్తు చేపట్టడంతో పాటు 24గంటలు సిసి కెమెరాల ద్వారా పర్యవేక్షించనున్నట్లు తెలిపారు.భద్రత సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం అధికారులు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాదాలపై ప్రజల్లో అవగాహన కార్యక్రమం..

**బాలాజీ టౌన్ షిప్ చెర్రి బ్లూసమ్ పబ్లిక్ స్కూల్ లో ప్రదర్శన....**

**ఎన్‌ఆర్ఎస్ఏ షాద్ నగర్ కు చెందిన సీఐఎఫ్ ఇన్స్పెకర్టర్ దిలీప్ సొనావాణి ఆధ్వర్యంలో..**



**లోకల్ గైడ్ న్యూస్ 066 కొందుర్గ్. :** బాజాజి టైన్ షిప్ లోని చెర్రి బ్లూసమ్ పబ్లిక్ స్కూల్ లో మంగళవారం విద్యార్థులకు, ఉపాధ్యాయ బృందానికి అగ్ని ప్రమాదం జరిగితే నివారణకు తీసుకోవాల్సిన అత్యవసర చర్యలను కళ్లకు కట్టినట్లు చూపించారు. అగ్ని ప్రమాదాలు జరుగకండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను కూడా ప్రదర్శణ ద్వారా చూపించారు అగ్ని ప్రమాదాలన నివారణకు పరికరాల వాడకాన్ని ప్రత్యక్షంగా చూసించి అవగాహన కల్పించారు. మంటలను ఏర్పాటు చేసి విద్యార్థులతో, బోధనా సిబ్బందితో వాటిని ప్రమాదాలు జరిగినప్పుడు నివారణ చర్యలను వారితోనే చేపించారు. అందుబాటులో ఉన్న పరికరాలతో ప్రథమ నివారణ చర్యలు ఎలా తీసుకోవాలా కూడా వివరించారు. పాఠశాల ఫ్రీ ప్రేమరి ఇంచార్జీ శ్రీదేవి, అప్పర్ ప్రైమరీ ఇంచార్జీ ప్రసన్నతో పాటు ఇతర ఉపాధ్యా బృందం చేత ప్రాక్టికల్ గా నివారణ చర్యలను చేపట్టారు. ఈ సందర్భంగా3 ఇన్స్పెక్టర్ దిలీప్ సోనా వాణి మాట్లాడుతూ పాఠశాలలో ఎలాంటి చిన్న ప్రమాదం జరిగితే నిర్లక్ష్యం చేయరాదన్నారు. తాము వివరించిన సలహాలను అమలు చేయాలని సూచించారు. ముందుగా అగ్ని మాపక సిబ్బందికి సమాచారం అందించి తామిచ్చిన సూచనలను పాటించాలన్నారు.

# నిరుపేద కుటుంబానికి అండగా మంచిర్యాల ఎమ్మెల్యే



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) :** మంచిర్యాల జిల్లా లక్షెట్టిపేట మండల వెంకట్రావుపేట్ గ్రామానికి చెందిన చెందిన రాంపెల్లి రాజారాం అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాదులోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ద్వారా చికిత్స నిమిత్తం మంజూరైన1లక్ష ఎల్‌ఓసి ని మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు మంగళవారం ఆయన కుటుంబ సభ్యులకు అందజేసి ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.పేద ప్రజలకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పట్ల అంకితభావంతో పనిచేస్తు నిధులు మంజూరు చేస్తున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

# బర్రెల దొంగల ముఠా అరెస్ట్.. రిమాండ్ కు తరలింపు

## యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి













**చౌటుప్పల్, అక్టోబర్ 6, (లోకల్ గైడ్) :** చౌటుప్పల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో పలుచోట్ల బర్రెల దొంగతనాలకు పాల్పడుతున్న నలుగురు సభ్యుల ముఠాను పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.చౌటుప్పల్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ జి. మన్మథ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. మంగళవారం ఉదయం రెడ్డిబావి ఎక్స్‌రోడ్డు వద్ద పోలీసులు వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా అనుమానాస్పదంగా వెళ్తున్న ఆటోను ఆపి తనిఖీ చేశారు.పోలీసులను చూసి తప్పించుకునేందుకు ప్రయత్నించిన నలుగురిని అదుపులోకి తీసుకుని విచారించగా, చౌటుప్పల్‌తో పాటు పలు ప్రాంతాల్లో బర్రెల దొంగతనాలకు పాల్పడినట్లు నేరాన్ని అంగీకరించినట్లు తెలిపారు.నిందితులు అడ్డాడి రాఘవేంద్రరావు, దాసరి యాదయ్య, అడ్డాడ శ్రీనివాసరావు, చాపల సైదులుగా పోలీసులు గుర్తించారు. వారి నుంచి ఒక ఆటో, రూ.80 వేల నగదు, మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు. అనంతరం నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు వెల్లడించారు.

# ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ఆదేశాలు.. తిరుమలరావు చేయూత

**ఎన్‌ఆర్‌ఐ కాంగ్రెస్ నాయకుడు గుడిపూడి తిరుమలరావు ఆధ్వర్యంలో పేద కుటుంబానికి 50 కిలోల బియ్యం సహాయం**



**కారేపల్లి, అక్టోబర్ 6 (లోకల్ గైడ్ న్యూస్):** ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబానికి కాంగ్రెస్ నాయకులు అండగా నిలిచారు. స్థానిక ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ఆదేశాల మేరకు రొట్టమాకిరేవు గ్రామానికి చెందిన ఉడుగు భద్రయ్య ఇటీవల మృతి చెందడంతో ఆయన కుటుంబాన్ని ఎన్‌ఆర్‌ఐ కాంగ్రెస్ నాయకుడు గుడిపూడి తిరుమలరావు పరామర్శించారు. పెద్దకర్మ కార్యక్రమానికి అవసరమైన 50 కిలోల బియ్యాన్ని గుడిపూడి తిరుమలరావు కుటుంబ సభ్యులకు అందజేశారు. అనంతరం భద్రయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. కష్టకాలంలో ఉన్న కుటుంబానికి తమ వంతు సహాయాన్ని అందించడం ద్వారా మానవతా దృక్పథాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా గుడిపూడి తిరుమలరావు మాట్లాడుతూ.. ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అన్నారు. ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ సూచనల మేరకు ప్రజలకు అవసరమైన సమయంలో సహాయ సహకారాలు అందిస్తున్నామని తెలిపారు. పేద ప్రజల కష్టాల్లో కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు అడ్డగోడ ఐలయ్య, రేగులగూడెం సర్పంచ్ ఈసం వీరస్వామి, వోరికొల్లు వీరభద్రం, సామినేని తిరుపతిరావు, అడపా వెంకటేశ్వర్లు, ఇరప నరసింహారావు, ఇరప బక్కయ్య, తోలం రవికిరణ్, గొడుగు నాగరాజు, చింత లక్ష్మీనరసు, చీమల బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సుబ్బయ్యకుంట చెరువు హద్దులు తేల్చాలి

**కలెక్టర్‌కు సర్పంచ్ మేదరి వీర ప్రతాప్ (టోనీ) వినతి..**

**చెరువు భూముల పరిరక్షణకు సమగ్ర సర్వే చేయాలని డిమాండ్**



**సింగరేణి, అక్టోబర్ 6 (లోకల్ గైడ్ న్యూస్):** సింగరేణి గ్రామపంచాయతీ పరిధిలోని సుబ్బయ్యకుంట చెరువు అసలు విస్తీర్ణం, హద్దులను అధికారికంగా నిర్ధారించి చెరువు భూములను పరిరక్షించాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు సర్పంచ్ మేదరి వీర ప్రతాప్ (టోనీ) వినతిపత్రం సమర్పించారు. రెవెన్యూ, ఇరిగేషన్ తదితర సంబంధిత శాఖల అధికారులతో సమగ్ర సర్వే నిర్వహించి, రెవెన్యూ రికార్డుల ఆధారంగా చెరువు విస్తీర్ణం, హద్దులను గుర్తించాలని కోరారు. అనంతరం స్పష్టమైన హద్దురాళ్లు ఏర్పాటు చేసి, భవిష్యత్‌లో చెరువు భూములు ఆక్రమణలకు గురికాకుండా శాశ్వత పరిరక్షణ చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా టోనీ మాట్లాడుతూ.. చెరువులు గ్రామాలకు ఎంతో విలువైన సహజ సంపద అని, వాటిని పరిరక్షించడం ప్రస్తుత తరంతో పాటు భవిష్యత్ తరాల బాధ్యత అన్నారు. చెరువు భూములకు స్పష్టమైన హద్దులు ఏర్పాటు చేయడం ద్వారా ఆక్రమణలకు అవకాశం లేకుండా చూడాలని కోరారు. గ్రామ ప్రజల ప్రయోజనాలు, ప్రభుత్వ భూములు, చెరువులు, ప్రజా ఆస్తుల పరిరక్షణ విషయంలో రాజీపడేది లేదని తెలిపారు. గ్రామాభివృద్ధి, ప్రజా ప్రయోజనాలే పాలకవర్గానికి ప్రథమ ప్రాధాన్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆదర్ల అంజయ్య, రవి, బాలకృష్ణతో పాటు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

# దసరా దాండియా వేడుకలకు పోలీసుల అనుమతి తప్పనిసరి

**అనుమతి లేకుండా కార్యక్రమాలు నిర్వహిస్తే కఠిన చర్యలు: సీపీ రష్మి పెరుమాళ్**



**సిద్దిపేట, అక్టోబర్ 6 (లోకల్ గైడ్ న్యూస్) :** దసరా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా జిల్లా వ్యాప్తంగా నిర్వహించే దాండియా, గర్బా, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలకు పోలీసు శాఖ నుంచి ముందస్తు రాతపూర్వక అనుమతి తప్పనిసరి అని పోలీస్ కమిషనర్ రష్మి పెరుమాళ్, ఐపీఎస్ స్పష్టం చేశారు.టికెట్లు లేదా ప్రవేశ రుసుముతో నిర్వహించే దాండియా కార్యక్రమాలకు పోలీస్ కమిషనర్ కార్యాలయం నుంచి ముందస్తు అనుమతి తీసుకోవాలని సూచించారు. టికెట్లు లేని సామూహిక, స్థానిక దాండియా కార్యక్రమాలకు సంబంధిత ఏసీపీ కార్యాలయం నుంచి అనుమతి పొందాలని తెలిపారు.పోలీసుల నుంచి చెల్లుబాటు అయ్యే ముందస్తు అనుమతి లేకుండా దాండియా, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం, డీజేలు, మైకులు వంటి సౌండ్ సిస్టమ్స్ వినియోగించడం నిషేధమని పేర్కొన్నారు. అనుమతించిన సమయపాలనను నిర్వాహకులు తప్పనిసరిగా పాటించాలని, నిర్ణీత సమయం ముగిసిన తర్వాత ఎలాంటి కార్యక్రమాలు లేదా సౌండ్ సిస్టమ్స్ కొనసాగించరాదని ఆదేశించారు.వేడుకలు జరిగే ప్రాంగణాల్లో మహిళలు, చిన్నారుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని, తగినంత వెలుతురు, సీసీటీవీ కెమెరాలు, భద్రతా సిబ్బందిని ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిర్వాహకులు ముందస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు.నిబంధనలు ఉల్లంఘించి అనుమతి లేకుండా కార్యక్రమాలు నిర్వహించినా, నిర్ణీత సమయ పరిమితిని దాటినా నిర్వాహకులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని సీపీ రష్మి పెరుమాళ్ హెచ్చరించారు.

Edited, Printed, Published & Owned by CH.RAM REDDYPublished from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.local-guidenews.com,contact:8977761499\\\